అతడు గుడారపు ద్వారమున నిలిచియుండుము; ఎవడేకాని లోపలికివచ్చియిక్కడ నెవడైననున్నాడా అని నిన్నడిగినయెడల నీవు ఎవడును లేడని చెప్పవలెననెను.

2 రాజులు 6:19; ఆదికాండము 38:1; న్యాయాధిపతులు 5:6;

## వచనము 21

పిమ్మట హెబెరు భార్యయైన యాయేలు గుడారపు మేకు తీసికొని సుత్తె చేతపట్టుకొని అతని యొద్దకు మెల్లగా వచ్చి అతనికి అలసటచేత గాఢనిద్ర కలిగియుండగా నేలకు దిగునట్లు ఆ మేకును అతని కణతలలో దిగగొట్టగా

న్యాయాధిపతులు 5:25; న్యాయాధిపతులు 5:26; ఆదికాండము 24:43; 1 రాజులు 17:10; యెషయా 41:17; యోహాను 4:7;

## వచనము 22

అతడు చచ్చెను బారాకు సీసెరాను తరుముచుండగా యాయేలు అతనిని ఎదుర్కొనవచ్చి రమ్ము, నీవు వెదకుచున్న మనుష్యుని నీకు చూపించెదననగా అతడు వచ్చినప్పుడు సీసెరా చచ్చిపడియుండెను, ఆ మేకు అతని కణతలలో నుండెను.

యెహోషువ 2:3-5; 2 సమూయేలు 17:20;

## వచనము 23

ఆ దినమున దేవుడు ఇశ్రాయేలీయులయెదుట కనాను రాజైన యాబీనును అణచెను.

న్యాయాధిపతులు 3:21; న్యాయాధిపతులు 3:31; న్యాయాధిపతులు 5:26; న్యాయాధిపతులు 15:15; 1 సమూయేలు 17:43; 1 సమూయేలు 17:49; 1 సమూయేలు 17:50; 1 కొరింధీయులకు 1:19; 1 కొరింధీయులకు 1:27; నిర్గమకాండము 35:18; కీర్తనలు 3:7; న్యాయాధిపతులు 5:27; న్యాయాధిపతులు 7:13; 2 సమూయేలు 18:14; కీర్తనలు 107:40;

## వచనము 24

తరువాత వారు కనాను రాజైన యాబీనును సంహరించువరకు ఇశ్రాయేలీయుల చెయ్యి కనాను రాజైన యాబీనుకు విరోధముగా అంతకంతకు హెచ్చుచు వచ్చెను.


2 సమూయేలు 17:3; 2 సమూయేలు 17:10-15; ఆదికాండము 37:15; 2 సమూయేలు 10:18;

BIBLE Nestam
Disciples of JESUS

# న్యాయాధిపతులు

# అధ్యాయము 5

# తెలుగు రిఫరెన్స్ బైబిలు



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

## వచనము 1

ఆ దినమున దెబోరాయు అబీనోయము కుమారుడైన బారాకును ఈ కీర్తన పాడిరి.

1 దినవృత్తాంతములు 22:18; నెహెమ్యా 9:24; కీర్తనలు 18:39; కీర్తనలు 18:47; కీర్తనలు 47:3; కీర్తనలు 81:14; 1 కొరింథీయులకు 15:28; హెబ్రీయులకు 11:33; న్యాయాధిపతులు 3:3; కీర్తనలు 74:12;

## వచనము 2

ఇశ్రాయేలీయులలోయుద్ధశాలులు ధైర్యము కనుపరచిరి ప్రజలు సంతోషముగా సిద్ధపడిరి. యెహోవాను స్తుతించుడి.

1 సమూయేలు 3:12; న్యాయాధిపతులు 3:3; కీర్తనలు 74:12;

## వచనము 3

రాజులారా వినుడి, అధిపతులారా ఆలకించుడి యెహోవాకు గానము చేసెదను.

నిర్గమకాండము 15:1; నిర్గమకాండము 15:21; సంఖ్యాకాండము 21:17; 1 సమూయేలు 2:1; 2 దినవృత్తాంతములు 20:21; 2 దినవృత్తాంతములు 20:27; యోబు 38:7; కీర్తనలు 18:1; యెషయా 12:1-6; యెషయా 25:1; యెషయా 26:1; లూకా 1:46; లూకా 1:67; లూకా 1:68; ప్రకటన 15:3; ప్రకటన 15:4; ప్రకటన 19:1-3; న్యాయాధిపతులు 4:6; న్యాయాధిపతులు 11:34; 2 సమూయేలు 22:1; కీర్తనలు 28:7; కీర్తనలు 32:7; కీర్తనలు 68:11; యెషయా 5:1; యెషయా 38:9; యిర్మీయా 7:5; లూకా 19:37;

## వచనము 4

ఇశ్రాయేలు దేవుడైన యెహోవాను కీర్తించెదను యెహోవా, నీవు శేయీరునుండి బయలుదేరినప్పుడు ఎదోము పొలమునుండి బయలుదేరినప్పుడు భూమి వణకెను, ఆకాశము నీళ్లను కురిపించెను మేఘములును వర్షించెను.

ద్వితీయోపదేశకాండము 32:43; 2 సమూయేలు 22:47; 2 సమూయేలు 22:48; కీర్తనలు 18:47; కీర్తనలు 48:11; కీర్తనలు 94:1; కీర్తనలు 97:8; కీర్తనలు 136:15; కీర్తనలు 136:19;

కీర్తనలు 136:20; కీర్తనలు 149:6-9; ప్రకటన 16:5; ప్రకటన 16:6; ప్రకటన 18:20; ప్రకటన 19:2; న్యాయాధిపతులు 5:9; 2 దినవృత్తాంతములు 17:16; నెహెమ్యా 11:2; కీర్తనలు 110:3; 1 కొరింథీయులకు 9:17; 2 కొరింథీయులకు 8:12; 2 కొరింథీయులకు 9:7; ఫిలిప్పీయులకు 2:13; ఫిలేమోనుకు 1:14; నిర్గమకాండము 35:29; సంఖ్యాకాండము 31:3; ద్వితీయోపదేశకాండము 33:21; యెహోషువ 10:13; 1 సమూయేలు 2:1; 1 సమూయేలు 14:24; 1 సమూయేలు 25:39; కీర్తనలు 66:3;

## వచనము 5

యెహోవా సన్నిధిని కొండలలోనుండి ప్రవాహములు వచ్చెను ఇశ్రాయేలు దేవుడైన యెహోవా సన్నిధిని సీనాయిలోనుండి ప్రవాహములు వచ్చెను.

ద్వితీయోపదేశకాండము 32:1; ద్వితీయోపదేశకాండము 32:3; కీర్తనలు 2:10-12; కీర్తనలు 49:1; కీర్తనలు 49:2; కీర్తనలు 119:46; కీర్తనలు 138:4; కీర్తనలు 138:5; న్యాయాధిపతులు 5:7; ఆదికాండము 6:17; ఆదికాండము 9:9; నిర్గమకాండము 31:6; లేవీయకాండము 26:28; 1 రాజులు 18:22; 1 రాజులు 19:10; 1 రాజులు 19:14; ఎజ్రా 7:21; నిర్గమకాండము 15:21; నిర్గమకాండము 35:21; కీర్తనలు 78:1; కీర్తనలు 105:2; యెషయా 9:3; యెషయా 34:1;

## వచనము 6

అనాతు కుమారుడైన షవ్గరు దినములలో యాయేలు దినములలో రాజమార్గములు ఎడారులాయెను ప్రయాణస్థులు చుట్టుత్రోవలలోనే నడిచిరి.

ద్వితీయోపదేశకాండము 33:2; కీర్తనలు 68:7; కీర్తనలు 68:8; హబక్కూకు 3:3-6; 2 సమూయేలు 22:8; యోబు 9:6; కీర్తనలు 18:7-15; కీర్తనలు 77:17; ఆదికాండము 33:14; కీర్తనలు 46:3; కీర్తనలు 97:5; కీర్తనలు 114:4; యెషయా 64:1; యెషయా 64:3; యిర్మీయా 4:24; యిర్మీయా 10:10; మీకా 1:4; హబక్కూకు 3:10;

## వచనము 7

ఇశ్రాయేలీయుల అధిపతులు లేకపోయిరి దెబోరా అను నేను రాకమునుపు ఇశ్రాయేలులో నేను తల్లిగా నుండకమునుపు వారు లేకపోయిరి

ద్వితీయోపదేశకాండము 4:11; కీర్తనలు 97:5; కీర్తనలు 114:4; యెషయా 64:1-3; నహూము 1:5; హబక్కూకు 3:10; నిర్గమకాండము 19:18; నిర్గమకాండము 20:18; ద్వితీయోపదేశకాండము 4:11; ద్వితీయోపదేశకాండము 4:12; ద్వితీయోపదేశకాండము 5:22-25; హెబ్రీయులకు 12:18; ద్వితీయోపదేశకాండము 33:2; కీర్తనలు 46:3; కీర్తనలు 68:8; యెషయా 64:3; యిర్మీయా 4:24; ఆమోసు 9:13; హబక్కూకు 3:3; హబక్కూకు 3:6; గలతీయులకు 4:25;

## వచనము 8

ఇశ్రాయేలీయులు క్రొత్త దేవతలను కోరుకొనగా యుద్ధము ద్వారములయొద్దకు వచ్చెను ఇశ్రాయేలీయులలో నలువదివేలమందికి ఒక కేడెమేగాని యీటెయేగాని కనబడలేదు.

న్యాయాధిపతులు 3:31; న్యాయాధిపతులు 4:17; న్యాయాధిపతులు 4:18; లేవీయకాండము 26:22; 2 దినవృత్తాంతములు 15:5; యెషయా 33:8; విలాపవాక్యములు 1:4; విలాపవాక్యములు 4:18; మీకా 3:12; కీర్తనలు 125:5; ద్వితీయోపదేశకాండము 28:19; యిర్మీయా 6:25; యెహెజ్కేలు 35:7; జెకర్యా 8:10; మత్తయి 8:28;

## వచనము 9

జనులలో ఇశ్రాయేలీయుల అధిపతులు సంతోషముగా సిద్ధపడిరి. వారియందు నాకు ప్రేమకలదు యెహోవాను స్తుతించుడి.

ఎస్తేరు 9:19; న్యాయాధిపతులు 4:4-6; 2 సమూయేలు 20:19; యెషయా 49:23; రోమీయులకు 16:13; ద్వితీయోపదేశకాండము 28:19; న్యాయాధిపతులు 5:3; న్యాయాధిపతులు 5:11; యిర్మీయా 6:25; యెహెజ్కేలు 35:7; జెకర్యా 8:10;

## వచనము 10

తెల్లగాడిదల నెక్కువారలారా, తివాసులమీద కూర్చుండువారలారా, త్రోవలో నడుచువారలారా, ఈ సంగతి ప్రకటించుడి.

న్యాయాధిపతులు 2:12; న్యాయాధిపతులు 2:17; ద్వితీయోపదేశకాండము 32:16; ద్వితీయోపదేశకాండము 32:17; న్యాయాధిపతులు 4:3; 1 సమూయేలు 13:19-22; ద్వితీయోపదేశకాండము 13:6; ద్వితీయోపదేశకాండము 29:26; న్యాయాధిపతులు 3:31; 1 సమూయేలు 7:10; 1 సమూయేలు 13:22; 1 రాజులు 14:9; 2 దినవృత్తాంతములు 24:18; కీర్తనలు 106:43; కీర్తనలు 144:14; యెషయా 66:3; యిర్మియా 7:9;

## వచనము 11

విలుకాండ్ర ధ్వనికి దూరముగా నుండువారు నీళ్లు చేదుకొను స్థలములలో నుండువారు యెహోవా నీతిక్రియలను ప్రకటించెదరు ఇశ్రాయేలీయుల గ్రామములో ఆయన జరిగించు నీతిక్రియలను వారు ప్రకటించెదరు వినుటకై యెహోవా జనులు ద్వారములలో కూడుదురు.

న్యాయాధిపతులు 5:2; 1 దినవృత్తాంతములు 29:9; 2 కొరింథీయులకు 8:3; 2 కొరింథీయులకు 8:4; 2 కొరింథీయులకు 8:12; 2 కొరింథీయులకు 8:17; 2 కొరింథీయులకు 9:5; నిర్గమకాండము 25:2; నిర్గమకాండము 35:5; నిర్గమకాండము 35:21; నిర్గమకాండము 35:29; సంఖ్యాకాండము 7:84; 2 దినవృత్తాంతములు 17:16; 2 దినవృత్తాంతములు 31:8; నెహెమ్యా 11:2; యిర్మియా 15:1; జెకర్యా 12:5;

## వచనము 12

దెబోరా, మేలుకొనుము, మేలుకొనుము దెబోరా, మేలుకొనుము, మేలుకొనుము బారాకూ, కీర్తన పాడుము అబీనోయము కుమారుడా, లెమ్ము చెరపట్టిన వారిని చెరపట్టుము.

కీర్తనలు 105:2; కీర్తనలు 145:5; కీర్తనలు 145:11; న్యాయాధిపతులు 10:4; న్యాయాధిపతులు 12:14; కీర్తనలు 107:32; యెషయా 28:6; యోవేలు 3:12; నిర్గమకాండము 18:13; సంఖ్యాకాండము 16:15; 1 సమూయేలు 7:16; 1 సమూయేలు 8:1; 1 సమూయేలు 9:3; 2 సమూయేలు 16:2; 1 రాజులు 13:13; మత్తయి 21:5; యోహాను 12:15;

## వచనము 13

ప్రజల వీరులలో శేషించినవారును కూడి వచ్చిరి శూరులలో యెహోవా నాకు సహాయము చేయవచ్చెను.

విలాపవాక్యములు 5:4; విలాపవాక్యములు 5:9; ఆదికాండము 26:20-22; నిర్గమకాండము 2:17-19; యెషయా 12:3; 1 సమూయేలు 12:7; కీర్తనలు 145:7; మీకా 6:5; న్యాయాధిపతులు 5:7; ద్వితీయోపదేశకాండము 22:24; యోబు 29:7; యెషయా 28:6; యిర్మియా 7:2; ఆదికాండము 24:13; ద్వితీయోపదేశకాండము 33:21; న్యాయాధిపతులు 11:40; 1 సమూయేలు 9:11; నెహెమ్యా 4:23; జెకర్యా 8:10;

## వచనము 14

అమాలేకీయులలో కాపురమున్న ఎఫ్రాయిమీయులును నీ తరువాత నీ జనులలో బెన్యామీనీయులును మాకీరునుండి న్యాయాధిపతులును జెబూలూనీయులనుండి నాయకదండము వహించువారును వచ్చిరి.

కీర్తనలు 57:8; కీర్తనలు 103:1; కీర్తనలు 103:2; కీర్తనలు 108:2; యెషయా 51:9; యెషయా 51:17; యెషయా 52:1; యెషయా 52:2; యెషయా 60:1; యిర్మియా 31:26; 1 కొరింధీయులకు 15:34; ఎఫెసీయులకు 5:14; కీర్తనలు 68:18; యెషయా 14:2; యెషయా 33:1; యెషయా 49:24-26; ఎఫెసీయులకు 4:8; 2 తిమోతి 2:26; నిర్గమకాండము 35:21;

## వచనము 15

ఇశ్శాఖారీయులైన అధిపతులు దెబోరాతో కలిసి వచ్చిరి. ఇశ్శాఖారీయులును బారాకును అతివేగమున లోయలోనికి చొరబడిరి రూబేనీయుల కాలువలయొద్ద జనులకు గొప్ప హృదయాలోచనలు కలిగెను.

కీర్తనలు 49:14; యెషయా 41:15; యెషయా 41:16; యెహెజ్కేలు 17:24; దానియేలు 7:18-27; రోమీయులకు 8:37; ప్రకటన 2:26; ప్రకటన 2:27; ప్రకటన 3:9; కీర్తనలు 75:7; నిర్గమకాండము 24:11;

## వచనము 16

మందల యీలలను వినుటకు నీ దొడ్లమధ్యను నీవేల నివసించితివి? రూబేనీయుల కాలువలయొద్ద జనులకు గొప్ప యోచనలు కలిగెను.

న్యాయాధిపతులు 3:27; న్యాయాధిపతులు 4:5; న్యాయాధిపతులు 4:6; న్యాయాధిపతులు 3:13; నిర్గమకాండము 17:8-16; న్యాయాధిపతులు 4:10; న్యాయాధిపతులు 4:14; సంఖ్యాకాండము 32:39; సంఖ్యాకాండము 32:40; ఆదికాండము 30:20; సంఖ్యాకాండము 26:29; ద్వితీయోపదేశకాండము 33:18; యెహోషువ 17:1; న్యాయాధిపతులు 12:15; 1 దినవృత్తాంతములు 7:14; హోషేయ 5:8;

## వచనము 17

గిలాదు యొర్దాను అద్దరిని నిలిచెను దానీయులు ఓడల దగ్గర ఏల నిలిచిరి? ఆషేరీయులు సముద్రతీరమున తమ అఖాతములయొద్ద ఏల నిలిచిరి?

1 దినవృత్తాంతములు 12:32; న్యాయాధిపతులు 4:6; న్యాయాధిపతులు 4:14; అపోస్తలుల కార్యములు 20:13; అపోస్తలుల కార్యములు 15:39; సామెతలు 22:13; 2 కొరింథీయులకు 11:2; ఆదికాండము 49:14; న్యాయాధిపతులు 4:10; న్యాయాధిపతులు 5:16; లూకా 2:35;

## వచనము 18

జెబూలూనీయులు మరణభయము లేక ప్రాణము తృణీకరించుకొనిన జనము నఫ్తాలీయులు భూమి మెట్టలమీద ప్రాణము తృణీకరించిరి.

సంఖ్యాకాండము 32:1-5; సంఖ్యాకాండము 32:24; ఫిలిప్పీయులకు 2:21; ఫిలిప్పీయులకు 3:19; న్యాయాధిపతులు 5:15; కీర్తనలు 4:4; కీర్తనలు 77:6; విలాపవాక్యములు 3:40; విలాపవాక్యములు 3:41; లూకా 2:35;

## వచనము 19

రాజులు వచ్చి యుద్ధము చేసిరి. మెగిద్దో కాలువలయొద్దనున్న తానాకులో కనాను రాజులు యుద్ధము చేసిరి.

యెహోషువ 13:25; యెహోషువ 13:31; యెహోషువ 19:24-31;

## వచనము 20

వెండి లాభము వారు తీసికొనలేదు నక్షత్రములు ఆకాశమునుండి యుద్ధము చేసెను నక్షత్రములు తమ మార్గములలోనుండి సీసెరాతో యుద్ధము చేసెను.

న్యాయాధిపతులు 4:10; ఎస్తేరు 4:16; అపోస్తలుల కార్యములు 20:24; 1 యోహాను 3:16; ప్రకటన 12:11; న్యాయాధిపతులు 4:6; న్యాయాధిపతులు 4:10; న్యాయాధిపతులు 4:14; ఆదికాండము 49:21; 2 సమూయేలు 1:25; 2 సమూయేలు 23:17; 1 దినవృత్తాంతములు 11:19; అపోస్తలుల కార్యములు 15:26;

## వచనము 21

కీషోను వాగువెంబడి పురాతనపు వాగైన కీషోను వెంబడి వారు కొట్టుకొనిపోయిరి. నా ప్రాణమా నీవు బలముపూని సాగుము.

యెహోషువ 10:22-27; యెహోషువ 11:1-15; కీర్తనలు 48:4-6; కీర్తనలు 68:12-14; కీర్తనలు 118:8-12; ప్రకటన 17:12-14; ప్రకటన 19:19; న్యాయాధిపతులు 1:27; 1 రాజులు 4:12; న్యాయాధిపతులు 5:30; ఆదికాండము 14:22; ఆదికాండము 4:16; కీర్తనలు 44:12; యెహోషువ 12:21; యెహోషువ 17:11; యెహోషువ 21:25; న్యాయాధిపతులు 10:12; 1 రాజులు 9:15; 2 రాజులు 9:27; 2 రాజులు 23:29; 1 దినవృత్తాంతములు 7:29; 2 దినవృత్తాంతములు 35:22; ప్రకటన 16:16;

## వచనము 22

గుఱ్ఱముల డెక్కలు శూరులను త్రొక్కెను గుఱ్ఱములు ఎగసి యెగసి శూరులను త్రొక్కెను.

యెహోషువ 10:11; 1 సమూయేలు 7:10; కీర్తనలు 77:17; కీర్తనలు 77:18; న్యాయాధిపతులు 4:15; నిర్గమకాండము 14:14; నిర్గమకాండము 14:27; 2 సమూయేలు 18:8; 2 సమూయేలు 22:14; కీర్తనలు 66:3; కీర్తనలు 76:8; కీర్తనలు 119:91; యిర్మియా 46:15;

## వచనము 23

యెహోవా దూత యిట్లనెను మేరోజును శపించుడి దాని నివాసులమీద మహా శాపము నిలుపుడి యెహోవా సహాయమునకు వారు రాలేదు బలిష్ఠులతో కూడి యెహోవా సహాయమునకు వారు రాలేదు.

న్యాయాధిపతులు 4:7; న్యాయాధిపతులు 4:13; 1 రాజులు 18:40; కీర్తనలు 83:9; కీర్తనలు 83:10; ఆదికాండము 49:18; కీర్తనలు 44:5; యెషయా 25:10; మీకా 7:10; ఆదికాండము 49:6; నిర్గమకాండము 14:27; న్యాయాధిపతులు 4:15; 2 సమూయేలు 18:8; యిర్మీయా 4:19; యిర్మీయా 46:15;

## వచనము 24

కయినీయుడైన హెబెరు భార్య యాయేలు స్త్రీలలో దీవెననొందును గుడారములలోనుండు స్త్రీలలో ఆమె దీవెననొందును.

కీర్తనలు 20:7; కీర్తనలు 33:17; కీర్తనలు 147:10; కీర్తనలు 147:11; యెషయా 5:28; యిర్మీయా 47:4; మీకా 4:13; యోబు 39:21; యిర్మీయా 8:16; యిర్మీయా 47:3; నహూము 3:2;

## వచనము 25

అతడు దాహమడిగెను ఆమె పాలు తెచ్చియిచ్చెను సర్దారులకు తగిన పాత్రతో మీగడ దెచ్చియిచ్చెను ఆమె మేకును చేతపట్టుకొనెను

1 సమూయేలు 26:19; యిర్మీయా 48:10; 1 కొరింథీయులకు 16:22; న్యాయాధిపతులు 2:1; న్యాయాధిపతులు 4:6; న్యాయాధిపతులు 6:11; న్యాయాధిపతులు 13:3; మత్తయి 25:41; న్యాయాధిపతులు 21:9; న్యాయాధిపతులు 21:10; నెహెమ్యా 3:5; 1 సమూయేలు 17:47; 1 సమూయేలు 18:17; 1 సమూయేలు 25:28; రోమీయులకు 15:18; 1 కొరింథీయులకు 3:9; 2 కొరింథీయులకు 6:1; సంఖ్యాకాండము 31:3; న్యాయాధిపతులు 8:6; న్యాయాధిపతులు 17:2; న్యాయాధిపతులు 21:5; 2 సమూయేలు 1:21; కీర్తనలు 94:16; కీర్తనలు 149:7;

## వచనము 26

పనివాని సుత్తెను కుడిచేత పట్టుకొని సీసెరాను కొట్టెను వాని తలను ఆమె పగులగొట్టెను ఆమె అతని తలను సుత్తెతో కొట్టగా అది పగిలెను.

న్యాయాధిపతులు 4:17; ఆదికాండము 14:19; సామెతలు 31:31; లూకా 1:28; లూకా 1:42; న్యాయాధిపతులు 4:9; 1 సమూయేలు 15:6; 1 సమూయేలు 27:10;

## వచనము 27

అతడు ఆమె కాళ్లయొద్ద క్రుంగిపడి పరుండెను ఆమె కాళ్లయొద్ద క్రుంగిపడెను అతడు ఎక్కడ క్రుంగెనో అక్కడనే పడిచచ్చెను.

న్యాయాధిపతులు 4:19-21; ఆదికాండము 18:8; ద్వితీయోపదేశకాండము 32:14;

## వచనము 28

సీసెరా తల్లి కిటికీలోనుండి చూచెను అల్లిక కిటికీలోనుండి చూచి కేకలు వేసెను రాక, అతని రథము తడవు చేయనేల? అతని రథముల చక్రములు ఆలస్యము చేయనేల?

1 సమూయేలు 17:49-51; 2 సమూయేలు 20:22; న్యాయాధిపతులు 4:19; న్యాయాధిపతులు 4:21; 2 సమూయేలు 10:18; 2 సమూయేలు 18:14;

## వచనము 29

ఆమెయొద్దనున్న వివేకముగల రాజకుమార్తెలు ఈలాగుననే ఉత్తరమిచ్చిరి. ఆమె తనకు తాను మరల ఇట్లనుకొనుచుండెను

కీర్తనలు 52:7; మత్తయి 7:2; యాకోబు 2:13; న్యాయాధిపతులు 4:21;

## వచనము 30

వారికి దొరకెను గదా? దోపుడుసొమ్ము పంచుకొనుచున్నారు గదా? యోధులందరు తలాయొక స్త్రీని తీసికొందురు ఇద్దరేసి స్త్రీలు వారికి దొరుకుదురు సీసెరాకు రంగువేయబడిన వస్త్రమొకటి దోపుడు సొమ్ముగా దొరకును రంగువేయబడిన విచిత్ర వస్త్రమొకటి దోపుడుగా దొరకును రెండువైపుల రంగువేయబడిన విచిత్రమైన వస్త్రము దోచుకొనినవారి మెడలకు తగిన వస్త్రమొకటి దొరకును.

2 రాజులు 1:2; పరమగీతము 2:9; న్యాయాధిపతులు 4:15; పరమగీతము 8:14; యాకోబు 5:7; ఆదికాండము 26:8;

### వచనము 31

యెహోవా నీ శత్రువులందరు ఆలాగుననే నశించెదరు ఆయనను ప్రేమించువారు బలముతో ఉదయించు సూర్యునివలె నుందురు అని పాడిరి. తరువాత దేశము నలువది సంవత్సరములు నిమ్మళముగా నుండెను.

ఎస్తేరు 1:18;


BIBLE Nestam

*Disciples of JESUS*

# న్యాయాధిపతులు

# అధ్యాయము 6

# తెలుగు రిఫరెన్స్ బైబిలు



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

## వచనము 1

ఇశ్రాయేలీయులు యెహోవా దృష్టికి దోషులైనందున యెహోవా యేడేండ్లు వారిని మిద్యానీయుల కప్పగించెను.

నిర్గమకాండము 15:9; యోబు 20:5; ఆదికాండము 37:3; 2 సమూయేలు 13:18; కీర్తనలు 45:14; నిర్గమకాండము 27:16; న్యాయాధిపతులు 5:19; న్యాయాధిపతులు 15:14; 2 సమూయేలు 1:24; 1 రాజులు 2:9; 2 రాజులు 3:23; కీర్తనలు 124:6;

## వచనము 2

మిద్యానీయుల చెయ్యి ఇశ్రాయేలీయుల మీద హెచ్చాయెను గనుక వారు మిద్యానీయుల యెదుట నిలువలేక కొండలోనున్న వాగులను గుహలను దుర్గములను తమకు సిద్ధపరచుకొనిరి.

కీర్తనలు 48:4; కీర్తనలు 48:5; కీర్తనలు 58:10; కీర్తనలు 58:11; కీర్తనలు 68:1-3; కీర్తనలు 83:9-18; కీర్తనలు 92:9; కీర్తనలు 97:8; ప్రకటన 6:10; ప్రకటన 18:20; ప్రకటన 19:2; ప్రకటన 19:3; నిర్గమకాండము 20:6; ద్వితీయోపదేశకాండము 6:5; కీర్తనలు 91:14; కీర్తనలు 97:10; రోమీయులకు 8:28; 1 కొరింథీయులకు 8:3; ఎఫెసీయులకు 6:24; యాకోబు 1:12; యాకోబు 2:5; 1 పేతురు 1:8; 1 యోహాను 4:19-21; 1 యోహాను 5:2; 1 యోహాను 5:3; 2 సమూయేలు 23:4; కీర్తనలు 19:4; కీర్తనలు 19:5; కీర్తనలు 37:6; సామెతలు 4:18; దానియేలు 12:3; హోషేయ 6:3; మత్తయి 13:43; న్యాయాధిపతులు 3:11; న్యాయాధిపతులు 3:30; యెహోషువ 14:15; న్యాయాధిపతులు 8:28; న్యాయాధిపతులు 11:26; న్యాయాధిపతులు 16:28; 1 సమూయేలు 2:10; 1 సమూయేలు 28:16; 2 సమూయేలు 18:14; 2 సమూయేలు 18:32; 2 దినవృత్తాంతములు 14:6; నెహెమ్యా 9:28; యోబు 30:24; కీర్తనలు 5:11; కీర్తనలు 20:8; కీర్తనలు 36:12; కీర్తనలు 37:20; కీర్తనలు 48:11; కీర్తనలు 104:35; కీర్తనలు 124:6; కీర్తనలు 132:9; సామెతలు 11:10; యెషయా 17:14; యెషయా 34:1; యిర్మీయా 21:2; హెబ్రీయులకు 11:32; ప్రకటన 1:7;

## వచనము 3

ఇశ్రాయేలీయులు విత్తనములు విత్తిన తరువాత మిద్యానీయులును అమాలేకీయులును తూర్పుననుండు వారును తమ పశువులను గుడారములను తీసికొని మిడతల దండంత విస్తారముగా వారిమీదికి వచ్చి

న్యాయాధిపతులు 2:13; న్యాయాధిపతులు 2:14; న్యాయాధిపతులు 2:19; న్యాయాధిపతులు 2:20; లేవీయకాండము 26:14-46; ద్వితీయోపదేశకాండము 28:15-68; నెహెమ్యా 9:26-29; కీర్తనలు 106:34-42; ఆదికాండము 25:2; సంఖ్యాకాండము 25:17; సంఖ్యాకాండము 25:18; హబక్కూకు 3:7; ఆదికాండము 37:28; సంఖ్యాకాండము 31:7; ద్వితీయోపదేశకాండము 28:29; ద్వితీయోపదేశకాండము 28:31; యెహోషువ 23:15; న్యాయాధిపతులు 2:11; న్యాయాధిపతులు 4:1; న్యాయాధిపతులు 10:6; న్యాయాధిపతులు 13:1; 1 సమూయేలు 8:8; 1 రాజులు 8:33; 1 దినవృత్తాంతములు 1:32; ఎజ్రా 5:12; నెహెమ్యా 9:28; కీర్తనలు 106:41; యెషయా 2:10; యెషయా 9:4; యెషయా 65:21; హెబ్రీయులకు 11:32;

## వచనము 4

వారి యెదుట దిగి, గాజాకు పోవునంత దూరము భూమి పంటను పాడుచేసి, ఒక గొఱ్ఱనుగాని యెద్దునుగాని గాడిదనుగాని జీవనసాధనమైన మరిదేనినిగాని ఇశ్రాయేలీయులకు ఉండనీయలేదు.

లేవీయకాండము 26:17; ద్వితీయోపదేశకాండము 28:47; ద్వితీయోపదేశకాండము 28:48; 1 సమూయేలు 13:6; 1 సమూయేలు 14:11; హెబ్రీయులకు 11:38; ప్రకటన 6:15; సంఖ్యాకాండము 31:7; యెహోషువ 10:16; 1 సమూయేలు 31:7; 2 సమూయేలు 7:10; 1 రాజులు 8:33; 1 దినవృత్తాంతములు 10:7; యోబు 30:6; యెషయా 2:10; యిర్మీయా 41:9; యిర్మీయా 48:28; యిర్మీయా 49:8; యెహెజ్కేలు 33:27;

## వచనము 5

వారును వారి ఒంటెలును లెక్కలేకయుండెను.

లేవీయకాండము 26:16; ద్వితీయోపదేశకాండము 28:30-33; ద్వితీయోపదేశకాండము 28:51; యోబు 31:8; యెషయా 65:21; యెషయా 65:22; మీకా 6:15; న్యాయాధిపతులు 3:13; న్యాయాధిపతులు 6:33; న్యాయాధిపతులు 7:12; న్యాయాధిపతులు 8:10; ఆదికాండము 29:1; 1

రాజులు 4:30; యోబు 1:3; ఆదికాండము 13:16; ఆదికాండము 25:6; సంఖ్యాకాండము 13:29; సంఖ్యాకాండము 24:20; న్యాయాధిపతులు 10:9; న్యాయాధిపతులు 10:12; 2 రాజులు 13:20; 1 దినవృత్తాంతములు 17:10; యోబు 5:5; యోబు 24:6; కీర్తనలు 107:39; కీర్తనలు 109:11; కీర్తనలు 128:2; కీర్తనలు 144:14; ప్రసంగి 3:13; యెషయా 62:8; యిర్మీయా 5:17; యిర్మీయా 49:28; యెహెజ్కేలు 25:4; హోషేయ 8:7; యోహాను 4:37;

## వచనము 6

దేశమును పాడుచేయుటకు వారు దానిలోనికి వచ్చిరి ఇశ్రాయేలీయులు మిద్యానీయులవలన మిక్కిలి హీనదశకు వచ్చినప్పుడు వారు యెహోవాకు మొఱ్ఱపెట్టిరి.

లేవీయకాండము 26:16; ద్వితీయోపదేశకాండము 28:30; ద్వితీయోపదేశకాండము 28:33; ద్వితీయోపదేశకాండము 28:51; మీకా 6:15; ఆదికాండము 10:19; ఆదికాండము 13:10; సామెతలు 28:3; యిర్మీయా 49:9; యిర్మీయా 49:10; ఓబద్యా 1:5; 1 సమూయేలు 23:1; యిర్మీయా 5:17;

## వచనము 7

మిద్యానీయులవలని బాధనుబట్టి ఇశ్రాయేలీయులు యెహోవాకు మొఱ్ఱపెట్టగా

పరమగీతము 1:5; యెషయా 13:20; న్యాయాధిపతులు 7:12; న్యాయాధిపతులు 8:10; యిర్మీయా 46:23; న్యాయాధిపతులు 8:21; 1 సమూయేలు 30:17; యెషయా 60:6; యిర్మీయా 49:29; యిర్మీయా 49:32; కీర్తనలు 83:4-12; ఆదికాండము 13:16; ఆదికాండము 41:49; 1 రాజులు 20:27; 2 దినవృత్తాంతములు 12:3; యోబు 1:3; కీర్తనలు 106:43; యిర్మీయా 51:14; యిర్మీయా 51:27;

## వచనము 8

యెహోవా ఇశ్రాయేలీయులయొద్దకు ప్రవక్తనొకని పంపెను. అతడు వారితో ఈలాగు ప్రకటించెను ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా సెలవిచ్చినదేమనగా నేను ఐగుప్తులోనుండి మిమ్మును రప్పించి, దాసుల గృహములోనుండి మిమ్మును తోడుకొనివచ్చితిని.

కీర్తనలు 106:43; యిర్మియా 5:17; మలాకీ 1:4; న్యాయాధిపతులు 3:9; న్యాయాధిపతులు 3:15; కీర్తనలు 50:15; కీర్తనలు 78:34; కీర్తనలు 106:44; యెషయా 26:16; హోషేయ 5:15; 2 రాజులు 13:4; నెహెమ్యా 9:27; కీర్తనలు 22:5; కీర్తనలు 107:13; కీర్తనలు 144:14;

## వచనము 9

ఐగుప్తీయుల చేతిలోనుండియు మిమ్మును బాధించిన వారందరి చేతిలోనుండియు మిమ్మును విడిపించి, మీ యెదుటనుండి వారిని తోలివేసి వారి దేశమును మీకిచ్చితిని; మీ దేవుడనైన యెహోవాను నేనే.

న్యాయాధిపతులు 3:9; 1 సమూయేలు 12:10; 2 రాజులు 13:4; హోషేయ 5:15;

## వచనము 10

మీరు అమోరీయుల దేశమున నివసించుచున్నారు, వారి దేవతలకు భయపడకుడి అని మీతో చెప్పితిని గాని మీరు నా మాట వినకపోతిరి.

న్యాయాధిపతులు 2:1-3; నెహెమ్యా 9:9-12; కీర్తనలు 136:10-16; యెషయా 63:9-14; యెహెజ్కేలు 20:5-32; నిర్గమకాండము 3:20; 1 సమూయేలు 2:27; 1 సమూయేలు 10:18; యిర్మియా 34:13; మార్కు 12:2; లూకా 20:10;

## వచనము 11

యెహోవా దూత వచ్చి అబీయెజ్రీయుడైన యోవాషునకు కలిగిన ఒఫ్రాలోని మస్తకివృక్షము క్రింద కూర్చుండెను. యోవాషు కుమారుడైన గిద్యోను మిద్యానీయులకు మరుగైయుండునట్లు గానుగ చాటున గోధుమలను దుళ్లగొట్టుచుండగా

కీర్తనలు 44:2; కీర్తనలు 44:3; సంఖ్యాకాండము 10:9; 1 సమూయేలు 10:18;

## వచనము 12

యెహోవా దూత అతనికి కనబడి పరాక్రమముగల బలాఢ్యుడా, యెహోవా నీకు తోడైయున్నాడని అతనితో అనగా

నిర్గమకాండము 20:2; నిర్గమకాండము 20:3; 2 రాజులు 17:33; 2 రాజులు 17:35-39; యిర్మియా 10:2; న్యాయాధిపతులు 2:2; సామెతలు 5:13; యిర్మియా 3:13; యిర్మియా 3:25; యిర్మియా 9:13; యిర్మియా 42:21; యిర్మియా 43:4; యిర్మియా 43:7; జెఫన్యా 3:2; రోమీయులకు 10:16; హెబ్రీయులకు 5:9; యెహోషువ 24:15; 2 రాజులు 17:13;

## వచనము 13

గిద్యోను చిత్తము నా యేలినవాడా, యెహోవా మాకు తోడైయుండినయెడల ఇదంతయు మాకేల సంభవించెను? యెహోవా ఐగుప్తులోనుండి మమ్మును రప్పించెనని చెప్పుచు, మా పితరులు మాకు వివరించిన ఆయన అద్భుతకార్యములన్నియు ఏమాయెను? యెహోవా మమ్మును విడిచిపెట్టి మిద్యానీయుల చేతికి మమ్మును అప్పగించెనని అతనితో చెప్పెను.

న్యాయాధిపతులు 6:14-16; న్యాయాధిపతులు 2:1-5; న్యాయాధిపతులు 5:23; న్యాయాధిపతులు 13:3; న్యాయాధిపతులు 13:18-20; ఆదికాండము 48:16; యెహోషువ 18:23; యెషయా 63:9; న్యాయాధిపతులు 8:2; యెహోషువ 17:2; హెబ్రీయులకు 11:32; ఆదికాండము 16:10; లేవీయకాండము 26:16; సంఖ్యాకాండము 26:30; న్యాయాధిపతులు 6:34; న్యాయాధిపతులు 8:27; 1 సమూయేలు 23:1; 1 రాజులు 13:18; 1 రాజులు 19:19; 1 దినవృత్తాంతములు 7:18; 1 దినవృత్తాంతములు 21:20; యోబు 5:5; విలాపవాక్యములు 5:9; మత్తయి 4:18; లూకా 2:9;

## వచనము 14

అంతట యెహోవా అతనితట్టు తిరిగి బలము తెచ్చుకొని వెళ్లి మిద్యానీయుల చేతిలోనుండి ఇశ్రాయేలీయులను రక్షింపుము, నిన్ను పంపినవాడను నేనే అని చెప్పగా

న్యాయాధిపతులు 13:3; లూకా 1:11; లూకా 1:28; న్యాయాధిపతులు 2:18; నిర్గమకాండము 3:12; యెహోషువ 1:5; యెహోషువ 1:9; రూతు 2:4; మత్తయి 1:23; మత్తయి 28:20; లూకా 1:28; అపోస్తలుల కార్యములు 18:9; అపోస్తలుల కార్యములు 18:10; ఆదికాండము 21:20; ద్వితీయోపదేశకాండము 20:1; యెహోషువ 3:10; న్యాయాధిపతులు 1:19; న్యాయాధిపతులు

6:16; న్యాయాధిపతులు 11:1; 1 సమూయేలు 10:7; 1 రాజులు 13:18; 1 దినవృత్తాంతములు 22:18; 1 దినవృత్తాంతములు 26:6; 2 దినవృత్తాంతములు 17:3; యోబు 29:5; మత్తయి 4:18; లూకా 2:9; యోహాను 1:18;

## వచనము 15

అతడు చిత్తము నా యేలినవాడా, దేని సహాయముచేత నేను ఇశ్రాయేలీయులను రక్షింపగలను? నా కుటుంబము మనష్షే గోత్రములో ఎన్నికలేనిదే. నా పితరుల కుటుంబములో నేను కనిష్ఠుడనై యున్నానని ఆయనతో చెప్పెను. అందుకు యెహోవా అయిన నేమి?

ఆదికాండము 25:22; నిర్గమకాండము 33:14-16; సంఖ్యాకాండము 14:14; సంఖ్యాకాండము 14:15; రోమీయులకు 8:31; ద్వితీయోపదేశకాండము 29:24; ద్వితీయోపదేశకాండము 30:17; ద్వితీయోపదేశకాండము 30:18; కీర్తనలు 77:7-9; కీర్తనలు 89:49; యెషయా 59:1; యెషయా 59:2; యెషయా 63:15; కీర్తనలు 44:1; కీర్తనలు 78:3; కీర్తనలు 78:4; ద్వితీయోపదేశకాండము 31:17; 2 దినవృత్తాంతములు 15:2; కీర్తనలు 27:9; యెషయా 41:17; యిర్మీయా 23:33; సంఖ్యాకాండము 23:21; ద్వితీయోపదేశకాండము 7:18; ద్వితీయోపదేశకాండము 32:7; యెహోషువ 3:10; న్యాయాధిపతులు 1:19; 2 రాజులు 2:14; యోబు 9:16; యోబు 29:5; ప్రసంగి 7:10; యెషయా 51:9; యిర్మీయా 2:6; దానియేలు 10:16; లూకా 1:29;

## వచనము 16

నేను నీకు తోడైయుందును గనుక ఒకే మనుష్యుని హతము చేసినట్లు మిద్యానీయులను నీవు హతము చేయుదువని సెలవిచ్చెను.

న్యాయాధిపతులు 6:11; న్యాయాధిపతులు 4:6; యెహోషువ 1:5-9; 1 సమూయేలు 12:11; 1 దినవృత్తాంతములు 14:9; 1 దినవృత్తాంతములు 14:10; హెబ్రీయులకు 11:32; హెబ్రీయులకు 11:34; యెహోషువ 1:9; న్యాయాధిపతులు 2:16; న్యాయాధిపతులు 6:36; 1 సమూయేలు 9:21; 1 రాజులు 8:44;

## వచనము 17

అందుకతడు నాయెడల నీకు కటాక్షము కలిగినయెడల నాతో మాటలాడుచున్నవాడవు నీవే అని నేను తెలిసికొనునట్లు ఒక సూచన కనుపరచుము.

నిర్గమకాండము 3:11; నిర్గమకాండము 4:10; యిర్మియా 1:6; లూకా 1:34; నిర్గమకాండము 18:21-25; 1 సమూయేలు 9:21; 1 సమూయేలు 18:23; మీకా 5:2; ఆదికాండము 32:10; యిర్మియా 50:45; 1 కొరింథీయులకు 15:9; ఎఫెసీయులకు 3:8; సంఖ్యాకాండము 1:16; న్యాయాధిపతులు 7:13; 1 సమూయేలు 15:17; 2 సమూయేలు 7:18; 1 దినవృత్తాంతములు 17:16; దానియేలు 10:16;

## వచనము 18

నేను నీయొద్దకు వచ్చి నా అర్పణమును బయటికి తెచ్చి నీ సన్నిధిని దానిని పెట్టువరకు ఇక్కడనుండి వెళ్లకుమీ అని వేడుకొనగా ఆయన నీవు తిరిగి వచ్చువరకు నేను ఉండెదననెను.

న్యాయాధిపతులు 6:12; నిర్గమకాండము 3:12; యెహోషువ 1:5; యెషయా 41:10; యెషయా 41:14-16; మత్తయి 28:20; మార్కు 16:20; అపోస్తలుల కార్యములు 11:21; ఆదికాండము 16:10; ఆదికాండము 28:15; సంఖ్యాకాండము 14:15; 2 రాజులు 3:19;

## వచనము 19

అప్పుడు గిద్యోను లోపలికిపోయి ఒక మేకపిల్లను తూమెడు పిండితో పొంగని భక్ష్యములను సిద్ధపరచి ఆ మాంసమును గంపలో ఉంచి అది వండిన నీళ్లను కుండలో పోసి ఆయనకొరకు ఆ మస్తకివృక్షము క్రిందికి దానిని తీసికొనివచ్చి దగ్గర ఉంచగా

నిర్గమకాండము 33:13; నిర్గమకాండము 33:16; న్యాయాధిపతులు 6:36-40; ఆదికాండము 15:8-17; నిర్గమకాండము 4:1-9; 2 రాజులు 20:8-11; కీర్తనలు 86:17; యెషయా 7:11; ఆదికాండము 24:14; నిర్గమకాండము 3:12; కీర్తనలు 74:9; యెషయా 38:7;

## వచనము 20

దేవుని దూత ఆ మాంసమును పొంగని భక్ష్యములను పట్టుకొని రాతిమీద పెట్టి నీళ్లు పోయుమని అతనితో చెప్పెను.

న్యాయాధిపతులు 13:15; ఆదికాండము 18:3; ఆదికాండము 18:5; ఆదికాండము 19:3; 1 సమూయేలు 9:7;

## వచనము 21

అతడాలాగు చేయగా యెహోవా దూత తనచేత నున్న కఱ్ఱను చాపి దాని కొనతో ఆ మాంసమును ఆ పొంగని భక్ష్యములను ముట్టినప్పుడు అగ్ని ఆ రాతిలోనుండి వెడలి ఆ మాంస మును పొంగని భక్ష్యములను కాల్చివేసెను, అంతట యెహోవా దూత అతనికి అదృశ్యమాయెను.

న్యాయాధిపతులు 13:15-19; ఆదికాండము 18:6-8; లేవీయకాండము 2:4; ఆదికాండము 19:3; న్యాయాధిపతులు 13:19;

## వచనము 22

గిద్యోను ఆయన యెహోవా దూత అని తెలిసికొని అహహా నా యేలినవాడా, యెహోవా, ఇందుకే గదా నేను ముఖాముఖిగా యెహోవా దూతను చూచితిననెను.

న్యాయాధిపతులు 13:19; 1 రాజులు 18:33; 1 రాజులు 18:34;

## వచనము 23

అప్పుడు యెహోవా నీకు సమాధానము, భయపడకుము, నీవు చావవని అతనితో సెలవిచ్చెను.

న్యాయాధిపతులు 13:20; లేవీయకాండము 9:24; 1 రాజులు 18:38; 1 దినవృత్తాంతములు 21:26; 2 దినవృత్తాంతములు 7:1; ఆదికాండము 4:4; ఆదికాండము 15:17; ఆదికాండము 16:10; ఆదికాండము 17:22; ఆదికాండము 35:13; ఆదికాండము 48:16; నిర్గమకాండము 3:12; న్యాయాధిపతులు 13:19; 1 సమూయేలు 10:9; 1 రాజులు 18:24;

## వచనము 24

అక్కడ గిద్యోను యెహోవా నామమున బలిపీఠము కట్టి, దానికి యెహోవా సమాధానకర్తయను పేరుపెట్టెను. నేటివరకు అది అబీయెజ్రీయుల ఒఫ్రాలో ఉన్నది.

న్యాయాధిపతులు 13:21; న్యాయాధిపతులు 13:22; న్యాయాధిపతులు 13:23; ఆదికాండము 16:13; ఆదికాండము 32:30; నిర్గమకాండము 33:20; ద్వితీయోపదేశకాండము 5:5;

ద్వితీయోపదేశకాండము 5:24; ద్వితీయోపదేశకాండము 5:26; యెషయా 6:5-8; యోహాను 1:18; యోహాను 12:41; ద్వితీయోపదేశకాండము 4:33; దానియేలు 10:17; లూకా 1:12; లూకా 9:34;

## వచనము 25

మరియు ఆ రాత్రియందే యెహోవా నీ తండ్రి కోడెను, అనగా ఏడేండ్ల రెండవ యెద్దును తీసికొనివచ్చి, నీ తండ్రికట్టిన బయలుయొక్క బలిపీఠమును పడగొట్టి, దానికి పైగానున్న దేవతాస్తంభమును నరికివేసి

ఆదికాండము 32:30; ఆదికాండము 43:23; కీర్తనలు 85:8; దానియేలు 10:19; యోహాను 14:27; యోహాను 20:19; యోహాను 20:26; రోమీయులకు 1:7; న్యాయాధిపతులు 19:20; లూకా 1:13;

## వచనము 26

తగిన యేర్పాటుతో ఈ బండకొనను నీ దేవుడైన యెహోవాకు బలిపీఠము కట్టి, ఆ రెండవ కోడెను తీసికొనివచ్చి నీవు నరికిన ప్రతిమయొక్క కఱ్ఱతో దహనబలి నర్పించుమని అతనితో చెప్పెను.

న్యాయాధిపతులు 21:4; ఆదికాండము 33:20; యెహోషువ 22:10; యెహోషువ 22:26-28; ఆదికాండము 22:14; నిర్గమకాండము 17:15; యిర్మీయా 23:6; యిర్మీయా 33:16; యెహెజ్కేలు 48:35; న్యాయాధిపతులు 8:32; ఆదికాండము 16:13; ఆదికాండము 35:7; సంఖ్యాకాండము 26:30; న్యాయాధిపతులు 2:5; న్యాయాధిపతులు 8:27; న్యాయాధిపతులు 9:5; 1 దినవృత్తాంతములు 7:18; 1 దినవృత్తాంతములు 22:9; 2 దెస్సలొనీకయులకు 3:16;

## వచనము 27

కాబట్టి గిద్యోను తన పనివారిలో పదిమందిని తీసికొనివచ్చి యెహోవా తనతో చెప్పినట్లు చేసెను. అతడు తన పితరుల కుటుంబమునకును ఆ ఊరివారికిని భయపడినందున పగలు దానిని చేయలేక రాత్రివేళ చేసెను.

ఆదికాండము 35:2; యోబు 22:23; కీర్తనలు 101:2; 1 రాజులు 18:21; మత్తయి 6:24; 2 కొరింథీయులకు 6:15-17; మత్తయి 10:37; అపోస్తలుల కార్యములు 4:19; అపోస్తలుల

కార్యములు 5:29; న్యాయాధిపతులు 3:7; నిర్గమకాండము 34:13; ద్వితీయోపదేశకాండము 7:5; 2 రాజులు 18:4; 2 దినవృత్తాంతములు 14:3;

## వచనము 28

ఆ ఊరివారు వేకువనే లేచినప్పుడు బయలుయొక్క బలిపీఠము విరుగగొట్టబడియుండెను, దానికి పైగానున్న దేవతాస్తంభమును పడద్రోయబడి యుండెను, కట్టబడిన ఆ బలిపీఠముమీద ఆ రెండవ యెద్దు అర్పింపబడి యుండెను.

2 సమూయేలు 24:18; 1 కొరిందీయులకు 14:33; 1 కొరిందీయులకు 14:40; లేవీయకాండము 17:8; ద్వితీయోపదేశకాండము 7:5; న్యాయాధిపతులు 13:16; న్యాయాధిపతులు 21:4; 1 సమూయేలు 6:14; 1 సమూయేలు 7:9; 1 రాజులు 18:32;

## వచనము 29

అప్పుడు వారు ఈ పని యెవరు చేసినదని ఒకరితోనొకరు చెప్పుకొనుచు విచారణచేసి వెదకి, యోవాషు కుమారుడైన గిద్యోను ఆ పని చేసినట్టు తెలిసికొనిరి.

ద్వితీయోపదేశకాండము 4:1; మత్తయి 16:24; యోహాను 2:5; యోహాను 15:14; గలతీయులకు 1:16; 1 దెస్సలోనీకయులకు 2:4; కీర్తనలు 112:5; యోహాను 3:2; ఆదికాండము 31:27; 1 సమూయేలు 14:1; నెహెమ్యా 2:12;

## వచనము 30

కాబట్టి ఆ ఊరివారునీ కుమారుడు బయలుయొక్క బలిపీఠమును పడగొట్టి దానికి పైగానున్న దేవతాస్తంభమును పడద్రోసెను గనుక అతడు చావవలెను, వానిని బయటికి తెమ్మని యోవాషుతో చెప్పగా

1 సమూయేలు 7:9; 2 రాజులు 18:4;

## వచనము 31

యోవాషు తనకు ఎదురుగా నిలిచిన వారందరితో మీరు బయలు పక్షముగా వాదింతురా? మీరు వాని రక్షించుదురా? వానిపక్షముగా వాదించువాడు ఈ ప్రొద్దుననే చావవలెను; ఎవడో వాని బలిపీఠమును విరుగగొట్టెను గనుక, వాడు దేవతయైనందున తన పక్షమున తానే వాదించవచ్చును.

యెషయా 44:11; యోహాను 5:12;

## వచనము 32

ఒకడు తన బలిపీఠమును విరుగగొట్టినందున అతనితో బయలు వాదించుకొననిమ్మని చెప్పి ఆ దినమున అతనికి యెరుబ్బయలను పేరు పెట్టెను.

యిర్మియా 26:11; యిర్మియా 50:38; యోహాను 16:2; అపోస్తలుల కార్యములు 26:9; ఫిలిప్పీయులకు 3:6;

## వచనము 33

మిద్యానీయులందరును అమాలేకీయులందరును తూర్పు వారందరును కూడివచ్చి నది దాటి యెజ్రెయేలు మైదానములో దిగగా

నిర్గమకాండము 23:2; సంఖ్యాకాండము 14:6; ఎఫెసీయులకు 5:11; ద్వితీయోపదేశకాండము 13:5-18; ద్వితీయోపదేశకాండము 17:2-7; 1 రాజులు 18:40; 1 రాజులు 18:27; 1 రాజులు 18:29; కీర్తనలు 115:4-7; యెషయా 41:23; యెషయా 46:1; యెషయా 46:7; యిర్మియా 10:5; యిర్మియా 10:11; 1 కొరింథీయులకు 8:4; ఆదికాండము 31:30; న్యాయాధిపతులు 18:17;

## వచనము 34

యెహోవా ఆత్మ గిద్యోనును ఆవేశించెను. అతడు బూర ఊదినప్పుడు అబీయెజెరు కుటుంబపువారు అతనియొద్దకు వచ్చిరి.

1 సమూయేలు 12:11; 2 సమూయేలు 11:21; యిర్మియా 11:13; హోషేయ 9:10; న్యాయాధిపతులు 7:1; న్యాయాధిపతులు 8:29;

## వచనము 35

అతడు మనష్షీయులందరియొద్దకు దూతలను పంపగా వారును కూడుకొని అతనియొద్దకు వచ్చిరి. అతడు ఆషేరు జెబూలూను నఫ్తాలి గోత్రముల వారియొద్దకు దూతలను పంపగా వారును కూడినవారిని ఎదుర్కొనుటకు వచ్చిరి.

కీర్తనలు 3:1; కీర్తనలు 27:2; కీర్తనలు 27:3; కీర్తనలు 118:10-12; యెషయా 8:9; యెషయా 8:10; రోమీయులకు 8:35-39; న్యాయాధిపతులు 6:3; న్యాయాధిపతులు 8:10; న్యాయాధిపతులు 8:11; 1 దినవృత్తాంతములు 5:19; యోబు 1:3; న్యాయాధిపతులు 7:24; యెహోషువ 3:16; యెహోషువ 17:16; యెహోషువ 19:18; 1 రాజులు 18:45; 1 రాజులు 21:1; ఆదికాండము 29:1; సంఖ్యాకాండము 31:7; న్యాయాధిపతులు 7:8; న్యాయాధిపతులు 7:12; 1 సమూయేలు 29:1; యెహెజ్కేలు 25:4; హోషేయ 1:5;

## వచనము 36

అప్పుడు గిద్యోను నీవు సెలవిచ్చినట్లు నాచేత ఇశ్రాయేలీయులను రక్షింప నుద్దేశించినయెడల

న్యాయాధిపతులు 3:10; న్యాయాధిపతులు 13:25; న్యాయాధిపతులు 14:19; న్యాయాధిపతులు 15:14; 1 సమూయేలు 10:6; 1 సమూయేలు 11:6; 1 సమూయేలు 16:14; 1 దినవృత్తాంతములు 12:18; 2 దినవృత్తాంతములు 24:20; కీర్తనలు 51:11; 1 కొరింధీయులకు 12:8-11; రోమీయులకు 13:14; గలతీయులకు 3:27; న్యాయాధిపతులు 3:27; సంఖ్యాకాండము 10:3; న్యాయాధిపతులు 6:11; న్యాయాధిపతులు 8:2; యెహోషువ 17:2; సంఖ్యాకాండము 10:9; సంఖ్యాకాండము 26:30; న్యాయాధిపతులు 11:29; 1 సమూయేలు 13:3; 1 దినవృత్తాంతములు 7:18;

## వచనము 37

నేను కళ్లమున గొఱ్ఱబొచ్చు ఉంచిన తరువాత నేల అంతయు ఆరియుండగా ఆ గొఱ్ఱబొచ్చుమీద మాత్రమే మంచు పడునెడల నీవు సెలవిచ్చినట్లు ఇశ్రాయేలీయులను నా మూలముగా రక్షించెదవని నేను నిశ్చయించుకొందునని దేవునితో అనెను.

2 దినవృత్తాంతములు 30:6-12; న్యాయాధిపతులు 7:23;

## వచనము 38

ఆలాగున జరిగెను; అతడు ప్రొద్దుట లేచి ఆ బొొచ్చును పిడిచి నీళ్లతో పాత్ర నిండువరకు ఆ బొొచ్చునుండి మంచును పిండెను.

న్యాయాధిపతులు 6:14; న్యాయాధిపతులు 6:17-20; నిర్గమకాండము 4:1-9; 2 రాజులు 20:9; కీర్తనలు 103:13; కీర్తనలు 103:14; మత్తయి 16:1; ఆదికాండము 15:8; ఆదికాండము 24:15; నిర్గమకాండము 3:12; 1 సమూయేలు 10:9; 1 సమూయేలు 14:9; యెషయా 7:11; మీకా 5:7; లూకా 1:18;

## వచనము 39

అప్పుడు గిద్యోను నీ కోపము నా మీద మండనియ్యకుము; ఇంకొక మారే ఆ బొొచ్చుచేత శోధింప సెలవిమ్ము. నేల అంతటిమీద మంచు పడియుండగా ఆ బొొచ్చు మాత్రమే పొడిగా ఉండనిమ్మని దేవునితో అనగా

ద్వితీయోపదేశకాండము 32:2; కీర్తనలు 72:6; హోషేయ 6:3; హోషేయ 6:4; హోషేయ 14:5; కీర్తనలు 147:19; కీర్తనలు 147:20; మత్తయి 10:5; మత్తయి 10:6; మత్తయి 15:24; ఆదికాండము 24:14; 2 రాజులు 20:8; యెషయా 38:7; ఆమోసు 4:7; లూకా 11:24;

## వచనము 40

ఆ రాత్రి దేవుడు ఆలాగున చేసెను; నేల అంతటిమీద మంచు పడినను ఆ బొొచ్చు మాత్రమే పొడిగానుండెను.

యెషయా 35:7;


BIBLE Nestam

*Disciples of JESUS*

# న్యాయాధిపతులు

# అధ్యాయము 7

# తెలుగు రిఫరెన్స్ బైబిలు



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

## వచనము 1

అప్పుడు యెరుబ్బయలు, అనగా గిద్యోనును అతనితోనున్న జనులందరును, వేకువను లేచి హరోదు బావియొద్ద దిగగా లోయలోని మోరె కొండకు ఉత్తరముగా మిద్యానీయుల దండుపాళెము వారికి కనబడెను.

ఆదికాండము 18:32; కీర్తనలు 107:33-35; యెషయా 35:6; యెషయా 35:7; యెషయా 43:19; యెషయా 43:20; యెషయా 50:2; మత్తయి 8:12; మత్తయి 21:43; అపోస్తలుల కార్యములు 13:46; అపోస్తలుల కార్యములు 22:21; అపోస్తలుల కార్యములు 28:28; రోమీయులకు 11:12-22; ఆదికాండము 18:30; 1 సమూయేలు 23:4;

## వచనము 2

యెహోవా నీతో నున్న జనులు ఎక్కువమంది, నేను వారిచేతికి మిద్యానీయులను అప్పగింపతగదు; ఇశ్రాయేలీయులు నా బాహుబలము నాకు రక్షణ కలుగచేసికొనెననుకొని నామీద అతిశయించుదురేమో.

ఈ వచనమునకు రిఫరెన్స్ లు లేవు

## వచనము 3

కాబట్టి నీవు ఎవడు భయపడి వణకుచున్నాడో వాడు త్వరపడి గిలాదు కొండ విడిచి తిరిగివెళ్లవలెనని జనులు వినునట్లుగా ప్రకటించుమని గిద్యోనుతో సెలవిచ్చెను. అప్పుడు జనులలోనుండి ఇరువది రెండువేలమంది తిరిగివెళ్లిపోయిరి.

న్యాయాధిపతులు 6:32; ఆదికాండము 22:3; యెహోషువ 3:1; యెహోషువ 6:12; ప్రసంగి 9:10; ఆదికాండము 12:6; ద్వితీయోపదేశకాండము 11:30; న్యాయాధిపతులు 9:17; 2 సమూయేలు 11:21;

## వచనము 4

పదివేలమంది నిలిచియుండగా యెహోవా ఈ జనులింక ఎక్కువమంది, నీళ్లయొద్దకు వారిని దిగజేయుము, అక్కడ నీకొరకు వారిని శోధించెదను. ఇతడు నీతోకూడ పోవలెనని నేను ఎవనిగూర్చి

చెప్పుదునో వాడు నీతో పోవలెను; ఇతడు నీతో పోకూడదని యెవనిగూర్చి నీతో చెప్పుదునో వాడు పోకూడదని గిద్యోనుతో సెలవిచ్చెను.

1 సమూయేలు 14:6; 2 దినవృత్తాంతములు 14:11; జెకర్యా 4:6; జెకర్యా 12:7; 1 కొరింథీయులకు 1:27-29; 1 కొరింథీయులకు 2:4; 1 కొరింథీయులకు 2:5; 2 కొరింథీయులకు 4:7; 2 కొరింథీయులకు 10:4; 2 కొరింథీయులకు 10:5; ద్వితీయోపదేశకాండము 32:27; యెషయా 2:11; యెషయా 2:17; యిర్మీయా 9:23; రోమీయులకు 3:27; రోమీయులకు 11:18; 1 కొరింథీయులకు 1:29; ఎఫెసీయులకు 2:9; యాకోబు 4:6; ద్వితీయోపదేశకాండము 8:17; యెషయా 10:13; యెహెజ్కేలు 28:2; యెహెజ్కేలు 28:17; దానియేలు 4:30; హబక్కూకు 1:16; నిర్గమకాండము 8:9; సంఖ్యాకాండము 31:4; ద్వితీయోపదేశకాండము 2:33; 1 రాజులు 17:9; యోబు 32:13; కీర్తనలు 33:16; యెషయా 9:21; 1 కొరింథీయులకు 1:25;

## వచనము 5

అతడు నీళ్లయొద్దకు ఆ జనమును దిగజేసినప్పుడు యెహోవా కుక్క గతుకునట్లు తన నాలుకతో నీళ్లను గతికిన ప్రతివానిని, త్రాగుటకు మోకాళ్లూని క్రుంగిన ప్రతివానిని వేరు వేరుగా ఉంచుమని గిద్యోనుతో సెలవిచ్చెను.

ద్వితీయోపదేశకాండము 20:8; మత్తయి 13:21; లూకా 14:25-33; ప్రకటన 17:14; ప్రకటన 21:8; మత్తయి 20:16; నిర్గమకాండము 13:17; 1 సమూయేలు 13:7;

## వచనము 6

చేతితో నోటికందించుకొని గతికినవారి లెక్క మూడు వందలమంది; మిగిలిన జనులందరు నీళ్లు త్రాగుటకు మోకాళ్లూని క్రుంగిరి.

కీర్తనలు 33:16; ఆదికాండము 22:1; 1 సమూయేలు 16:7; యోబు 23:10; కీర్తనలు 7:9; కీర్తనలు 66:10; యిర్మీయా 6:27-30; మలాకీ 3:2; మలాకీ 3:3; 1 సమూయేలు 14:6; 1 రాజులు 17:9; కీర్తనలు 44:7;

## వచనము 7

అప్పుడు యెహోవా గతికిన మూడువందల మనుష్యులద్వారా మిమ్మును రక్షించెదను; మిద్యానీయులను నీచేతికి అప్పగించెదను; జనులందరు తమ తమ చోట్లకు వెళ్లవచ్చునని గిద్యోనుతో సెలవిచ్చెను.

1 రాజులు 17:13; కీర్తనలు 110:7;

## వచనము 8

ప్రజలు ఆహారమును బూరలను పట్టుకొనగా అతడు ప్రజలందరిని తమ గుడారములకు వెళ్లనంపెను గాని ఆ మూడువందల మందిని నిలుపుకొనెను. మిద్యానీయుల దండు లోయలో అతనికి దిగువగా నుండెను.

కీర్తనలు 110:7;

## వచనము 9

ఆ రాత్రి యెహోవా అతనితో ఇట్లనెను నీవు లేచి దండుమీదికి పొమ్ము, నీచేతికి దాని నప్పగించెదను.

న్యాయాధిపతులు 7:18-22; 1 సమూయేలు 14:6; యెషయా 41:14-16; యెహోషువ 6:4; 1 సమూయేలు 23:4; 1 రాజులు 20:15; 1 రాజులు 22:36; 2 దినవృత్తాంతములు 14:11; 2 దినవృత్తాంతములు 25:8;

## వచనము 10

పోవుటకు నీకు భయమైనయెడల నీ పనివాడైన పూరాతోకూడ దండుకు దిగిపొమ్ము.

న్యాయాధిపతులు 3:27; లేవీయకాండము 23:24; లేవీయకాండము 25:9; సంఖ్యాకాండము 10:9; యెహోషువ 6:4; యెహోషువ 6:20; యెషయా 27:13; 1 కొరిందీయులకు 15:52; న్యాయాధిపతులు 6:33; న్యాయాధిపతులు 7:19; 1 రాజులు 20:27; 1 రాజులు 22:36; 2 దినవృత్తాంతములు 23:13;

## వచనము 11

వారు చెప్పు కొనుచున్న దానిని వినిన తరువాత నీవు ఆ దండులోనికి దిగిపోవుటకు నీచేతులు బలపరచబడునని చెప్పగా, అతడును అతని పనివాడైన పూరాయును ఆ దండులోనున్న సన్నద్ధులయొద్దకు పోయిరి.

ఆదికాండము 46:2; ఆదికాండము 46:3; యోబు 4:13; యోబు 33:15; యోబు 33:16; మత్తయి 1:20; మత్తయి 2:13; అపోస్తలుల కార్యములు 18:9; అపోస్తలుల కార్యములు 18:10; అపోస్తలుల కార్యములు 27:23; యెహోషువ 1:5-9; యెషయా 41:10-16; యెషయా 43:1; యెషయా 43:2; న్యాయాధిపతులు 3:10; న్యాయాధిపతులు 3:28; న్యాయాధిపతులు 4:14; న్యాయాధిపతులు 4:15; 2 దినవృత్తాంతములు 16:8; 2 దినవృత్తాంతములు 16:9; 2 దినవృత్తాంతములు 20:17; న్యాయాధిపతులు 20:28; 1 సమూయేలు 14:8; 2 రాజులు 13:17; 1 దినవృత్తాంతములు 14:15;

## వచనము 12

మిద్యానీయులును అమాలేకీయులును తూర్పువారును లెక్కకు మిడతలవలె ఆ మైదానములో పరుండియుండిరి. వారి ఒంటెలు సముద్రతీరమందున్న యిసుక రేణువులవలె లెక్కలేనివై యుండెను.

న్యాయాధిపతులు 4:8; న్యాయాధిపతులు 4:9; నిర్గమకాండము 4:10-14; 1 సమూయేలు 26:6; అపోస్తలుల కార్యములు 10:7;

## వచనము 13

గిద్యోను వచ్చినప్పుడు ఒకడు తాను కనిన కలను తన చెలికానికి వివరించుచుండెను. ఎట్లనగా నేనొక కలగంటిని, అదేమనగా యవలరొట్టె ఒకటి మిద్యానీయుల దండులోనికి దొర్లి యొక గుడారమునకు వచ్చి దాని పడగొట్టి తలక్రిందు చేసినప్పుడు ఆ గుడారము పడిపోయెనని చెప్పెను.

న్యాయాధిపతులు 7:13-15; ఆదికాండము 24:14; 1 సమూయేలు 14:8; 1 సమూయేలు 14:12; 1 సమూయేలు 23:16; ఎజ్రా 6:22; నెహెమ్యా 6:9; యెషయా 35:3; యెషయా 35:4; 2 కొరింథీయులకు 12:9; 2 కొరింథీయులకు 12:10; ఎఫెసీయులకు 3:16; ఎఫెసీయులకు 6:10; ఫిలిప్పీయులకు 4:13; నిర్గమకాండము 13:18; నిర్గమకాండము 3:12; 1 సమూయేలు 10:9; 1 సమూయేలు 14:10; 1 సమూయేలు 26:6;

## వచనము 14

అందుకు వాని చెలికాడు అది ఇశ్రాయేలీయుడైన యోవాషు కుమారుడగు గిద్యోను ఖడ్గమేగాని మరేమికాదు; దేవుడు మిద్యానీయులను ఈ దండంతను అతనిచేతికి అప్పగింపబోవుచున్నాడని ఉత్తరమిచ్చెను.

న్యాయాధిపతులు 6:3; న్యాయాధిపతులు 6:5; న్యాయాధిపతులు 6:33; 1 రాజులు 4:30; న్యాయాధిపతులు 8:10; 2 దినవృత్తాంతములు 14:9-12; కీర్తనలు 3:1; కీర్తనలు 33:16; కీర్తనలు 118:10-12; యెషయా 8:9; యెషయా 8:10; ఆదికాండము 29:1; ఆదికాండము 41:49; యెహోషువ 11:4; 1 సమూయేలు 13:5; 1 రాజులు 4:29; యోబు 1:3; యెషయా 60:6; యిర్మియా 46:23; యిర్మియా 49:29; యెహెజ్కేలు 25:4; హబక్కూకు 1:9; హెబ్రీయులకు 11:12; ప్రకటన 9:3; ప్రకటన 20:8;

## వచనము 15

గిద్యోను ఆ కల వివరమును దాని తాత్పర్యమును వినినప్పుడు అతడు యెహోవాకు నమస్కారము చేసి ఇశ్రాయేలీయుల దండులోనికి తిరిగివెళ్లి లెండి, యెహోవా మిద్యానీయుల దండును మీచేతికి అప్పగించుచున్నాడని చెప్పి

న్యాయాధిపతులు 3:15; న్యాయాధిపతులు 3:31; న్యాయాధిపతులు 4:9; న్యాయాధిపతులు 4:21; న్యాయాధిపతులు 6:15; యెషయా 41:14; యెషయా 41:15; 1 కొరింథీయులకు 1:27; ఆదికాండము 24:14; ఆదికాండము 37:5; ఆదికాండము 40:5; ఆదికాండము 40:9; ఆదికాండము 41:1; నిర్గమకాండము 3:12; న్యాయాధిపతులు 7:11; యోబు 7:14; దానియేలు 4:9; యోనా 1:7; 2 కొరింథీయులకు 4:7; 2 కొరింథీయులకు 10:4;

## వచనము 16

ఆ మూడువందలమందిని మూడు గుంపులుగా చేసి బూరను వట్టికుండను ఆ కుండలలో దివిటీలను ప్రతివాని చేతికిచ్చి వారితో ఇట్లనెను నన్ను చూచి నేను చేయునట్లు చేయుడి;

సంఖ్యాకాండము 22:38; సంఖ్యాకాండము 23:5; సంఖ్యాకాండము 23:20; సంఖ్యాకాండము 24:10-13; యోబు 1:10; నిర్గమకాండము 15:14; నిర్గమకాండము 15:15; యెహోషువ 2:9;

యెహోషువ 2:24; యెహోషువ 5:1; 2 రాజులు 7:6; 2 రాజులు 7:7; ఆదికాండము 37:5; ఆదికాండము 40:5; ఆదికాండము 40:12; ఆదికాండము 41:1; నిర్గమకాండము 3:12; యోబు 7:14; యోనా 1:7; 2 కొరింధీయులకు 4:7;

## వచనము 17

ఇదిగో నేను వారి దండు కొట్టకొనకు పోవుచున్నాను, నేను చేయునట్లు మీరు చేయవలెను.

ఆదికాండము 40:8; ఆదికాండము 41:11; ఆదికాండము 24:26; ఆదికాండము 24:27; ఆదికాండము 24:48; నిర్గమకాండము 4:30; నిర్గమకాండము 4:31; 2 దినవృత్తాంతములు 20:18; 2 దినవృత్తాంతములు 20:19; న్యాయాధిపతులు 4:14; 2 కొరింధీయులకు 10:4-6; యెహోషువ 6:4; న్యాయాధిపతులు 3:28; 1 సమూయేలు 14:12; 2 సమూయేలు 5:24; 1 దినవృత్తాంతములు 14:15;

## వచనము 18

నేనును నాతో నున్నవారందరును బూరలను ఊదునప్పుడు మీరును దండుపాళెమంతటిచుట్టు బూరలను ఊదుచు యెహోవాకును గిద్యోనుకును విజయము అని కేకలు వేయవలెనని చెప్పెను.

2 కొరింధీయులకు 4:7; సంఖ్యాకాండము 10:9; న్యాయాధిపతులు 7:19; న్యాయాధిపతులు 15:15; 1 సమూయేలు 11:11; 1 సమూయేలు 17:40; 2 సమూయేలు 18:2; 1 రాజులు 20:14; 1 రాజులు 20:15; 1 కొరింధీయులకు 14:8;

## వచనము 19

అట్లు నడిజాము మొదటి కావలివారు ఉంచబడగానే గిద్యోనును అతనితోనున్న నూరుమందియు దండుపాళెము కొట్టకొనకు పోయి బూరలను ఊది తమ చేతులలోనున్న కుండలను పగులగొట్టిరి.

న్యాయాధిపతులు 9:48; మత్తయి 16:24; 1 కొరింధీయులకు 11:1; హెబ్రీయులకు 13:7; 1 పేతురు 5:3; న్యాయాధిపతులు 3:28;

## వచనము 20

అట్లు ఆ మూడు గుంపులవారు బూరలను ఊదుచు ఆ కుండలను పగులగొట్టి, యెడమచేతులలో దివిటీలను కుడిచేతులలో ఊదుటకు బూరలను పట్టుకొని యెహోవా ఖడ్గము గిద్యోను ఖడ్గము అని కేకలువేసిరి.

న్యాయాధిపతులు 7:20; న్యాయాధిపతులు 7:20; 1 సమూయేలు 17:47; 2 దినవృత్తాంతములు 20:15-17; న్యాయాధిపతులు 7:7; న్యాయాధిపతులు 9:48; 2 దినవృత్తాంతములు 13:15; 2 దినవృత్తాంతములు 23:13;

## వచనము 21

వారిలో ప్రతివాడును తన చోటున దండుచుట్టు నిలిచియుండగా ఆ దండువారందరును పరుగెత్తుచు కేకలు వేయుచు పారిపోయిరి.

నిర్గమకాండము 14:24; మత్తయి 25:6; 1 దెస్సలోనీకయులకు 5:2; ప్రకటన 16:15; న్యాయాధిపతులు 7:8; న్యాయాధిపతులు 7:16; కీర్తనలు 2:9; యిర్మీయా 13:13; యిర్మీయా 13:14; యిర్మీయా 19:1-11; లేవీయకాండము 26:8; యెహోషువ 23:10; 2 సమూయేలు 18:2; విలాపవాక్యములు 2:19; హెబ్రీయులకు 11:34;

## వచనము 22

ఆ మూడువందలమంది బూరలను ఊదినప్పుడు యెహోవా దండంతటిలోను ప్రతివాని ఖడ్గమును వాని పొరుగువాని మీదికి త్రిప్పెను. దండు సెరేరాతు వైపుననున్న బేత్షిత్తావరకు తబ్బాతునొద్ద నున్న ఆబేల్మెహోలా తీరమువరకు పారిపోగా

సంఖ్యాకాండము 10:1-10; యెహోషువ 6:4; యెహోషువ 6:16; యెహోషువ 6:20; యెషయా 27:13; 1 కొరింధీయులకు 15:52; 1 దెస్సలోనీకయులకు 4:16; 2 కొరింధీయులకు 4:7; హెబ్రీయులకు 11:4; 2 పేతురు 1:15; ద్వితీయోపదేశకాండము 33:29; యెహోషువ 6:5; న్యాయాధిపతులు 7:18; 1 రాజులు 20:20; యిర్మీయా 13:14;

## వచనము 23

నఫ్తాలి గోత్రములోనుండియు, ఆషేరు గోత్రములోనుండియు, మనష్షే గోత్రమంతటిలోనుండియు పిలిపింపబడిన ఇశ్రాయేలీయులు కూడుకొని మిద్యానీయులను తరిమిరి.

నిర్గమకాండము 14:13; నిర్గమకాండము 14:14; 2 దినవృత్తాంతములు 20:17; యెషయా 30:7; యెషయా 30:15; నిర్గమకాండము 14:25; 2 రాజులు 7:6; 2 రాజులు 7:7; యోబు 15:21; యోబు 15:22; సామెతలు 28:1; 1 సమూయేలు 14:15;

## వచనము 24

గిద్యోను ఎఫ్రాయిమీయుల మన్యదేశమంతటికిని దూతలను పంపి మిద్యానీయులను ఎదుర్కొనుటకు వచ్చి, బేత్బారావరకు వాగులను యొర్దానును వారికంటె ముందుగా పట్టుకొనుడని చెప్పియుండెను గనుక, ఎఫ్రాయిమీయులందరు కూడుకొని బేత్బారావరకు వాగులను యొర్దానును పట్టుకొనిరి.

యెహోషువ 6:4; యెహోషువ 6:16; యెహోషువ 6:20; 2 కొరింథీయులకు 4:7; 1 సమూయేలు 14:16-20; 2 దినవృత్తాంతములు 20:23; కీర్తనలు 83:9; యెషయా 9:4; యెషయా 19:2; 1 రాజులు 4:12; 1 రాజులు 4:12; 1 రాజులు 19:16; లేవీయకాండము 26:37; ద్వితీయోపదేశకాండము 32:30; న్యాయాధిపతులు 8:10; న్యాయాధిపతులు 9:20; 1 సమూయేలు 14:20; 1 సమూయేలు 18:19; 2 దినవృత్తాంతములు 20:22; యెషయా 49:26; యిర్మియా 51:46; యెహెజ్కేలు 38:21; హగ్గయి 2:22; జెకర్యా 14:13;

## వచనము 25

మరియు వారు మిద్యాను అధిపతులైన ఓరేబు జెయేబు అను ఇద్దరిని పట్టుకొని, ఓరేబు బండమీద ఓరేబును చంపిరి, జెయేబు ద్రాక్షల తొట్టియొద్ద జెయేబును చంపి మిద్యానీయులను తరుముకొనిపోయిరి. ఓరేబు జెయేబుల తలలను యొర్దాను అవతలికి గిద్యోనునొద్దకు తెచ్చిరి.

న్యాయాధిపతులు 6:35; 1 సమూయేలు 14:21; 1 సమూయేలు 14:22; ద్వితీయోపదేశకాండము 32:30; 1 సమూయేలు 17:52; 1 రాజులు 20:21;


BIBLE Nestam

Disciples of JESUS

# న్యాయాధిపతులు

# అధ్యాయము 8

# తెలుగు రిఫరెన్స్ బైబిలు



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

## వచనము 1

అప్పుడు ఎఫ్రాయిమీయులు గిద్యోనుతో నీవు మాయెడల చూపిన మర్యాద యెట్టిది? మిద్యానీయులతో యుద్ధము చేయుటకు నీవు పోయినప్పుడు మమ్ము నేల పిలువలేదని చెప్పి అతనితో కఠినముగా కలహించిరి.

న్యాయాధిపతులు 3:27; రోమీయులకు 15:30; ఫిలిప్పీయులకు 1:27; న్యాయాధిపతులు 3:28; న్యాయాధిపతులు 12:5; యోహాను 1:28; న్యాయాధిపతులు 6:33; న్యాయాధిపతులు 8:3; 2 సమూయేలు 20:21;

## వచనము 2

అందుకతడు మీరు చేసినదెక్కడ నేను చేసినదెక్కడ? అబీయెజెరు ద్రాక్షపండ్ల కోతకంటె ఎఫ్రాయిమీయుల పరిగె మంచిదికాదా? దేవుడు మిద్యానీయుల అధిపతులైన ఓరేబును జెయేబును మీచేతికి అప్పగించెను; మీరు చేసినట్లు నేను చేయగలనా? అనెను.

న్యాయాధిపతులు 8:3; కీర్తనలు 83:11; కీర్తనలు 83:12; యెహోషువ 7:26; యెషయా 10:26; న్యాయాధిపతులు 8:4;

## వచనము 3

అతడు ఆ మాట అన్నప్పుడు అతనిమీది వారి కోపము తగ్గెను.

న్యాయాధిపతులు 12:1-6; 2 సమూయేలు 19:41; యోబు 5:2; ప్రసంగి 4:4; యాకోబు 4:5; యాకోబు 4:6; 1 సమూయేలు 24:14; 2 సమూయేలు 19:43; సామెతలు 13:10; సామెతలు 15:1; సామెతలు 15:18; సామెతలు 17:14;

## వచనము 4

గిద్యోనును అతనితోనున్న మూడువందల మందియును అలసటగా నున్నను, శత్రువులను తరుముచు యొర్దానునొద్దకు వచ్చి దాటిరి.

1 కొరింథీయులకు 13:4-7; గలతీయులకు 5:14; గలతీయులకు 5:15; ఫిలిప్పీయులకు 2:2; ఫిలిప్పీయులకు 2:3; యాకోబు 1:19; యాకోబు 1:20; యాకోబు 3:13-18; న్యాయాధిపతులు

6:11; న్యాయాధిపతులు 6:34; లేవీయకాండము 19:10; సంఖ్యాకాండము 26:30; యెహోషువ 17:2; 1 దినవృత్తాంతములు 7:18; యెషయా 17:6;

## వచనము 5

అతడు నా వెంటనున్న జనులు అలసియున్నారు, ఆహారమునకు రొట్టెలు వారికి దయచేయుడి; మేము మిద్యాను రాజులైన జెబహును సల్మున్నాను తరుముచున్నామని సుక్కోతువారితో చెప్పగా

న్యాయాధిపతులు 7:24; న్యాయాధిపతులు 7:25; కీర్తనలు 44:3; కీర్తనలు 115:1; కీర్తనలు 118:14-16; యోహాను 4:37; రోమీయులకు 12:3; రోమీయులకు 12:6; రోమీయులకు 15:18; రోమీయులకు 15:19; ఫిలిప్పీయులకు 2:3; సామెతలు 15:1; సామెతలు 16:32; సామెతలు 25:11; సామెతలు 25:15; యెహోషువ 22:30; జెకర్యా 6:8;

## వచనము 6

సుక్కోతు అధిపతులు జెబహు సల్మున్నా అనువారి చేతులు ఇప్పుడు నీచేతికి చిక్కినవి గనుకనా మేము నీ సేనకు ఆహారము ఇయ్యవలెనని యడిగిరి.

1 సమూయేలు 14:28; 1 సమూయేలు 14:29; 1 సమూయేలు 14:31; 1 సమూయేలు 14:32; 1 సమూయేలు 30:10; 2 కొరింథీయులకు 4:8; 2 కొరింథీయులకు 4:9; 2 కొరింథీయులకు 4:16; గలతీయులకు 6:9; హెబ్రీయులకు 12:1-4; ఆదికాండము 25:29; న్యాయాధిపతులు 7:25; న్యాయాధిపతులు 9:17; న్యాయాధిపతులు 15:18; 2 సమూయేలు 16:2; 2 సమూయేలు 17:29; యెషయా 21:14; మార్కు 8:3; హెబ్రీయులకు 11:34;

## వచనము 7

అందుకు గిద్యోను ఈ హేతువుచేతను జెబహును సల్మున్నాను యెహోవా నాచేతికప్పగించిన తరువాత నూర్చు కొయ్యలతోను కంపలతోను మీ దేహములను నూర్చివేయుదునని చెప్పెను.

ఆదికాండము 33:17; కీర్తనలు 60:6; ఆదికాండము 14:18; ద్వితీయోపదేశకాండము 23:4; 1 సమూయేలు 25:18; 2 సమూయేలు 17:28; 2 సమూయేలు 17:29; 3 యోహాను 1:6-8;

ఆదికాండము 25:29; ఆదికాండము 47:15; నిర్గమకాండము 11:8; యెహోషువ 13:27; 1 సమూయేలు 30:10; 2 సమూయేలు 16:2; కీర్తనలు 108:7; సామెతలు 26:3;

## వచనము 8

అక్కడనుండి అతడు పెనూయేలునకు పోయి ఆలాగుననే వారితోను చెప్పగా సుక్కోతువారు ఉత్తరమిచ్చినట్లు పెనూయేలువారును అతని కుత్తరమిచ్చిరి గనుక అతడు

న్యాయాధిపతులు 5:23; ఆదికాండము 25:13; ఆదికాండము 37:25; ఆదికాండము 37:28; 1 సమూయేలు 25:10; 1 సమూయేలు 25:11; 1 రాజులు 20:11; 2 రాజులు 14:9; సామెతలు 18:23; ఫిలిప్పీయులకు 2:21; యెహోషువ 13:27; న్యాయాధిపతులు 8:15; 1 దినవృత్తాంతములు 20:3; కీర్తనలు 108:7;

## వచనము 9

నేను క్షేమముగా తిరిగివచ్చినప్పుడు ఈ గోపురమును పడగొట్టెదనని పెనూయేలు వారితో చెప్పెను.

న్యాయాధిపతులు 8:16; న్యాయాధిపతులు 8:15; 1 దినవృత్తాంతములు 20:3;

## వచనము 10

అప్పుడు జెబహును సల్మున్నాయు వారితోకూడ వారి సేనలును, అనగా తూర్పు జనుల సేనలన్నిటిలో మిగిలిన యించుమించు పదునైదు వేలమంది మనుష్యులందరును కర్కోరులో నుండిరి. కత్తిదూయు నూట ఇరువదివేలమంది మనుష్యులు పడిపోయిరి.

ఆదికాండము 32:30; ఆదికాండము 32:31; 1 రాజులు 12:25; ఆదికాండము 33:17; ఆదికాండము 47:15;

## వచనము 11

అప్పుడు గిద్యోను నోబహుకును యొగేబ్బెహకును తూర్పున గుడారములలో నివసించిన వారి మార్గమున పోయి సేన నిర్భయముగా నున్నందున ఆ సేనను హతము చేసెను.

1 రాజులు 22:27; 1 రాజులు 22:28; న్యాయాధిపతులు 8:17;

## వచనము 12

జబహు సల్మున్నాయు పారిపోయినప్పుడు అతడు వారిని తరిమి మిద్యాను ఇద్దరు రాజులైన జెబహును సల్మున్నాను పట్టుకొని ఆ సేననంతను చెదరగొట్టెను.

న్యాయాధిపతులు 8:11; న్యాయాధిపతులు 7:12; న్యాయాధిపతులు 7:22; న్యాయాధిపతులు 20:2; న్యాయాధిపతులు 20:15; న్యాయాధిపతులు 20:17; న్యాయాధిపతులు 20:25; న్యాయాధిపతులు 20:35; న్యాయాధిపతులు 20:46; 2 రాజులు 3:26; 2 దినవృత్తాంతములు 13:17; 2 దినవృత్తాంతములు 28:6; 2 దినవృత్తాంతములు 28:8; యెషయా 37:36; ఆదికాండము 29:1; న్యాయాధిపతులు 6:3; న్యాయాధిపతులు 6:5; న్యాయాధిపతులు 6:33; యోబు 1:3; యెషయా 9:4; యెహెజ్కేలు 25:4;

## వచనము 13

యుద్ధము తీరిన తరువాత యోవాషు కుమారుడైన గిద్యోను

సంఖ్యాకాండము 32:35; సంఖ్యాకాండము 32:42; న్యాయాధిపతులు 18:27; 1 సమూయేలు 15:32; 1 సమూయేలు 30:16; 1 దెస్సలొనీకయులకు 5:3; న్యాయాధిపతులు 6:33; న్యాయాధిపతులు 8:10; 1 దినవృత్తాంతములు 2:23;

## వచనము 14

హెరెసు ఎగువనుండి తిరిగివచ్చి, సుక్కోతు వారిలో ఒక యౌవనుని పట్టుకొని విచారింపగా అతడు సుక్కోతు అధిపతులను పెద్దలలో డెబ్బది యేడుగురు మనుష్యులను పేరు పేరుగా వివరించి చెప్పెను.

యెహోషువ 10:16-18; యెహోషువ 10:22-25; యోబు 12:16-21; యోబు 34:19; కీర్తనలు 83:11; ఆమోసు 2:14; ప్రకటన 6:15; ప్రకటన 6:16; ప్రకటన 19:19-21;

## వచనము 15

అప్పుడతడు సుక్కోతు వారియొద్దకు వచ్చి జెబహు సల్మున్నా అనువారి చేతులు నీచేతికి చిక్కినవి గనుక నా అలసియున్న నీ సేనకు మేము ఆహారము ఇయ్యవలెను అని మీరు ఎవరి విషయము నన్ను దూషించితిరో ఆ జెబహును సల్మున్నాను చూడుడి అని చెప్పి

ఈ వచనమునకు రిఫరెన్స్ లు లేవు

## వచనము 16

ఆ ఊరి పెద్దలను పట్టుకొని నూర్చుకొయ్యలను బొమ్మజెముడును తీసికొని వాటివలన సుక్కోతువారికి బుద్ధి చెప్పెను.

న్యాయాధిపతులు 1:24; న్యాయాధిపతులు 1:25; 1 సమూయేలు 30:11-15; యెహోషువ 13:27;

## వచనము 17

మరియు నతడు పెనూయేలు గోపురమును పడగొట్టి ఆ ఊరివారిని చంపెను.

న్యాయాధిపతులు 8:6; న్యాయాధిపతులు 8:7; యెహోషువ 9:25; 1 సమూయేలు 30:21;

## వచనము 18

అతడు మీరు తాబోరులో చంపిన మనుష్యులు ఎట్టివారని జెబహును సల్మున్నాను అడుగగా వారు నీవంటివారే, వారందరును రాజకుమారులను పోలియుండిరనగా

న్యాయాధిపతులు 8:7; సామెతలు 10:13; సామెతలు 19:29; ఎజ్రా 2:6; మీకా 7:4; న్యాయాధిపతులు 8:7; ఆదికాండము 33:17; నిర్గమకాండము 3:20; 1 దినవృత్తాంతములు 20:3;

## వచనము 19

అతడు వారు నా తల్లి కుమారులు నా సహోదరులు; మీరు వారిని బ్రదుకనిచ్చినయెడల

న్యాయాధిపతులు 8:9; 1 రాజులు 12:25; ఆదికాండము 32:30; 1 దినవృత్తాంతములు 20:3;

## వచనము 20

యెహోవా జీవముతోడు, మిమ్మును చంపకుందునని చెప్పి తన పెద్ద కుమారుడైన యెతెరును చూచి నీవు లేచి వారిని చంపుమని చెప్పెను. అతడు చిన్నవాడు గనుక భయపడి కత్తిని దూయలేదు.

న్యాయాధిపతులు 4:6; కీర్తనలు 89:12; కీర్తనలు 12:2; యూదా 1:16; 1 సమూయేలు 10:3; 1 సమూయేలు 16:6; 2 రాజులు 1:7; యెషయా 3:3; యెహెజ్కేలు 23:15; దానియేలు 1:4; యాకోబు 1:24;

## వచనము 21

అప్పుడు జెబహు సల్మున్నాలు ప్రాయముకొలది నరునికి శక్తియున్నది గనుక నీవు లేచి మామీద పడుమని చెప్పగా గిద్యోను లేచి జెబహును సల్మున్నాను చంపి వారి ఒంటెల మెడల మీదనున్న చంద్రహారములను తీసికొనెను.

రూతు 3:13; 1 రాజులు 1:29;

## వచనము 22

అప్పుడు ఇశ్రాయేలీయులు గిద్యోనుతో నీవు మిద్యానీయుల చేతిలోనుండి మమ్మును రక్షించితివి గనుక నీవును నీ కుమారుడును నీ కుమారుని కుమారుడును మమ్మును ఏలవలెనని చెప్పిరి.

యెహోషువ 10:24; 1 సమూయేలు 15:33; కీర్తనలు 149:9; 2 సమూయేలు 1:15; 1 రాజులు 2:25;

## వచనము 23

అందుకు గిద్యోను నేను మిమ్మును ఏలను, నా కుమారుడును మిమ్మును ఏలరాదు, యెహోవా మిమ్మును ఏలునని చెప్పెను.

న్యాయాధిపతులు 9:54; 1 సమూయేలు 31:3; 1 సమూయేలు 31:5; ప్రకటన 9:6; కీర్తనలు 83:1; యెషయా 3:18; యెహోషువ 10:26; న్యాయాధిపతులు 6:5; న్యాయాధిపతులు 8:26; న్యాయాధిపతులు 15:12; 1 రాజులు 2:25; యిర్మియా 49:29;

## వచనము 24

మరియు గిద్యోను మీలో ప్రతివాడు తన దోపుడు సొమ్ములోనున్న పోగులను నాకియ్యవలెనని మనవి చేయుచున్నాననెను. వారు ఇష్మాయేలీయులు గనుక వారికి పోగులుండెను.

న్యాయాధిపతులు 9:8-15; 1 సమూయేలు 8:5; 1 సమూయేలు 12:12; యోహాను 6:15; ద్వితీయోపదేశకాండము 33:5; 1 సమూయేలు 8:1;

## వచనము 25

అందుకు వారు సంతోషముగా మేము వాటినిచ్చెదమని చెప్పి యొక బట్టను పరచి ప్రతివాడును తన దోపుడుసొమ్ములోనుండిన పోగులను దానిమీద వేసెను.

న్యాయాధిపతులు 2:18; న్యాయాధిపతులు 10:18; న్యాయాధిపతులు 11:9-11; లూకా 22:24-27; 2 కొరింథీయులకు 1:24; 1 పేతురు 5:3; 1 సమూయేలు 8:6; 1 సమూయేలు 8:7; 1 సమూయేలు 10:19; 1 సమూయేలు 12:12; యెషయా 33:22; యెషయా 63:19; న్యాయాధిపతులు 9:8; 1 సమూయేలు 8:1;

## వచనము 26

మిద్యాను రాజుల ఒంటి మీదనున్న చంద్రహారములు కర్ణభూషణములు ధూమ్ర వర్ణపు బట్టలు గాకను, ఒంటెల మెడలనున్న గొలుసులు గాకను, అతడు అడిగిన బంగారు పోగుల యెత్తు వెయ్యిన్ని ఏడువందల తులముల బంగారము. గిద్యోను దానితో ఒక ఏఫోదును చేయించుకొని తన పట్టణమైన ఒఫ్రాలో దాని ఉంచెను.

ఆదికాండము 24:22; ఆదికాండము 24:53; నిర్గమకాండము 12:35; నిర్గమకాండము 32:3; 1 పేతురు 3:3-5; ఆదికాండము 16:10; ఆదికాండము 16:11; ఆదికాండము 25:13; ఆదికాండము 37:25; ఆదికాండము 37:28; 1 సమూయేలు 25:11; 1 రాజులు 20:11; ఆదికాండము 35:4; నిర్గమకాండము 32:2; ద్వితీయోపదేశకాండము 7:25; 2 దినవృత్తాంతములు 20:25; యెహెజ్కేలు 16:11;

## వచనము 27

కావున ఇశ్రాయేలీయులందరు అక్కడికి పోయి దానిననుసరించి వ్యభిచారులైరి. అది గిద్యోనుకును అతని యింటివారికిని ఉరిగానుండెను.

ఈ వచనమునకు రిఫరెన్స్ లు లేవు

## వచనము 28

మిద్యానీయులు ఇశ్రాయేలీయుల యెదుట అణపబడి అటు తరువాత తమ తలలను ఎత్తికొనలేకపోయిరి. గిద్యోను దినములలో దేశము నలువది సంవత్సరములు నిమ్మళముగా నుండెను.

ఎస్తేరు 8:15; యిర్మియా 10:9; యెహెజ్కేలు 27:7; లూకా 16:19; యోహాను 19:2; యోహాను 19:5; ప్రకటన 17:4; ప్రకటన 18:12; ప్రకటన 18:16; న్యాయాధిపతులు 8:21; కీర్తనలు 73:6; యిర్మియా 49:29; దానియేలు 3:1;

## వచనము 29

తరువాత యోవాషు కుమారుడైన యెరుబ్బయలు తన యింట నివసించుటకు పోయెను.

న్యాయాధిపతులు 17:5; న్యాయాధిపతులు 18:14; న్యాయాధిపతులు 18:17; నిర్గమకాండము 28:6-12; 1 సమూయేలు 23:9; 1 సమూయేలు 23:10; యెషయా 8:20; న్యాయాధిపతులు 8:32; న్యాయాధిపతులు 6:11; న్యాయాధిపతులు 6:24; ద్వితీయోపదేశకాండము 12:5; నిర్గమకాండము 23:33; కీర్తనలు 73:27; కీర్తనలు 106:39; హోషేయ 2:2; హోషేయ 4:12-14; న్యాయాధిపతులు 8:33; ద్వితీయోపదేశకాండము 7:16; నిర్గమకాండము 34:12; 1 దినవృత్తాంతములు 5:25; దానియేలు 3:1; హోషేయ 3:4;

## వచనము 30

గిద్యోనుకు అనేక భార్యలున్నందున కడుపున కనిన డెబ్బదిమంది కుమారులు అతనికుండిరి.

కీర్తనలు 83:9-12; యెషయా 9:4; యెషయా 10:26; న్యాయాధిపతులు 3:11; న్యాయాధిపతులు 3:30; న్యాయాధిపతులు 5:31; యెహోషువ 14:15; న్యాయాధిపతులు 11:26;

## వచనము 31

షెకెములోనున్న అతని ఉపపత్నియు అతనికొక కుమారుని కనగా గిద్యోను వానికి అబీమెలెకను పేరు పెట్టెను.

న్యాయాధిపతులు 6:32; 1 సమూయేలు 12:11; నెహెమ్యా 5:14; నెహెమ్యా 5:15;

## వచనము 32

యోవాషు కుమారుడైన గిద్యోను మహా వృద్ధుడై చనిపోయి అబీయెజ్రీయుల ఒఫ్రాలోనున్న తన తండ్రియైన యోవాషు సమాధిలో పాతిపెట్టబడెను.

న్యాయాధిపతులు 9:2; న్యాయాధిపతులు 9:5; న్యాయాధిపతులు 10:4; న్యాయాధిపతులు 12:9; న్యాయాధిపతులు 12:14; ఆదికాండము 46:26; నిర్గమకాండము 1:5; 2 రాజులు 10:1; ఆదికాండము 2:24; ఆదికాండము 7:7; ద్వితీయోపదేశకాండము 17:17; 2 సమూయేలు 3:2-5; 2 సమూయేలు 5:13-16; 1 రాజులు 11:3; మలాకీ 2:15; మత్తయి 19:5-8; ఎఫెసీయులకు 5:31-33; 1 సమూయేలు 1:2; 2 దినవృత్తాంతములు 11:21; 2 దినవృత్తాంతములు 13:21;

## వచనము 33

గిద్యోను చనిపోయిన తరువాత ఇశ్రాయేలీయులు చుట్టునుండు తమ శత్రువుల చేతిలోనుండి తమ్మును విడిపించిన తమ దేవుడైన యెహోవాను జ్ఞాపకము చేసికొనక

న్యాయాధిపతులు 9:1-5; ఆదికాండము 16:15; ఆదికాండము 22:24; న్యాయాధిపతులు 9:18; ఆదికాండము 20:2; 1 రాజులు 11:3; 2 దినవృత్తాంతములు 13:21;

## వచనము 34

మరల బయలుల ననుసరించి వ్యభిచారులై బయల్బెరీతును తమకు దేవతగా చేసికొనిరి.

ఆదికాండము 15:15; ఆదికాండము 25:8; యెహోషువ 24:29; యెహోషువ 24:30; యోబు 5:26; యోబు 42:17; న్యాయాధిపతులు 8:27; న్యాయాధిపతులు 6:24;

## వచనము 35

మరియు వారు గిద్యోనను యెరుబ్బయలు ఇశ్రాయేలీయులకు చేసిన ఉపకారమంతయు మరచి అతని యింటివారికి ఉపకారము చేయకపోయిరి.

న్యాయాధిపతులు 2:7-10; న్యాయాధిపతులు 2:17; న్యాయాధిపతులు 2:19; యెహోషువ 24:31; 2 రాజులు 12:2; 2 దినవృత్తాంతములు 24:17; 2 దినవృత్తాంతములు 24:18; న్యాయాధిపతులు 8:27; న్యాయాధిపతులు 2:17; నిర్గమకాండము 34:15; నిర్గమకాండము 34:16; యిర్మీయా 3:9; న్యాయాధిపతులు 9:4; న్యాయాధిపతులు 9:46; 1 దినవృత్తాంతములు 5:25; 2 దినవృత్తాంతములు 17:3; యిర్మీయా 23:27;


BIBLE Nestam

*Disciples of JESUS*

# న్యాయాధిపతులు

# అధ్యాయము 9

# తెలుగు రిఫరెన్స్ బైబిలు




**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

## వచనము 1

యెరుబ్బయలు కుమారుడైన అబీమెలెకు షెకెములోనున్న తన తల్లి సహోదరుల యొద్దకు పోయి వారితోను తన తల్లి పితరుల కుటుంబికులందరితోను

కీర్తనలు 78:11; కీర్తనలు 78:42; కీర్తనలు 106:18; కీర్తనలు 106:21; ప్రసంగి 12:1; యిర్మియా 2:32; యిర్మియా 23:27;

## వచనము 2

మీరు దయచేసి షెకెము యజమానులందరు వినునట్లు వారితో మాటలాడి మీకేది మంచిది? యెరుబ్బయలు యొక్క కుమారులైన డెబ్బదిమంది మనుష్యులందరు మిమ్మును ఏలుట మంచిదా? ఒక్క మనుష్యుడు మిమ్మును ఏలుట మంచిదా? నేను మీ రక్తసంబంధినని జ్ఞాపకము చేసికొనుడి అని పలుకుడనెను.

న్యాయాధిపతులు 9:5; న్యాయాధిపతులు 9:16-19; ప్రసంగి 9:14; ప్రసంగి 9:15; ఆదికాండము 25:2; న్యాయాధిపతులు 9:18; 1 సమూయేలు 12:11; 1 రాజులు 12:16; 2 దినవృత్తాంతములు 10:16; హెబ్రీయులకు 11:32;

## వచనము 3

అతని తల్లి సహోదరులు అతనిగూర్చి షెకెము యజమానులు వినునట్లు ఆ మాటలన్నియు చెప్పగా వారు ఇతడు మన సహోదరుడనుకొని తమ హృదయము అబీమెలెకు తట్టు త్రిప్పుకొనిరి;

న్యాయాధిపతులు 8:31; ఆదికాండము 33:18; ఆదికాండము 34:2; 1 రాజులు 12:1; 2 సమూయేలు 15:6; 1 రాజులు 12:3; 1 రాజులు 12:20; కీర్తనలు 83:2-4; యిర్మియా 18:18; ఆదికాండము 12:6; యెహోషువ 17:7; యెహోషువ 21:21; యెహోషువ 24:1; 2 సమూయేలు 15:4; 1 రాజులు 12:25; 2 దినవృత్తాంతములు 10:1; యిర్మియా 41:5; దానియేలు 11:21;

## వచనము 4

అప్పుడు వారు బయల్బెరీతు గుడిలోనుండి డెబ్బది తులముల వెండి తెచ్చి అతనికియ్యగా వాటితో అబీమెలెకు అల్లరిజనమును కూలికి పెట్టుకొనెను, వారు అతని వశమున నుండిరి.

న్యాయాధిపతులు 8:30; ఆదికాండము 29:14; 2 సమూయేలు 19:13; 1 దినవృత్తాంతములు 11:1; ఎఫెసీయులకు 5:30; హెబ్రీయులకు 2:14; ఆదికాండము 2:23; ద్వితీయోపదేశకాండము 33:5; 2 సమూయేలు 5:1; 2 సమూయేలు 19:12; 1 రాజులు 1:5; యెషయా 58:7;

## వచనము 5

తరువాత అతడు ఒఫ్రాలోనున్న తన తండ్రి యింటికి పోయి యెరుబ్బయలు కుమారులును తన సహోదరులునైన ఆ డెబ్బదిమంది మనుష్యులను ఒక్క రాతిమీద చంపెను. యెరుబ్బయలు చిన్న కుమారుడైన యోతాము మాత్రమే దాగియుండి తప్పించుకొనెను.

కీర్తనలు 10:3; సామెతలు 1:11-14; ఆదికాండము 29:15; 2 సమూయేలు 15:13;

## వచనము 6

తరువాత షెకెము యజమానులందరును మిల్లో ఇంటివారందరును కూడివచ్చి షెకెములోనున్న మస్తకి వృక్షముక్రింద దండుపాళెమునొద్ద అబీమెలెకును రాజుగా నియమించిరి.

న్యాయాధిపతులు 9:46-49; న్యాయాధిపతులు 8:33; న్యాయాధిపతులు 11:3; 1 సమూయేలు 22:2; 2 దినవృత్తాంతములు 13:7; యోబు 30:8; సామెతలు 12:11; అపోస్తలుల కార్యములు 17:5; న్యాయాధిపతులు 9:27; 2 సమూయేలు 6:20; సామెతలు 28:19; దానియేలు 11:24; 2 కొరింథీయులకు 1:17;

## వచనము 7

అది యోతామునకు తెలియబడినప్పుడు అతడు పోయి గెరిజీము కొండకొప్పున నిలిచి యెలుగెత్తి పిలిచి వారితో ఇట్లనెను షెకెము యజమానులారా, మీరు నా మాట వినినయెడల దేవుడు మీ మాట వినును.

న్యాయాధిపతులు 6:24; 2 రాజులు 10:17; 2 రాజులు 11:1; 2 రాజులు 11:2; 2 దినవృత్తాంతములు 21:4; మత్తయి 2:16; మత్తయి 2:20; న్యాయాధిపతులు 8:30; న్యాయాధిపతులు 8:35; న్యాయాధిపతులు 9:18; 1 రాజులు 1:12; 1 రాజులు 11:3; 2 రాజులు 10:7; 1 దినవృత్తాంతములు 5:17; 2 దినవృత్తాంతములు 13:21; ప్రసంగి 10:8;

## వచనము 8

చెట్లు తమమీద రాజును ఒకనిని అభిషేకించు కొనవలెనను మనస్సుకలిగి బయలుదేరి

2 సమూయేలు 5:9; 2 రాజులు 12:20; యెహోషువ 24:26; 1 రాజులు 12:1; 1 రాజులు 12:20; 1 రాజులు 12:25; ఆదికాండము 35:4; న్యాయాధిపతులు 9:18; 1 రాజులు 9:15; 1 దినవృత్తాంతములు 11:8; 2 దినవృత్తాంతములు 32:5; యోహాను 4:20;

## వచనము 9

మమ్మును ఏలుమని ఒలీవచెట్టు నడుగగా ఒలీవచెట్టు దేవునిని మానవులను దేనివలన నరులు సన్మానించుదురో ఆ నా తైలము నియ్యకమాని చెట్లమీద రాజునైయుండి యిటు అటు ఊగుటకు నేను వచ్చెదనా? అని వాటితో అనెను.

ద్వితీయోపదేశకాండము 11:29; ద్వితీయోపదేశకాండము 27:12; యెహోషువ 8:33; యోహాను 4:20; కీర్తనలు 18:40; కీర్తనలు 18:41; కీర్తనలు 50:15-21; సామెతలు 1:28; సామెతలు 1:29; సామెతలు 21:13; సామెతలు 28:9; యెషయా 1:15; యెషయా 58:6-10; మత్తయి 18:26-34; యాకోబు 2:13; ఆదికాండము 4:23; ఆదికాండము 37:6; 1 సమూయేలు 26:13; 2 సమూయేలు 12:1; 1 రాజులు 20:39; 2 దినవృత్తాంతములు 13:4; 2 దినవృత్తాంతములు 15:2; యోబు 13:6; యోబు 21:2; సామెతలు 26:1; యెషయా 32:9; యెషయా 40:9; యాకోబు 2:5;

## వచనము 10

అప్పుడు చెట్లు నీవు వచ్చి మమ్మును ఏలుమని అంజూరపు చెట్టు నడుగగా

2 రాజులు 14:9; యెహెజ్కేలు 17:3-10; దానియేలు 4:10-18; న్యాయాధిపతులు 8:22; న్యాయాధిపతులు 8:23; 2 సమూయేలు 14:5; 2 దినవృత్తాంతములు 25:18; యెహెజ్కేలు 17:2; యెహెజ్కేలు 31:9; మత్తయి 13:3; రోమీయులకు 11:17; 1 కొరింథీయులకు 12:15;

## వచనము 11

అంజూరపు చెట్టు చెట్లమీద రాజునైయుండి యిటు అటు ఊగుటకు నా మాధుర్యమును నా మంచి ఫలములను నేనియ్యక మానుదునా? అని వాటితో అనెను.

నిర్గమకాండము 29:2; నిర్గమకాండము 29:7; నిర్గమకాండము 35:14; లేవీయకాండము 2:1; 1 రాజులు 19:15; 1 రాజులు 19:16; కీర్తనలు 89:20; కీర్తనలు 104:15; అపోస్తలుల కార్యములు 4:27; అపోస్తలుల కార్యములు 10:38; 1 యోహాను 2:20; యోబు 1:7; యోబు 2:2; నిర్గమకాండము 27:20; సంఖ్యాకాండము 15:4; సామెతలు 27:9; జెకర్యా 4:3; రోమీయులకు 11:17;

## వచనము 12

అటుతరువాత చెట్లు నీవు వచ్చి మమ్మును ఏలుమని ద్రాక్షావల్లి నడుగగా ద్రాక్షావల్లి

1 సమూయేలు 2:30;

## వచనము 13

దేవునిని మానవులను సంతోషపెట్టు నా ద్రాక్షారసమును నేనియ్యక మాని చెట్లమీద రాజునైయుండి యిటు అటు ఊగుటకు నేను వచ్చెదనా? అని వాటితో అనెను.

లూకా 13:6; లూకా 13:7;

## వచనము 14

అప్పుడు చెట్లన్నియు నీవు వచ్చి మమ్మును ఏలుమని ముండ్లపొదయొద్ద మనవిచేయగా

ఈ వచనమునకు రిఫరెన్స్ లు లేవు

## వచనము 15

ముండ్లపొద మీరు నిజముగా నన్ను మీమీద రాజుగా నియమించుకొన గోరినయెడల రండి నా నీడను ఆశ్రయించుడి; లేదా అగ్ని నాలోనుండి బయలుదేరి లెబానోను దేవదారు చెట్లను కాల్చివేయునని చెట్లతో చెప్పెను.

సంఖ్యాకాండము 15:5; సంఖ్యాకాండము 15:7; సంఖ్యాకాండము 15:10; కీర్తనలు 104:15; సామెతలు 31:6; ప్రసంగి 10:19; లూకా 22:18;

## వచనము 16

నా తండ్రి మీ నిమిత్తము తన ప్రాణమును నిర్లక్ష్యపెట్టి యుద్ధము చేసి మిద్యానీయుల చేతిలోనుండి మిమ్మును విడిపించెను.

2 రాజులు 14:9; న్యాయాధిపతులు 9:18; ప్రసంగి 10:6;

## వచనము 17

అయితే మీరు నా తండ్రి కుటుంబముమీదికి లేచి, యొక రాతిమీద అతని కుమారులైన డెబ్బదిమంది మనుష్యులను చంపి, అతని పనికత్తె కుమారుడైన అబీమెలెకు మీ సహోదరుడైనందున షెకెము వారిమీద అతనిని రాజుగా నియమించియున్నారు. యెరుబ్బయలు ఎడలను అతని యింటివారి యెడలను మీరు ఉపకారము చేయకయు

యెషయా 30:2; దానియేలు 4:12; హోషేయ 14:7; మత్తయి 13:32; న్యాయాధిపతులు 9:20; న్యాయాధిపతులు 9:49; సంఖ్యాకాండము 21:28; యెషయా 1:31; యెహెజ్కేలు 19:14; 2 రాజులు 14:9; కీర్తనలు 104:16; యెషయా 2:13; యెషయా 37:24; యెహెజ్కేలు 31:3; ఆదికాండము 19:8; న్యాయాధిపతులు 9:23; న్యాయాధిపతులు 9:44; న్యాయాధిపతులు 9:53; కీర్తనలు 91:1; ప్రసంగి 7:12; పరమగీతము 2:3; యెషయా 16:3; యెహెజ్కేలు 28:18;

## వచనము 18

అతడు చేసిన క్రియలకు మీరు ప్రతిక్రియ చేయకయు అబీమెలెకును రాజుగా నియమించుకొనిన విషయములో మీరు న్యాయముగాను యథార్థముగాను ప్రవర్తించినయెడల

న్యాయాధిపతులు 8:35; న్యాయాధిపతులు 9:23; యెషయా 8:6;

## వచనము 19

నేడు మీరు యెరుబ్బయలు ఎడలను అతని యింటివారియెడలను సత్యముగాను యథార్థముగాను ప్రవర్తించినయెడల, అబీమెలెకునందు సంతోషించుడి అతడు మీయందు సంతోషించునుగాక.

న్యాయాధిపతులు 7:1-25; న్యాయాధిపతులు 8:4-10; ఎస్తేరు 4:16; రోమీయులకు 5:8; రోమీయులకు 16:4; ప్రకటన 12:11; న్యాయాధిపతులు 12:3; 1 సమూయేలు 19:5; 1 దినవృత్తాంతములు 11:19;

## వచనము 20

లేనియెడల అబీమెలెకునుండి అగ్ని బయలుదేరి షెకెమువారిని మిల్లో యింటివారిని కాల్చివేయును గాక, షెకెమువారిలోనుండియు మిల్లో యింటినుండియు అగ్ని బయలుదేరి అబీమెలెకును దహించునుగాక అని చెప్పి

న్యాయాధిపతులు 9:5; న్యాయాధిపతులు 9:6; న్యాయాధిపతులు 8:35; కీర్తనలు 109:4; న్యాయాధిపతులు 9:6; న్యాయాధిపతులు 9:14; న్యాయాధిపతులు 8:31; 1 సమూయేలు 12:12; కీర్తనలు 12:8;

## వచనము 21

తన సహోదరుడైన అబీమెలెకునకు భయపడి యోతాము పారిపోయి బెయేరునకు వెళ్లి అక్కడ నివసించెను.

యెషయా 8:6; ఫిలిప్పీయులకు 3:3; యాకోబు 4:16; నిర్గమకాండము 21:8; లేవీయకాండము 5:4; ప్రసంగి 4:16; పరమగీతము 2:3; ఆమోసు 1:4; ఆమోసు 6:13;

## వచనము 22

అబీమెలెకు మూడు సంవత్సరములు ఇశ్రాయేలీయుల మీద ఏలికయై యుండెను.

న్యాయాధిపతులు 9:15; న్యాయాధిపతులు 9:23; న్యాయాధిపతులు 9:56; న్యాయాధిపతులు 9:57; న్యాయాధిపతులు 7:22; 2 దినవృత్తాంతములు 20:22; 2 దినవృత్తాంతములు 20:23; కీర్తనలు 21:9; కీర్తనలు 21:10; కీర్తనలు 28:4; కీర్తనలు 52:1-5; కీర్తనలు 120:3; కీర్తనలు 120:4; కీర్తనలు 140:10; సంఖ్యాకాండము 21:28; న్యాయాధిపతులు 9:44; న్యాయాధిపతులు 9:45; న్యాయాధిపతులు 9:49; న్యాయాధిపతులు 9:53; 2 సమూయేలు 5:9; 1 రాజులు 9:15; 2 రాజులు 2:24; 1 దినవృత్తాంతములు 11:8; కీర్తనలు 57:4; సామెతలు 26:1; ప్రసంగి 4:16; పరమగీతము 2:3; యిర్మియా 51:35; యెహెజ్కేలు 28:18; ఆమోసు 1:4; ఆమోసు 6:13;

## వచనము 23

అప్పుడు యెరుబ్బయలు డెబ్బదిమంది కుమారులకు చేయబడిన ద్రోహఫలము వారిని చంపిన అబీమెలెకను వారి సహోదరుని మీదికిని,

సంఖ్యాకాండము 21:16; యెహోషువ 19:8; 2 సమూయేలు 20:14;

## వచనము 24

అతడు తన సహోదరులను చంపునట్లు అతని చేతులను బలపరచిన షెకెము యజమానుల మీదికిని వచ్చునట్లును, వారు చేసిన ప్రాణహత్య వారిమీద వచ్చునట్లును, దేవుడు అబీమెలెకునకును షెకెము యజమానులకును వైరము కలుగుటకై వారి మీదికి దురాత్మను పంపెను. అప్పుడు షెకెము యజమానులు అబీమెలెకును వంచించిరి.

న్యాయాధిపతులు 11:26;

## వచనము 25

ఎట్లనగా షెకెము యజమానులు కొండ శిఖరములమీద అతనికొరకు మాటుగాండ్లను ఉంచి, ఆ మార్గమున తమకు సమీపించినవారి నందరిని దోచుకొనిరి; అది అబీమెలెకునకు తెలుపబడెను.

న్యాయాధిపతులు 9:15; న్యాయాధిపతులు 9:20; 1 సమూయేలు 16:14-16; 1 సమూయేలు 18:9; 1 సమూయేలు 18:10; 1 రాజులు 12:15; 1 రాజులు 22:22; 1 రాజులు 22:23; 2 దినవృత్తాంతములు 10:15; 2 దినవృత్తాంతములు 18:19-22; యెషయా 19:2; యెషయా 19:14; 2 దెస్సలోనీకయులకు 2:11; 2 దెస్సలోనీకయులకు 2:12; న్యాయాధిపతులు 9:16; యెషయా 33:1; మత్తయి 7:2; 2 సమూయేలు 19:43; 2 దినవృత్తాంతములు 18:21; మార్కు 3:24;

## వచనము 26

ఎబెదు కుమారుడైన గాలును అతని బంధువులును వచ్చి షెకెమునకు చేరగా షెకెము యజమానులు అతని ఆశ్రయించిరి.

1 సమూయేలు 15:33; 1 రాజులు 2:32; ఎస్తేరు 9:25; కీర్తనలు 7:16; మత్తయి 23:34-36; లేవీయకాండము 20:9; న్యాయాధిపతులు 9:56; 2 సమూయేలు 1:16; 2 సమూయేలు 3:29; 2 సమూయేలు 16:8; యిర్మీయా 51:35;

## వచనము 27

వారు పొలములలోనికి పోయి వారి ద్రాక్షపండ్లను ఏరుకొని వాటిని త్రొక్కి కృతజ్ఞతార్పణమును చెల్లించి తమ దేవతల మందిరములోనికి పోయి అన్నపానములు పుచ్చుకొనుచు అబీమెలెకును దూషింపగా

యెహోషువ 8:4; యెహోషువ 8:12; యెహోషువ 8:13; సామెతలు 1:11; సామెతలు 1:12;

## వచనము 28

ఎబెదు కుమారుడైన గాలు ఇట్లనెను అబీమెలెకు ఏపాటివాడు? షెకెము ఏపాటివాడు? మనము అతనికెందుకు దాసులము కావలెను? అతడు యెరుబ్బయలు కుమారుడు కాడా? జెబులు అతని ఉద్యోగి కాడా? షెకెము తండ్రియైన హమోరువారికి దాసులమగుదము గాని మనము అతనికెందుకు దాసులము కావలెను?

ఆదికాండము 13:8; ఆదికాండము 19:7;

## వచనము 29

ఈ జనము నాచేతిలో ఉండినయెడల ఆహా నేను అబీమెలెకును తొలగింతును గదా అనెను. తరువాత అతడు అబీమెలెకుతో నీ సేనను ఎక్కువ చేసి బయలుదేరి రమ్మనెను.

యెషయా 16:9; యెషయా 16:10; యెషయా 24:7-9; యిర్మీయా 25:30; ఆమోసు 6:3-6; న్యాయాధిపతులు 9:4; న్యాయాధిపతులు 16:23; నిర్గమకాండము 32:6; నిర్గమకాండము 32:19; దానియేలు 5:1-4; దానియేలు 5:23; యెషయా 22:12-14; లూకా 12:19; లూకా 12:20; లూకా 17:26-29; లేవీయకాండము 24:11; 1 సమూయేలు 17:43; కీర్తనలు 109:17; న్యాయాధిపతులు 9:46; న్యాయాధిపతులు 16:25; న్యాయాధిపతులు 19:6; కీర్తనలు 4:7; కీర్తనలు 10:5; సామెతలు 11:12; హోషేయ 2:8; హోషేయ 3:1; హోషేయ 7:14; ఆమోసు 2:8; ఆమోసు 6:13; 1 కొరింథీయులకు 8:10; యాకోబు 3:9;

## వచనము 30

ఆ పట్టణ ప్రధానియైన జెబులు ఎబెదు కుమారుడైన గాలు మాటలను వినినప్పుడు అతని కోపాగ్ని మండెను.

1 సమూయేలు 25:10; 2 సమూయేలు 20:1; 1 రాజులు 12:16; ఆదికాండము 34:2; ఆదికాండము 34:6; న్యాయాధిపతులు 9:38; న్యాయాధిపతులు 9:41; కీర్తనలు 78:9;

## వచనము 31

అప్పుడతడు అబీమెలెకు నొద్దకు రహస్యముగా దూతలను పంపి ఇదిగో ఎబెదు కుమారుడైన గాలును అతని బంధువులును షెకెముకు వచ్చియున్నారు, వారు నీమీదికి ఈ పట్టణమును రేపుచున్నారు.

2 సమూయేలు 15:4; 1 రాజులు 20:11; కీర్తనలు 10:3; రోమీయులకు 1:30; రోమీయులకు 1:31; 2 సమూయేలు 2:14-17; 2 రాజులు 14:8; 2 రాజులు 18:23; యెషయా 36:8; యెషయా 36:9; న్యాయాధిపతులు 9:38; 1 సమూయేలు 21:3; సామెతలు 20:18;

## వచనము 32

కావున రాత్రి నీవును నీతోనున్న జనులును లేచి పొలములో మాటుగా నుండుడి,

న్యాయాధిపతులు 9:41;

## వచనము 33

ప్రొద్దున సూర్యుడు ఉదయింపగానే నీవు త్వరగా లేచి పట్టణముమీద పడవలెను. అప్పుడు అతడును అతనితోనున్న జనులును నీయొద్దకు బయలుదేరి వచ్చుచుండగా నీవు సమయము చూచి వారియెడల ప్రవర్తింపవచ్చునని వర్తమానము చేసెను.

ఈ వచనమునకు రిఫరెన్స్ లు లేవు

## వచనము 34

అబీమెలెకును అతనితోనున్న జనులందరును రాత్రివేళ లేచి నాలుగు గుంపులై షెకెముమీద పడుటకు పొంచియుండిరి.

యోబు 24:14-17; కీర్తనలు 36:4; సామెతలు 1:11-16; సామెతలు 4:16; రోమీయులకు 3:15; నెహెమ్యా 2:12;

## వచనము 35

ఎబెదు కుమారుడైన గాలు బయలుదేరి పట్టణపు గవిని దగ్గర నిలిచినప్పుడు అబీమెలెకును అతనితోనున్న జనులును పొంచియుండుట చాలించి లేచిరి.

లేవీయకాండము 25:26; 1 సమూయేలు 10:7; 1 సమూయేలు 25:8; ప్రసంగి 9:10; మత్తయి 26:40;

## వచనము 36

గాలు ఆ జనులను చూచి జెబులుతో ఇదిగో జనులు కొండశిఖరముల మీదనుండి దిగివచ్చుచున్నారనగా, జెబులు కొండల చాయలు మనుష్యులను పోలి నీకు కనబడుచున్నవని అతనితో చెప్పెను.

2 రాజులు 5:2;

## వచనము 37

గాలు చూడుము, దేశపు ఎత్తయిన స్థలమునుండి జనులు దిగివచ్చుచున్నారు; ఒక దండు శకునగాండ్ల మస్తకివృక్షపు త్రోవను వచ్చుచున్నదనెను.

న్యాయాధిపతులు 9:44;

## వచనము 38

జెబులు అతనితో ఆహాహా మనము అతని సేవింపవలసినందుకు అబీమెలెకు ఎవడనిన నీమాట యేమాయెను? ఇది నీవు తృణీకరించిన జనము కాదా? పోయి వారితో యుద్ధము చేయుడనగా

యెహెజ్కేలు 7:7; మార్కు 8:24;

## వచనము 39

గాలు షెకెము యజమానుల ముందర బయలుదేరి అబీమెలెకుతో యుద్ధము చేసెను.

ద్వితీయోపదేశకాండము 18:14; యెహెజ్కేలు 38:12;

## వచనము 40

అబీమెలెకు అతని తరుమగా అతడు అతని యెదుట నిలువలేక పారిపోయెను. అనేకులు గాయపడి పట్టణపు గవిని ప్రవేశించు చోట పడిరి.

న్యాయాధిపతులు 9:28; న్యాయాధిపతులు 9:29; 2 సమూయేలు 2:26; 2 సమూయేలు 2:27; 2 రాజులు 14:8-14; యిర్మియా 2:28; కీర్తనలు 10:5; కీర్తనలు 78:9; సామెతలు 11:12; యెషయా 19:12; యెహెజ్కేలు 13:12;

## వచనము 41

అప్పుడు అబీమెలెకు అరూమాలో దిగెను, గాలును అతని బంధువులును షెకెములో నివసింపకుండ జెబులు వారిని తోలివేసెను.

ఈ వచనమునకు రిఫరెన్స్ లు లేవు

## వచనము 42

మరునాడు జనులు పొలములలోనికి బయలువెళ్లిరి.

1 రాజులు 20:18-21; 1 రాజులు 20:30;

## వచనము 43

అది అబీమెలెకునకు తెలియబడగా అతడు తన జనులను తీసికొని మూడు తెగలుగా చేయగా వారు ఆ పొలములో మాటుగా ఉండిరి; అప్పుడతడు చూడగా జనులు పట్టణమునుండి బయలుదేరి వచ్చుచుండిరి గనుక అతడు వారిమీద పడి వారిని హతముచేసెను.

న్యాయాధిపతులు 9:28; న్యాయాధిపతులు 9:30;

## వచనము 44

అబీమెలెకును అతనితోనున్న తెగలును ఇంకసాగి పట్టణపు గవిని ప్రదేశమునొద్ద నిలువగా రెండు తెగలు పరుగెత్తి పొలములలోనున్న వారందరి మీదపడి వారిని హతము చేసిరి.

ఈ వచనమునకు రిఫరెన్స్ లు లేవు

## వచనము 45

ఆ దినమంతయు అబీమెలెకు ఆ పట్టణస్థులతో యుద్ధముచేసి పట్టణమును చుట్టుకొని అందులోనున్న జనులను చంపి పట్టణమును పడగొట్టి దాని స్థలమున ఉప్పు జల్లెను.

1 సమూయేలు 11:11; 2 సమూయేలు 18:2;

## వచనము 46

షెకెము గోపుర యజమానులందరు ఆ వార్త విని ఏల్ బెరీతు గుడియొక్క కోటలోనికి చొరబడిరి.

న్యాయాధిపతులు 9:15; న్యాయాధిపతులు 9:20; గలతీయులకు 5:15; న్యాయాధిపతులు 9:35;

## వచనము 47

షెకెము గోపుర యజమానులందరు కూడియున్న సంగతి అబీ మెలెకునకు తెలుపబడినప్పుడు

న్యాయాధిపతులు 9:20; ద్వితీయోపదేశకాండము 29:23; 1 రాజులు 12:25; 2 రాజులు 3:25; కీర్తనలు 107:34; యెహెజ్కేలు 47:11; జెఫన్యా 2:9; యాకోబు 2:13; న్యాయాధిపతులు 9:56; న్యాయాధిపతులు 9:57; 1 రాజులు 16:17; 2 రాజులు 2:20; యిర్మియా 17:6;

## వచనము 48

అబీమెలెకును అతనితో నున్న జనులందరును సల్మోను కొండనెక్కి అబీమెలెకు గొడ్డలిని చేత పట్టుకొని చెట్లనుండి పెద్ద కొమ్మను నరికి యెత్తి భుజముమీద పెట్టుకొని నేను దేనిచేయుట మీరు చూచితిరో మీరును నేను చేసినట్టుగా దానిని త్వరగా చేయుడని తనతోనున్న జనులతో చెప్పెను.

న్యాయాధిపతులు 9:4; న్యాయాధిపతులు 9:27; న్యాయాధిపతులు 8:33; 1 రాజులు 8:26; 2 రాజులు 1:2-4; కీర్తనలు 115:8; యెషయా 28:15-18; యెషయా 37:38; యెహోషువ 10:18; 2 రాజులు 9:13;

## వచనము 49

అప్పుడు ఆ జనులందరిలో ప్రతివాడును ఒక్కొక కొమ్మను నరికి అబీమెలెకును వెంబడించి ఆ కోట దగ్గర వాటిని పెట్టి వాటివలన ఆ కోటను అగ్నిచేత కాల్చిరి. అప్పుడు షెకెము గోపుర యజమానులు, అనగా స్త్రీ పురుషులు ఇంచుమించు వెయ్యిమంది చచ్చిరి.

ఈ వచనమునకు రిఫరెన్స్ లు లేవు

## వచనము 50

తరువాత అబీమెలెకు తేబేసుకు పోయి తేబేసునొద్ద దిగి దాని పట్టుకొనెను.

కీర్తనలు 68:14; న్యాయాధిపతులు 7:17; న్యాయాధిపతులు 7:18; సామెతలు 1:11; సామెతలు 1:12; న్యాయాధిపతులు 9:52; నెహెమ్యా 4:23; నెహెమ్యా 8:15;

## వచనము 51

ఆ పట్టణము నడుమ ఒక బలమైన గోపురముండగా స్త్రీ పురుషులును పట్టణపు యజమానులును అక్కడికి పారిపోయి తలుపులు వేసికొని గోపుర శిఖరము మీదికెక్కిరి.

న్యాయాధిపతులు 9:15; న్యాయాధిపతులు 9:20; గలతీయులకు 5:15; యాకోబు 3:16; న్యాయాధిపతులు 9:52; నెహెమ్యా 8:15;

## వచనము 52

అబీమెలెకు ఆ గోపురము నొద్దకు వచ్చి దానిమీద పడి యుద్ధము చేసి అగ్నిచేత దాని కాల్చుటకు గోపురద్వారమునొద్దకు రాగా

1 రాజులు 16:17;

## వచనము 53

ఒక స్త్రీ అబీమెలెకు తలమీద తిరుగటి మీది రాతిని పడవేసినందున అతని కపాలము పగిలెను.

న్యాయాధిపతులు 16:27; 2 రాజులు 9:13;

## వచనము 54

అప్పుడతడు తన ఆయుధములను మోయు బంటును త్వరగా పిలిచి ఒక స్త్రీ అతని చంపెనని నన్నుగూర్చి యెవరును అనుకొనకుండునట్లు నీ కత్తి దూసి నన్ను చంపుమని చెప్పగా ఆ బంటు అతని పొడువగా అతడు చచ్చెను.

న్యాయాధిపతులు 9:48; న్యాయాధిపతులు 9:49; 2 రాజులు 14:10; 2 రాజులు 15:16;

## వచనము 55

అబీమెలెకు చనిపోయెనని ఇశ్రాయేలీయులు తెలిసికొనినప్పుడు ఎవరిచోటికి వారు పోయిరి.

న్యాయాధిపతులు 9:15; న్యాయాధిపతులు 9:20; 2 సమూయేలు 11:21; 2 సమూయేలు 20:21; యోబు 31:3; యిర్మీయా 49:20; యిర్మీయా 50:45; ప్రసంగి 10:8;

## వచనము 56

అట్లు అబీమెలెకు తన డెబ్బదిమంది సహోదరులను చంపుటవలన తన తండ్రికి చేసిన ద్రోహమును దేవుడు మరల అతనిమీదికి రప్పించెను.

1 సమూయేలు 31:4; 1 సమూయేలు 31:5; న్యాయాధిపతులు 4:9; న్యాయాధిపతులు 8:21; 2 సమూయేలు 1:7; 2 సమూయేలు 1:10; 1 రాజులు 16:18; 1 దినవృత్తాంతములు 10:4; యిర్మీయా 38:19; మత్తయి 27:5; అపోస్తలుల కార్యములు 16:27;

## వచనము 57

షెకెమువారు చేసిన ద్రోహమంతటిని దేవుడు వారి తలలమీదికి మరల రాజేసెను; యెరుబ్బయలు కుమారుడైన యోతాము శాపము వారిమీదికి వచ్చెను.

2 సమూయేలు 18:16; 2 సమూయేలు 20:21; 2 సమూయేలు 20:22; 1 రాజులు 22:35; 1 రాజులు 22:36; సామెతలు 22:10;


BIBLE Nestam

*Disciples of JESUS*

# న్యాయాధిపతులు

## అధ్యాయము 10

## తెలుగు రిఫరెన్స్ బైబిలు



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

## వచనము 1

అబీమెలెకునకు తరువాత ఇశ్శాఖారు గోత్రికుడైన దోదో మనుమడును పువ్వా కుమారుడునైన తోలా న్యాయాధిపతిగా నియమింపబడెను. అతడు ఎఫ్రాయిమీయుల మన్యమందలి షామీరులో నివసించినవాడు.

న్యాయాధిపతులు 9:45; న్యాయాధిపతులు 9:24; యోబు 31:3; కీర్తనలు 9:12; కీర్తనలు 11:6; కీర్తనలు 58:10; కీర్తనలు 58:11; కీర్తనలు 94:23; సామెతలు 5:22; మత్తయి 7:2; అపోస్తలుల కార్యములు 28:4; గలతీయులకు 6:7; ప్రకటన 19:20; ప్రకటన 19:21; న్యాయాధిపతులు 9:20; 1 సమూయేలు 12:12; 2 సమూయేలు 3:29; 2 సమూయేలు 16:8; 1 రాజులు 16:17; 2 దినవృత్తాంతములు 21:4; 2 దినవృత్తాంతములు 21:13; సామెతలు 26:1; యిర్మియా 51:35;

## వచనము 2

అతడు ఇరువదిమూడు సంవత్సరములు ఇశ్రాయేలీయులకు న్యాయాధిపతియై ఉండి చనిపోయి షామీరులో పాతిపెట్టబడెను.

న్యాయాధిపతులు 9:20; న్యాయాధిపతులు 9:45; యెహోషువ 6:26; 1 రాజులు 16:34; 1 సమూయేలు 12:12; 2 సమూయేలు 3:29; 2 సమూయేలు 16:8; 1 రాజులు 2:32; 1 రాజులు 16:17; 2 రాజులు 2:24; 2 దినవృత్తాంతములు 21:4; 2 దినవృత్తాంతములు 21:13; సామెతలు 26:1; యిర్మియా 51:35; ఆమోసు 1:4;

## వచనము 3

అతని తరువాత గిలాదు దేశస్థుడైన యాయీరు నియమింపబడినవాడై యిరువదిరెండు సంవత్సరములు ఇశ్రాయేలీయులకు న్యాయాధిపతిగా ఉండెను.

న్యాయాధిపతులు 2:16; న్యాయాధిపతులు 3:9; యెహోషువ 15:48; ఆదికాండము 49:14; ఆదికాండము 49:19; న్యాయాధిపతులు 17:1;

## వచనము 4

అతనికి ముప్పదిమంది కుమారులుండిరి, వారు ముప్పది గాడిదపిల్లల నెక్కి తిరుగువారు, ముప్పది ఊరులు వారికుండెను, నేటివరకు వాటికి యాయీరు గ్రామములని పేరు.

న్యాయాధిపతులు 11:26;

వచనము 5

అవి గిలాదు దేశములో నున్నవి. యాయీరు చనిపోయి కామోనులో పాతిపెట్టబడెను.

ఆదికాండము 31:48; సంఖ్యాకాండము 32:29; న్యాయాధిపతులు 11:26;

వచనము 6

ఇశ్రాయేలీయులు యెహోవా సన్నిధిని మరల దుష్ ప్రవర్తనులైరి. వారు యెహోవాను విసర్జించి ఆయన సేవ మానివేసి, బయలులు అష్తారోతులు అను సిరియనుల దేవతలను సీదోనీయుల దేవతలను మోయాబీయుల దేవతలను అమ్మోనీయుల దేవతలను ఫిలిష్తీయుల దేవతలను పూజించుచువచ్చిరి.

న్యాయాధిపతులు 5:10; న్యాయాధిపతులు 12:14; సంఖ్యాకాండము 32:41; ద్వితీయోపదేశకాండము 3:14; న్యాయాధిపతులు 8:30; న్యాయాధిపతులు 12:9; 1 సమూయేలు 7:16; 1 సమూయేలు 8:1; 1 సమూయేలు 9:3; 2 సమూయేలు 16:2; 2 సమూయేలు 20:26; 1 రాజులు 13:13; 2 రాజులు 10:1; 2 దినవృత్తాంతములు 13:21;

వచనము 7

యెహోవా కోపాగ్ని ఇశ్రాయేలీయులమీద మండగా ఆయన ఫిలిష్తీయుల చేతికిని అమ్మోనీయుల చేతికిని వారినప్పగించెను గనుక

న్యాయాధిపతులు 10:8; 2 సమూయేలు 20:26;

వచనము 8

వారు ఆ సంవత్సరము మొదలుకొని ఇశ్రాయేలీయులను, అనగా యొర్దాను అవతలనున్న గిలాదునందలి అమోరీయుల దేశములో కాపురమున్న ఇశ్రాయేలీయులను పదునెనిమిది సంవత్సరములు చితుకగొట్టి అణచివేసిరి.

న్యాయాధిపతులు 4:1; న్యాయాధిపతులు 6:1; న్యాయాధిపతులు 13:1; న్యాయాధిపతులు 2:11-14; న్యాయాధిపతులు 3:7; 2 దినవృత్తాంతములు 28:23; కీర్తనలు 106:36; 1 రాజులు 11:5; 1 రాజులు 11:7; 1 రాజులు 11:33; 1 రాజులు 16:31; 2 రాజులు 17:16; 2 రాజులు 17:29-31; 2 రాజులు 23:13; న్యాయాధిపతులు 16:23; 1 సమూయేలు 5:2; 2 రాజులు 1:2; 2 రాజులు 1:3; యిర్మియా 2:13; యెహెజ్కేలు 16:25; యెహెజ్కేలు 16:26; ఆదికాండము 19:38; ద్వితీయోపదేశకాండము 7:4; ద్వితీయోపదేశకాండము 13:6; ద్వితీయోపదేశకాండము 31:16; యెహోషువ 23:15; న్యాయాధిపతులు 2:13; 1 సమూయేలు 7:3; 2 రాజులు 22:17; నెహెమ్యా 9:26; కీర్తనలు 78:58; యిర్మియా 23:27; యిర్మియా 32:23; యెహెజ్కేలు 16:15; యెహెజ్కేలు 16:28; యెహెజ్కేలు 27:16; హోషేయ 2:13; హోషేయ 11:2; ఆమోసు 2:4; అపొస్తలుల కార్యములు 21:3;

## వచనము 9

మరియు అమ్మోనీయులు యూదా దేశస్థులతోను బెన్యామీనీయులతోను ఎఫ్రాయిమీయులతోను యుద్ధము చేయుటకు యొర్దానును దాటిరి గనుక ఇశ్రాయేలీయులకు మిక్కిలి శ్రమ కలిగెను

న్యాయాధిపతులు 2:14; ద్వితీయోపదేశకాండము 29:20-28; ద్వితీయోపదేశకాండము 31:16-18; ద్వితీయోపదేశకాండము 32:16-22; యెహోషువ 23:15; యెహోషువ 23:16; కీర్తనలు 74:1; నహూము 1:2; నహూము 1:6; న్యాయాధిపతులు 4:2; 1 సమూయేలు 12:9; 1 సమూయేలు 12:10; కీర్తనలు 44:12; యెషయా 50:1; నిర్గమకాండము 22:3; ద్వితీయోపదేశకాండము 7:4; ద్వితీయోపదేశకాండము 28:43; న్యాయాధిపతులు 2:20; న్యాయాధిపతులు 3:3; న్యాయాధిపతులు 3:31; 1 సమూయేలు 4:9; 1 సమూయేలు 11:1; 2 సమూయేలు 10:1; 2 రాజులు 13:3; 2 రాజులు 22:17; నెహెమ్యా 4:7; కీర్తనలు 78:34; కీర్తనలు 106:41; ప్రసంగి 4:1; యెషయా 42:24; యిర్మియా 49:1; ఆమోసు 1:13;

## వచనము 10

అప్పుడు ఇశ్రాయేలీయులు మేము నీ సన్నిధిని పాపము చేసియున్నాము, మా దేవుని విడిచి బయలులను పూజించియున్నామని యెహోవాకు మొఱ్ఱపెట్టగా

న్యాయాధిపతులు 10:5; యెషయా 30:13; 1 దెస్సలోనీకయులకు 5:3; సంఖ్యాకాండము 10:9; ద్వితీయోపదేశకాండము 28:29; న్యాయాధిపతులు 11:26; కీర్తనలు 129:1; ప్రసంగి 4:1; యిర్మీయా 2:27; యిర్మీయా 49:1; విలాపవాక్యములు 1:15; యెహెజ్కేలు 47:18;

## వచనము 11

యెహోవా ఐగుప్తీయుల వశములోనుండియు అమోరీయుల వశములోనుండియు అమ్మోనీయుల వశములోనుండియు ఫిలిష్తీయుల వశములోనుండియు మాత్రము గాక

న్యాయాధిపతులు 3:12; న్యాయాధిపతులు 3:13; న్యాయాధిపతులు 6:3-5; 2 దినవృత్తాంతములు 14:9; 2 దినవృత్తాంతములు 20:1; 2 దినవృత్తాంతములు 20:2; ద్వితీయోపదేశకాండము 28:65; 1 సమూయేలు 28:15; 2 దినవృత్తాంతములు 15:5; న్యాయాధిపతులు 2:15; న్యాయాధిపతులు 11:5; 1 సమూయేలు 13:6; 2 దినవృత్తాంతములు 12:5; యెషయా 26:16;

## వచనము 12

సీదోనీయులును అమాలేకీయులును మాయోనీయులును మిమ్మును బాధపరచినప్పుడు వారి వశములోనుండియు నేను మిమ్మును రక్షించితిని గదా

న్యాయాధిపతులు 3:9; 1 సమూయేలు 12:10; కీర్తనలు 106:43; కీర్తనలు 106:44; కీర్తనలు 107:13; కీర్తనలు 107:19; కీర్తనలు 107:28; న్యాయాధిపతులు 2:11; 1 సమూయేలు 7:6; 2 రాజులు 13:4; 2 రాజులు 22:17; 2 దినవృత్తాంతములు 15:4; కీర్తనలు 22:5; యెషయా 1:4; యెషయా 26:16; యెషయా 27:8; హోషేయ 5:15;

## వచనము 13

అయితే మీరు నన్ను విసర్జించి అన్యదేవతలను పూజించితిరి గనుక నేను ఇకను మిమ్మును రక్షింపను.

న్యాయాధిపతులు 2:1-3; నిర్గమకాండము 14:30; 1 సమూయేలు 12:8; నెహెమ్యా 9:9-11; కీర్తనలు 78:51-53; కీర్తనలు 106:8-11; హెబ్రీయులకు 11:29; సంఖ్యాకాండము 21:21-25;

సంఖ్యాకాండము 21:35; కీర్తనలు 135:10; కీర్తనలు 135:11; న్యాయాధిపతులు 3:11-15; న్యాయాధిపతులు 3:31; నిర్గమకాండము 2:23; 2 రాజులు 17:13; 1 దినవృత్తాంతములు 10:14;

## వచనము 14

పోయి మీరు కోరుకొనిన దేవతలకు మొఱ్ఱపెట్టుకొనుడి; మీ శ్రమకాలమున అవి మిమ్మును రక్షించునేమో అని ఇశ్రాయేలీయులతో సెలవిచ్చెను.

న్యాయాధిపతులు 5:19-31; న్యాయాధిపతులు 6:3; యెహోషువ 15:55; 1 సమూయేలు 23:24; 1 సమూయేలు 23:25; 1 సమూయేలు 25:2; 2 దినవృత్తాంతములు 26:6; 2 దినవృత్తాంతములు 26:7; కీర్తనలు 106:42; కీర్తనలు 106:43; నిర్గమకాండము 2:23; సంఖ్యాకాండము 10:9; న్యాయాధిపతులు 3:3; 1 రాజులు 16:31; 1 దినవృత్తాంతములు 4:41; యెషయా 46:7;

## వచనము 15

అప్పుడు ఇశ్రాయేలీయులు మేము పాపము చేసియున్నాము, నీ దృష్టికి ఏది అనుకూలమో దాని చొప్పున మాకు చేయుము; దయచేసి నేడు మమ్మును రక్షింపుమని చెప్పి

న్యాయాధిపతులు 2:12; ద్వితీయోపదేశకాండము 32:15; 1 దినవృత్తాంతములు 28:9; యిర్మియా 2:13; యోనా 2:8; ద్వితీయోపదేశకాండము 31:16; నెహెమ్యా 9:26; యిర్మియా 16:11; యిర్మియా 18:17; యెహెజ్కేలు 8:18; హెబ్రీయులకు 8:9;

## వచనము 16

యెహోవాను సేవింపవలెనని తమ మధ్యనుండి అన్యదేవతలను తొలగింపగా, ఆయన ఆత్మ ఇశ్రాయేలీయులకు కలిగిన దురవస్థను చూచి సహింపలేకపోయెను.

ద్వితీయోపదేశకాండము 32:26-28; ద్వితీయోపదేశకాండము 32:37; ద్వితీయోపదేశకాండము 32:38; 1 రాజులు 18:27; 1 రాజులు 18:28; 2 రాజులు 3:13; సామెతలు 1:25-27; యెషయా 10:3; యిర్మియా 2:28; ఆదికాండము 11:6; 1 రాజులు 22:15; నెహెమ్యా 9:26; సామెతలు 1:26; యెషయా 44:9; యెషయా 57:13; యెషయా 66:3; యిర్మియా 11:12;

యిర్మీయా 16:11; యిర్మీయా 18:17; యెహెజ్కేలు 8:18; యెహెజ్కేలు 13:12; యెహెజ్కేలు 20:39; మార్కు 14:41; హెబ్రీయులకు 8:9;

## వచనము 17

అప్పుడు అమ్మోనీయులు కూడుకొని గిలాదులో దిగియుండిరి. ఇశ్రాయేలీయులును కూడుకొని మిస్పాలో దిగియుండిరి.

2 సమూయేలు 12:13; 2 సమూయేలు 24:10; యోబు 33:27; సామెతలు 28:13; 1 యోహాను 1:8-10; యెహోషువ 9:25; 1 సమూయేలు 3:18; 2 సమూయేలు 10:12; 2 సమూయేలు 15:26; యోనా 2:4; యోనా 3:9; 2 సమూయేలు 24:14; యోబు 34:31; యోబు 34:32; ద్వితీయోపదేశకాండము 32:36; యెహోషువ 24:23; 1 సమూయేలు 7:4; 1 సమూయేలు 12:10; 1 రాజులు 8:48; 2 రాజులు 13:4; 1 దినవృత్తాంతములు 19:13; 2 దినవృత్తాంతములు 12:7; నెహెమ్యా 9:27; కీర్తనలు 119:146; యెషయా 17:7; యిర్మీయా 18:8; అపోస్తలుల కార్యములు 7:34;

## వచనము 18

కాబట్టి జనులు, అనగా గిలాదు పెద్దలు అమ్మోనీయులతో యుద్ధముచేయ బూనుకొనువాడెవడో వాడు గిలాదు నివాసులకందరికిని ప్రధానుడగునని యొకనితో నొకడు చెప్పుకొనిరి.

2 దినవృత్తాంతములు 7:14; 2 దినవృత్తాంతములు 15:8; 2 దినవృత్తాంతములు 33:15; యిర్మీయా 18:7; యిర్మీయా 18:8; యెహెజ్కేలు 18:30-32; హోషేయ 14:1-3; హోషేయ 14:8; ఆదికాండము 6:6; కీర్తనలు 106:44; కీర్తనలు 106:45; యెషయా 63:9; యిర్మీయా 31:20; హోషేయ 11:8; లూకా 15:20; లూకా 19:41; యోహాను 11:34; ఎఫెసీయులకు 4:32; హెబ్రీయులకు 3:10; హెబ్రీయులకు 4:15; ఆదికాండము 35:2; ద్వితీయోపదేశకాండము 32:36; యెహోషువ 24:23; న్యాయాధిపతులు 2:18; న్యాయాధిపతులు 4:3; 1 సమూయేలు 7:4; 1 సమూయేలు 12:10; 1 రాజులు 8:48; 2 రాజులు 13:4; 2 రాజులు 13:23; 2 రాజులు 14:26; 1 దినవృత్తాంతములు 21:15; 2 దినవృత్తాంతములు 12:7; 2 దినవృత్తాంతములు

36:15; నెహెమ్యా 9:27; యోబు 24:12; కీర్తనలు 9:12; కీర్తనలు 12:5; కీర్తనలు 102:1; కీర్తనలు 107:12; కీర్తనలు 119:146; కీర్తనలు 135:14; యెషయా 17:7; యిర్మీయా 4:1; విలాపవాక్యములు 3:32; హోషేయ 3:1; యోవేలు 2:18; ఆమోసు 7:6; మత్తయి 18:27; మత్తయి 28:10; మార్కు 3:5; లూకా 7:13; అపోస్తలుల కార్యములు 7:34; ఎఫెసీయులకు 4:30;


BIBLE Nestam

*Disciples of JESUS*

# న్యాయాధిపతులు

# అధ్యాయము 11

# తెలుగు రిఫరెన్స్ బైబిలు




**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

## వచనము 1

గిలాదువాడైన యెఫ్తా పరాక్రమముగల బలాఢ్యుడు. అతడు వేశ్య కుమారుడు; గిలాదు యెఫ్తాను కనెను.

న్యాయాధిపతులు 11:11; న్యాయాధిపతులు 11:29; ఆదికాండము 31:49; యెహోషువ 13:26; యెహోషువ 18:26; న్యాయాధిపతులు 3:31; న్యాయాధిపతులు 11:5; న్యాయాధిపతులు 11:34; న్యాయాధిపతులు 20:1;

## వచనము 2

గిలాదు భార్య అతనికి కుమారులను కనగా వారు పెద్దవారై యెఫ్తాతో నీవు అన్యస్త్రీకి పుట్టినవాడవు గనుక మన తండ్రియింట నీకు స్వాస్థ్యము లేదనిరి.

న్యాయాధిపతులు 1:1; న్యాయాధిపతులు 11:5-8; యెషయా 3:1-8; యెషయా 34:12; న్యాయాధిపతులు 11:11; న్యాయాధిపతులు 12:7; 1 సమూయేలు 17:25; ఆదికాండము 31:21; న్యాయాధిపతులు 8:23; న్యాయాధిపతులు 11:8;

## వచనము 3

యెఫ్తా తన సహోదరులయొద్దనుండి పారిపోయి టోబు దేశమున నివసింపగా అల్లరిజనము యెఫ్తాయొద్దకు వచ్చి అతనితోకూడ సంచరించుచుండెను.

హెబ్రీయులకు 11:32; న్యాయాధిపతులు 6:12; 2 రాజులు 5:1; యెహోషువ 2:1; న్యాయాధిపతులు 11:2; ఆదికాండము 19:38; 1 సమూయేలు 12:11; 1 రాజులు 3:16;

## వచనము 4

కొంతకాలమైన తరువాత అమ్మోనీయులు ఇశ్రాయేలీయులతో యుద్ధము చేయగా

ఆదికాండము 12:10; ద్వితీయోపదేశకాండము 23:2; గలతీయులకు 4:30; సామెతలు 2:16; సామెతలు 5:3; సామెతలు 5:20; సామెతలు 6:24-26; న్యాయాధిపతులు 11:1; అపోస్తలుల కార్యములు 7:39;

## వచనము 5

అమ్మోనీయులు ఇశ్రాయేలీయులతో యుద్ధము చేసినందున

2 సమూయేలు 10:6; న్యాయాధిపతులు 9:4; 1 సమూయేలు 22:2; 1 సమూయేలు 27:2; 1 సమూయేలు 30:22-24; యోబు 30:1-10; అపోస్తలుల కార్యములు 17:5; 2 దినవృత్తాంతములు 13:7;

## వచనము 6

గిలాదు పెద్దలు టోబుదేశమునుండి యెఫ్తాను రప్పించుటకు పోయి నీవు వచ్చి మాకు అధిపతివై యుండుము, అప్పుడు మనము అమ్మోనీయులతో యుద్ధము చేయుదమని యెఫ్తాతో చెప్పిరి.

న్యాయాధిపతులు 3:31; 2 దినవృత్తాంతములు 27:5;

## వచనము 7

అందుకు యెఫ్తా మీరు నాయందు పగపట్టి నా తండ్రి యింటనుండి నన్ను తోలివేసితిరే. ఇప్పుడు మీకు కలిగిన శ్రమలో మీరు నాయొద్దకు రానేల? అని గిలాదు పెద్దలతో చెప్పెను.

న్యాయాధిపతులు 10:9; న్యాయాధిపతులు 10:17; న్యాయాధిపతులు 10:18; 1 సమూయేలు 10:27; 1 సమూయేలు 11:6; 1 సమూయేలు 11:7; 1 సమూయేలు 11:12; కీర్తనలు 118:22; కీర్తనలు 118:23; అపోస్తలుల కార్యములు 7:35-39; 1 కొరిందీయులకు 1:27-29; 2 సమూయేలు 10:6;

## వచనము 8

అప్పుడు గిలాదు పెద్దలు అందుచేతనే మేము నీయొద్దకు మళ్లి వచ్చితిమి; నీవు మాతోకూడ వచ్చి అమ్మోనీయులతో యుద్ధము చేసినయెడల, గిలాదు నివాసులమైన మా అందరిమీద నీవు అధికారివవుదువని యెఫ్తాతో అనిరి.

యెషయా 3:6;

## వచనము 9

అందుకు యెఫ్తా అమ్మోనీయులతో యుద్ధము చేయుటకు మీరు నన్ను గిలాదుకు తిరిగి తీసికొనిపోయిన మీదట యెహోవా వారిని నాచేతి కప్పగించినయెడల నేనే మీకు ప్రధానుడనవుదునా? అని గిలాదు పెద్దల నడుగగా

ఆదికాండము 26:27; ఆదికాండము 37:27; ఆదికాండము 45:4; ఆదికాండము 45:5; సామెతలు 17:17; యెషయా 60:14; అపోస్తలుల కార్యములు 7:9-14; ప్రకటన 3:9;

## వచనము 10

గిలాదు పెద్దలు నిశ్చయముగా మేము నీ మాటచొప్పన చేయుదుము; యెహోవా మన యుభయుల మధ్యను సాక్షిగా ఉండును గాకని యెఫ్తాతో అనిరి.

నిర్గమకాండము 8:8; నిర్గమకాండము 8:28; నిర్గమకాండము 9:28; నిర్గమకాండము 10:17; 1 రాజులు 13:6; లూకా 17:3; లూకా 17:4; న్యాయాధిపతులు 10:18; న్యాయాధిపతులు 11:11; 1 సమూయేలు 11:1; యోబు 29:25;

## వచనము 11

కాబట్టి యెఫ్తా గిలాదు పెద్దలతోకూడ పోయినప్పుడు జనులు తమకు ప్రధానునిగాను అధిపతినిగాను అతని నియమించుకొనిరి. అప్పుడు యెఫ్తా మిస్పాలో యెహోవా సన్నిధిని తన సంగతి యంతయు వినిపించెను.

సంఖ్యాకాండము 32:20-29; న్యాయాధిపతులు 8:23;

## వచనము 12

యెఫ్తా అమ్మోనీయుల రాజునొద్దకు దూతలను పంపి నాకును నీకును మధ్య ఏమి జరిగినందున నీవు నా దేశముమీదికి యుద్ధమునకు వచ్చియున్నావని యడుగగా

ఆదికాండము 21:23; ఆదికాండము 31:50; 1 సమూయేలు 12:5; యిర్మియా 29:23; యిర్మియా 42:5; రోమీయులకు 1:9; 2 కొరింథీయులకు 11:31; ఆదికాండము 16:5; ఆదికాండము 31:53; ద్వితీయోపదేశకాండము 1:16; 1 సమూయేలు 24:12; నిర్గమకాండము 20:7; జెకర్యా 5:4; మలాకీ 3:5; న్యాయాధిపతులు 12:4; మలాకీ 2:14;

## వచనము 13

అమ్మోనీయుల రాజు ఇశ్రాయేలీయులు ఐగుప్తులోనుండి వచ్చినప్పుడు వారు అర్నోను మొదలుకొని యబ్బోకు వరకును యొర్దానువరకును నా దేశము ఆక్రమించుకొనినందుననే నేను వచ్చియున్నాను.

కాబట్టి మనము సమాధానముగా నుందునట్లు ఆ దేశములను మరల మాకప్పగించుమని యెఫ్తా పంపిన దూతలతో సమాచారము చెప్పెను.

న్యాయాధిపతులు 11:8; 1 సమూయేలు 23:9-12; 1 రాజులు 3:7-9; 2 కొరింధీయులకు 3:5; యాకోబు 1:5; యాకోబు 1:17; న్యాయాధిపతులు 10:17; న్యాయాధిపతులు 20:1; 1 సమూయేలు 10:17; 1 సమూయేలు 11:15; ఆదికాండము 31:49; న్యాయాధిపతులు 11:29; యెహోషువ 15:38; సంఖ్యాకాండము 30:2; యెహోషువ 13:26; న్యాయాధిపతులు 10:18; న్యాయాధిపతులు 11:34; 1 సమూయేలు 8:21; 2 సమూయేలు 5:3; 1 దినవృత్తాంతములు 11:3;

## వచనము 14

అంతట యెఫ్తా మరల అమ్మోనీయుల రాజునొద్దకు దూతలను పంపి యిట్లనెను

సంఖ్యాకాండము 20:14; సంఖ్యాకాండము 21:21; ద్వితీయోపదేశకాండము 2:26; ద్వితీయోపదేశకాండము 20:10; ద్వితీయోపదేశకాండము 20:11; సామెతలు 25:8; సామెతలు 25:9; మత్తయి 18:15; మత్తయి 18:16; 2 రాజులు 14:8-12; న్యాయాధిపతులు 12:2; 2 సమూయేలు 10:1; నెహెమ్యా 4:7; యోవేలు 3:4;

## వచనము 15

యెఫ్తా సెలవిచ్చినదేమనగా ఇశ్రాయేలీయులు మోయాబు దేశమునైనను అమ్మోనీయుల దేశమునైనను ఆక్రమించుకొనలేదు.

సంఖ్యాకాండము 21:24-26; సామెతలు 19:5; సామెతలు 19:9; ఆదికాండము 32:22; ద్వితీయోపదేశకాండము 2:37; ద్వితీయోపదేశకాండము 3:16; ద్వితీయోపదేశకాండము 2:19; యెహోషువ 12:2; యెహోషువ 13:25; 2 రాజులు 8:6; యిర్మీయా 49:1;

## వచనము 16

ఇశ్రాయేలీయులు ఐగుప్తులోనుండి వచ్చుచుండగా వారు ఎఱ్ఱసముద్రము వరకు అరణ్యములో నడిచి కాదేషునకు వచ్చిరి.

కీర్తనలు 120:7; రోమీయులకు 12:18; హెబ్రీయులకు 12:14; 1 పేతురు 3:11;

## వచనము 17

అప్పుడు ఇశ్రాయేలీయులు ఎదోము రాజునొద్దకు దూతలను పంపి నీ దేశముగుండ పోవుటకు దయచేసి నాకు సెలవిమ్మని యడుగగా, ఎదోము రాజు ఒప్పుకొనలేదు. వారు మోయాబు రాజునొద్దకు అట్టి వర్తమానమే పంపిరి గాని అతడును నేను సెలవియ్యనని చెప్పెను. అప్పుడు ఇశ్రాయేలీయులు కాదేషులో నివసించిరి.

సంఖ్యాకాండము 21:13-15; సంఖ్యాకాండము 21:27-30; ద్వితీయోపదేశకాండము 2:9; ద్వితీయోపదేశకాండము 2:19; 2 దినవృత్తాంతములు 20:10; అపోస్తలుల కార్యములు 24:12; అపోస్తలుల కార్యములు 24:13; ద్వితీయోపదేశకాండము 2:37; 2 దినవృత్తాంతములు 26:8; ఆమోసు 1:13;

## వచనము 18

తరువాత వారు అరణ్యప్రయాణము చేయుచు ఎదోమీయుల యొక్కయు మోయాబీయుల యొక్కయు దేశముల చుట్టు తిరిగి, మోయాబునకు తూర్పు దిక్కున కనాను దేశమందు ప్రవేశించి అర్నోను అద్దరిని దిగిరి. వారు మోయాబు సరిహద్దు లోపలికి పోలేదు. అర్నోను మోయాబునకు సరిహద్దు గదా.

సంఖ్యాకాండము 14:25; ద్వితీయోపదేశకాండము 1:40; యెహోషువ 5:6; ఆదికాండము 14:7; సంఖ్యాకాండము 13:26; సంఖ్యాకాండము 20:1; ద్వితీయోపదేశకాండము 1:46; సంఖ్యాకాండము 20:14; జెకర్యా 1:20;

## వచనము 19

మరియు ఇశ్రాయేలీయులు అమోరీయుల రాజైన సీహోనను హెష్బోను రాజునొద్దకు దూతలను పంపి నీ దేశముగుండ మా స్థలమునకు మేము పోవునట్లు దయచేసి సెలవిమ్మని అతనియొద్ద మనవిచేయగా

సంఖ్యాకాండము 20:14-21; ద్వితీయోపదేశకాండము 2:4-8; ద్వితీయోపదేశకాండము 2:29; ద్వితీయోపదేశకాండము 2:9; సంఖ్యాకాండము 20:1; సంఖ్యాకాండము 20:16; సంఖ్యాకాండము 20:20; ద్వితీయోపదేశకాండము 1:46;

## వచనము 20

సీహోను ఇశ్రాయేలీయులను నమ్మక, తన దేశములో బడి వెళ్లనియ్యక, తన జనులనందరిని సమకూర్చుకొని యాహసులో దిగి ఇశ్రాయేలీయులతో యుద్ధము చేసెను.

సంఖ్యాకాండము 20:22; సంఖ్యాకాండము 21:10-13; సంఖ్యాకాండము 33:37-44; ద్వితీయోపదేశకాండము 2:1-8; సంఖ్యాకాండము 21:4-9; సంఖ్యాకాండము 21:11; సంఖ్యాకాండము 21:13; సంఖ్యాకాండము 22:36; సంఖ్యాకాండము 20:21; ద్వితీయోపదేశకాండము 2:8; ద్వితీయోపదేశకాండము 2:24; ద్వితీయోపదేశకాండము 2:29; యెహోషువ 12:1; యెషయా 16:2; యిర్మియా 48:20; జెకర్యా 1:20;

## వచనము 21

అప్పుడు ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా ఆ సీహోనును అతని సమస్త జనమును ఇశ్రాయేలీయుల చేతికప్పగింపగా వారు ఆ జనమును హతముచేసిన తరువాత ఆ దేశనివాసులైన అమోరీయుల దేశమంతయు స్వాధీనపరచుకొని

సంఖ్యాకాండము 21:21-35; ద్వితీయోపదేశకాండము 2:26-34; ద్వితీయోపదేశకాండము 3:1-17; యెహోషువ 13:8-12; ద్వితీయోపదేశకాండము 2:27;

## వచనము 22

అర్నోను నది మొదలుకొని యబ్బోకువరకును అరణ్యము మొదలుకొని యొర్దానువరకును అమోరీయుల ప్రాంతములన్నిటిని స్వాధీనపరచుకొనిరి.

సంఖ్యాకాండము 21:23; ద్వితీయోపదేశకాండము 2:32; నెహెమ్యా 9:22; కీర్తనలు 135:10-12; కీర్తనలు 136:17-21; సంఖ్యాకాండము 21:24; సంఖ్యాకాండము 21:25; ద్వితీయోపదేశకాండము 2:33; ద్వితీయోపదేశకాండము 2:34; యెహోషువ 13:15-32; సంఖ్యాకాండము 20:20; ద్వితీయోపదేశకాండము 2:30; యెషయా 15:4;

## వచనము 23

కాబట్టి ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా అమోరీయులను తన జనులయెదుట నిలువకుండ తోలివేసిన తరువాత నీవు దానిని స్వతంత్రించుకొందువా?

నిర్గమకాండము 23:31; సంఖ్యాకాండము 21:24; యెహోషువ 6:2; 2 దినవృత్తాంతములు 13:5; 2 దినవృత్తాంతములు 13:16; ఆమోసు 2:9;

## వచనము 24

స్వాధీనపరచుకొనుటకు కెమోషను నీ దేవత నీకిచ్చిన దానిని నీవనుభవించుచున్నావు గదా? మా దేవుడైన యెహోవా మా యెదుటనుండి యెవరిని తోలివేయునో వారి స్వాస్థ్యమును మేము స్వాధీనపరచుకొందుము.

ద్వితీయోపదేశకాండము 2:36; యెహోషువ 12:2;

## వచనము 25

మోయాబు రాజైన సిప్పోరు కుమారుడగు బాలాకుకంటె నీవు ఏమాత్రమును అధికుడవు కావుగదా? అతడు ఇశ్రాయేలీయులతో ఎప్పుడైనను కలహించెనా? ఎప్పుడైనను వారితో యుద్ధము చేసెనా?

ఆదికాండము 48:22; యెహోషువ 5:1; 2 దినవృత్తాంతములు 20:11;

## వచనము 26

ఇశ్రాయేలీయులు హెష్బోనులోను దాని ఊరులలోను అరోయేరులోను దాని ఊరులలోను అర్నోను తీరముల పట్టణములన్నిటిలోను మూడువందల సంవత్సరములనుండి నివసించుచుండగా ఆ కాలమున నీవేల వాటిని పట్టుకొనలేదు?

సంఖ్యాకాండము 21:29; 1 రాజులు 11:7; యిర్మీయా 48:7; యిర్మీయా 48:46; ద్వితీయోపదేశకాండము 9:4; ద్వితీయోపదేశకాండము 9:5; ద్వితీయోపదేశకాండము 18:12; యెహోషువ 3:10; కీర్తనలు 44:2; కీర్తనలు 78:55; మీకా 4:5; సంఖ్యాకాండము 20:21; ద్వితీయోపదేశకాండము 2:21; యెహోషువ 6:2; రూతు 1:15; 2 రాజులు 1:2; 2 రాజులు 23:13; 2 దినవృత్తాంతములు 20:11; యిర్మీయా 48:13;

## వచనము 27

ఇట్లుండగా నేను నీయెడల తప్పు చేయలేదు గాని నీవు నామీదికి యుద్ధమునకు వచ్చుటవలన నాయెడల దోషము చేయుచున్నావు. న్యాయాధిపతియైన యెహోవా నేడు ఇశ్రాయేలీయులకును అమ్మోనీయులకును న్యాయము తీర్చును గాక.

సంఖ్యాకాండము 22:2-21; ద్వితీయోపదేశకాండము 23:3; ద్వితీయోపదేశకాండము 23:4; యెహోషువ 24:9; యెహోషువ 24:10; మీకా 6:5; సంఖ్యాకాండము 22:4;

## వచనము 28

అయితే అమ్మోనీయులరాజు యెఫ్తా తనతో చెప్పిన మాటలకు ఒప్పుకొనలేదు.

సంఖ్యాకాండము 21:25-30; ద్వితీయోపదేశకాండము 2:24; ద్వితీయోపదేశకాండము 3:2; ద్వితీయోపదేశకాండము 3:6; యెహోషువ 12:2; యెహోషువ 12:5; యెహోషువ 13:10; ద్వితీయోపదేశకాండము 2:36; న్యాయాధిపతులు 3:11; న్యాయాధిపతులు 3:30; న్యాయాధిపతులు 5:31; న్యాయాధిపతులు 8:28; న్యాయాధిపతులు 9:22; న్యాయాధిపతులు 10:2; న్యాయాధిపతులు 10:3; న్యాయాధిపతులు 10:8; యెహోషువ 11:18; యెహోషువ 23:1; సంఖ్యాకాండము 32:3; 1 రాజులు 6:1;

## వచనము 29

యెహోవా ఆత్మ యెఫ్తామీదికి రాగా అతడు గిలాదులోను మనష్షేలోను సంచరించుచు, గిలాదు మిస్పేలో సంచరించి గిలాదు మిస్పేనుండి అమ్మోనీయులయొద్దకు సాగెను.

ఆదికాండము 18:25; 1 సమూయేలు 2:10; యోబు 9:15; యోబు 23:7; కీర్తనలు 7:11; కీర్తనలు 50:6; కీర్తనలు 75:7; కీర్తనలు 82:8; కీర్తనలు 94:2; కీర్తనలు 98:9; ప్రసంగి 11:9; ప్రసంగి 12:14; యోహాను 5:22; యోహాను 5:23; రోమీయులకు 14:10-12; 2 కొరింఠీయులకు 5:10; 2 తిమోతి 4:8; హెబ్రీయులకు 12:23; ఆదికాండము 16:5; ఆదికాండము 31:53; 1 సమూయేలు 24:12; 1 సమూయేలు 24:15; కీర్తనలు 7:8; కీర్తనలు 7:9; 2 కొరింఠీయులకు 11:11; న్యాయాధిపతులు 12:3; 2 దినవృత్తాంతములు 20:12; యోబు 31:28;

## వచనము 30

అప్పుడు యెఫ్తా యెహోవాకు మ్రొక్కుకొనెను, ఎట్లనగా నీవు నాచేతికి అమ్మోనీయులను నిశ్చయముగా అప్పగించినయెడల

2 రాజులు 14:11; సామెతలు 16:18;

## వచనము 31

నేను అమ్మోనీయులయొద్ద నుండి క్షేమముగా తిరిగివచ్చునప్పుడు, నన్ను ఎదుర్కొనుటకు నా యింటి ద్వారమునుండి బయలుదేరి వచ్చునదేదో అది యెహోవాకు ప్రతిష్ఠితమగును; మరియు దహనబలిగా దాని నర్పించెదననెను.

న్యాయాధిపతులు 3:10; న్యాయాధిపతులు 6:34; న్యాయాధిపతులు 13:25; సంఖ్యాకాండము 11:25; 1 సమూయేలు 10:10; 1 సమూయేలు 16:13-15; 1 దినవృత్తాంతములు 12:18; న్యాయాధిపతులు 10:17; ఆదికాండము 31:49; సంఖ్యాకాండము 27:18; యెహోషువ 13:26; న్యాయాధిపతులు 11:11; న్యాయాధిపతులు 11:39; న్యాయాధిపతులు 14:6; 1 సమూయేలు 11:6; 1 సమూయేలు 22:3;

## వచనము 32

అప్పుడు యెఫ్తా అమ్మోనీయులతో యుద్ధము చేయుటకు వారియొద్దకు సాగిపోయినప్పుడు యెహోవా అతనిచేతికి వారినప్పగించెను గనుక అతడు వారిని

ఆదికాండము 28:20; సంఖ్యాకాండము 30:2-16; 1 సమూయేలు 1:11; ప్రసంగి 5:1; ప్రసంగి 5:2; ప్రసంగి 5:4; ప్రసంగి 5:5; లేవీయకాండము 27:2; లేవీయకాండము 27:28; సంఖ్యాకాండము 21:2; సంఖ్యాకాండము 21:34; ద్వితీయోపదేశకాండము 23:23; న్యాయాధిపతులు 21:1; 1 సమూయేలు 14:24; మత్తయి 14:9;

## వచనము 33

అనగా అరోయేరు మొదలుకొని మిన్నీతుకు వచ్చువరకు ఆబేల్కెరామీమువరకును ఇరువది పట్టణముల వారిని నిశ్శేషముగా హతము చేసెను. అట్లు అమ్మోనీయులు ఇశ్రాయేలీయుల యెదుట నిలువకుండ అణచివేయబడిరి.

లేవీయకాండము 27:2; లేవీయకాండము 27:3; లేవీయకాండము 27:28; లేవీయకాండము 27:29; 1 సమూయేలు 1:11; 1 సమూయేలు 1:28; 1 సమూయేలు 2:18; 1 సమూయేలు 14:24; 1 సమూయేలు 14:44; కీర్తనలు 66:13; కీర్తనలు 66:14; లేవీయకాండము 27:11; లేవీయకాండము 27:12; ద్వితీయోపదేశకాండము 23:18; కీర్తనలు 66:13; యెషయా 66:3; ఆదికాండము 22:2; ఆదికాండము 28:20; ఆదికాండము 28:21; లేవీయకాండము 5:4; సంఖ్యాకాండము 30:2; ద్వితీయోపదేశకాండము 23:23; న్యాయాధిపతులు 11:39; న్యాయాధిపతులు 21:1; 2 రాజులు 3:27; మీకా 6:7; మత్తయి 14:9;

## వచనము 34

యెఫ్తా మిస్పాలోనున్న తన యింటికి వచ్చినప్పుడు అతని కుమార్తె తంబురలతోను నాట్యముతోను బయలుదేరి అతనిని ఎదుర్కొనెను. ఆమె గాక అతనికి మగ సంతానమేగాని ఆడు సంతానమేగాని లేదు.

న్యాయాధిపతులు 1:4; న్యాయాధిపతులు 2:18; న్యాయాధిపతులు 3:10;

## వచనము 35

కాబట్టి అతడు ఆమెను చూచి, తన బట్టలను చింపుకొని అయ్యో నా కుమారీ, నీవు నన్ను బహుగా క్రుంగచేసితివి, నీవు నన్ను తల్లడింపచేయువారిలో ఒకతెవైయున్నావు; నేను యెహోవాకు మాట యిచ్చియున్నాను గనుక వెనుక తీయలేననగా

ద్వితీయోపదేశకాండము 2:36; యెహెజ్కేలు 27:17;

## వచనము 36

ఆమె నా తండ్రీ, యెహోవాకు మాట యిచ్చియుంటివా? నీ నోటినుండి బయలుదేరిన మాటచొప్పున నాకు చేయుము; యెహోవా నీ శత్రువులైన అమ్మోనీయులమీద పగతీర్చుకొని యున్నాడని అతనితో ననెను.

న్యాయాధిపతులు 11:11; న్యాయాధిపతులు 10:17; న్యాయాధిపతులు 5:1-31; నిర్గమకాండము 15:20; 1 సమూయేలు 18:6; 1 సమూయేలు 18:7; కీర్తనలు 68:25; కీర్తనలు 148:11;

కీర్తనలు 148:12; కీర్తనలు 150:4; యిర్మీయా 31:4; యిర్మీయా 31:13; జెకర్యా 12:10; లూకా 7:12; లూకా 8:42; లూకా 9:38; ఆదికాండము 14:17; నిర్గమకాండము 18:7; న్యాయాధిపతులు 21:21; 2 సమూయేలు 1:20; 2 సమూయేలు 6:14; కీర్తనలు 149:3;

## వచనము 37

మరియు ఆమె నాకొరకు చేయవలసినదేదనగా రెండు నెలలవరకు నన్ను విడువుము, నేనును నా చెలికత్తెలును పోయి కొండలమీద ఉండి, నా కన్యాత్వమునుగూర్చి ప్రలాపించెదనని తండ్రితో చెప్పగా

ఆదికాండము 37:29; ఆదికాండము 37:30; ఆదికాండము 37:34; ఆదికాండము 37:35; ఆదికాండము 42:36-38; 2 సమూయేలు 13:30; 2 సమూయేలు 13:31; 2 సమూయేలు 18:33; యోబు 1:20; లేవీయకాండము 27:28; లేవీయకాండము 27:29; సంఖ్యాకాండము 30:2-5; కీర్తనలు 15:4; ప్రసంగి 5:2-6; న్యాయాధిపతులు 21:1-7; 1 సమూయేలు 14:44; 1 సమూయేలు 14:45; మత్తయి 14:7-9; అపోస్తలుల కార్యములు 23:14; ఆదికాండము 14:22; సంఖ్యాకాండము 14:6; ద్వితీయోపదేశకాండము 23:23; న్యాయాధిపతులు 21:6; న్యాయాధిపతులు 21:18; 2 సమూయేలు 3:31; కీర్తనలు 66:14; సామెతలు 18:7;

## వచనము 38

అతడు పొమ్మని చెప్పి రెండు నెలలవరకు ఆమెను పోనిచ్చెను గనుక ఆమె తన చెలికత్తెలతో కూడ పోయి కొండలమీద తన కన్యాత్వమునుగూర్చి ప్రలాపించెను.

న్యాయాధిపతులు 16:28-30; 2 సమూయేలు 18:19; 2 సమూయేలు 18:31; 2 సమూయేలు 19:30; అపోస్తలుల కార్యములు 20:24; అపోస్తలుల కార్యములు 21:13; రోమీయులకు 16:4; ఫిలిప్పీయులకు 2:30; సంఖ్యాకాండము 30:2; కీర్తనలు 66:14; యిర్మీయా 44:17;

## వచనము 39

ఆ రెండు నెలల అంతమున ఆమె తన తండ్రియొద్దకు తిరిగిరాగా అతడు తాను మ్రొక్కుకొనిన మ్రొక్కుబడిచొప్పున ఆమెకు చేసెను.

1 సమూయేలు 1:6; లూకా 1:25;

## వచనము 40

ఆమె పురుషుని ఎరుగనేలేదు. ప్రతి సంవత్సరమున ఇశ్రాయేలీయుల కుమార్తెలు నాలుగు దినములు గిలాదు దేశస్థుడైన యెఫ్తా కుమార్తెను ప్రసిద్ధిచేయుట కద్దు.

పరమగీతము 8:13;


BIBLE Nestam

*Disciples of JESUS*

# న్యాయాధిపతులు

# అధ్యాయము 12

# తెలుగు రిఫరెన్స్ బైబిలు



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

## వచనము 1

ఎఫ్రాయిమీయులు కూడుకొని ఉత్తరదిక్కునకు పోయి నీవు అమ్మోనీయులతో యుద్ధము చేయబోయినప్పుడు నీతో వచ్చుటకు మమ్ము నేల పిలువలేదు? నీవు కాపురమున్న నీ యింటిని అగ్నితో కాల్చివేయుదుమని యెఫ్తాతో చెప్పగా

న్యాయాధిపతులు 11:29; లేవీయకాండము 27:4; న్యాయాధిపతులు 11:31; లేవీయకాండము 27:28; లేవీయకాండము 27:29; ద్వితీయోపదేశకాండము 12:31; యెషయా 66:3; 1 సమూయేలు 1:11; 1 సమూయేలు 1:22; 1 సమూయేలు 1:24; 1 సమూయేలు 1:28; 1 సమూయేలు 2:18; ఆదికాండము 22:2; సంఖ్యాకాండము 30:2; 2 రాజులు 3:27; మీకా 6:7; మత్తయి 14:9;

## వచనము 2

యెఫ్తానాకును నా జనులకును అమ్మోనీయులతో గొప్ప కలహము కలిగినప్పుడు నేను మిమ్మును పిలిచితిని గాని మీరు వారిచేతులలోనుండి నన్ను రక్షింపలేదు. మీరు నన్ను రక్షింపకపోవుట నేను చూచి

న్యాయాధిపతులు 5:11; 1 రాజులు 9:25; ఆదికాండము 49:19;

## వచనము 3

నా ప్రాణమును అరచేతిలో ఉంచుకొని అమ్మోనీయులతో యుద్ధము చేయపోతిని. అప్పుడు యెహోవా వారిని నాచేతి కప్పగించెను గనుక నాతో పోట్లాడుటకు మీరేల నేడు వచ్చితిరనెను.

న్యాయాధిపతులు 8:1; 2 సమూయేలు 19:41-43; కీర్తనలు 109:4; ప్రసంగి 4:4; యోహాను 10:32; న్యాయాధిపతులు 14:15; న్యాయాధిపతులు 15:6; సామెతలు 27:3; సామెతలు 27:4; యాకోబు 3:16; యాకోబు 4:1; యాకోబు 4:2; సంఖ్యాకాండము 21:24; 2 సమూయేలు 19:43; 1 రాజులు 12:13; సామెతలు 13:10; సామెతలు 17:14; సామెతలు 26:4; మార్కు 3:24;

## వచనము 4

అప్పుడు యెఫ్తా గిలాదువారి నందరిని పోగుచేసికొని ఎఫ్రాయిమీయులతో యుద్ధము చేయగా గిలాదువారు ఎఫ్రాయిమీయులను జయించిరి. ఏలయనగా వారు ఎఫ్రాయిమీయులకును మనష్షీయులకును మధ్యను గిలాదువారైన మీరు ఎఫ్రాయిమీయులయెదుట నిలువక పారిపోయినవారనిరి.

న్యాయాధిపతులు 11:12-33; సంఖ్యాకాండము 21:24;

## వచనము 5

ఎఫ్రాయిమీయులతో యుద్ధము చేయుటకై గిలాదువారు యొర్దాను దాటు రేవులను పట్టుకొనగా పారిపోయిన ఎఫ్రాయిమీయులలో ఎవడో నన్ను దాటనియ్యుడని చెప్పినప్పుడు గిలాదువారు నీవు ఎఫ్రాయిమీయుడవా అని అతని నడిగిరి.

న్యాయాధిపతులు 9:17; 1 సమూయేలు 19:5; 1 సమూయేలు 28:21; యోబు 13:14; కీర్తనలు 119:109; రోమీయులకు 16:4; ప్రకటన 12:11; న్యాయాధిపతులు 11:27; 2 దినవృత్తాంతములు 13:12; సామెతలు 15:1;

## వచనము 6

అందుకతడు నేను కాను అనినయెడల వారు అతని చూచి షిబ్బోలెతను శబ్దము పలుకుమనిరి. అతడు అట్లు పలుకనేరక సిబ్బోలెతని పలుకగా వారు అతని పట్టుకొని యొర్దాను రేవులయొద్ద చంపిరి. ఆ కాలమున ఎఫ్రాయిమీయులలో నలువది రెండువేలమంది పడిపోయిరి.

న్యాయాధిపతులు 11:10; సంఖ్యాకాండము 32:39; సంఖ్యాకాండము 32:40; ద్వితీయోపదేశకాండము 3:12-17; 1 సమూయేలు 25:10; నెహెమ్యా 4:4; కీర్తనలు 78:9; సామెతలు 12:13; సామెతలు 15:1; 2 సమూయేలు 18:6; యాకోబు 3:6;

## వచనము 7

యెఫ్తా ఆరు సంవత్సరములు ఇశ్రాయేలీయులకు న్యాయాధిపతియై యుండెను. గిలాదువాడైన యెఫ్తా చనిపోయి గిలాదు పట్టణములలో నొకదానియందు పాతిపెట్టబడెను.

న్యాయాధిపతులు 3:28; న్యాయాధిపతులు 7:24; యెహోషువ 2:7; యెహోషువ 22:11; 1 సమూయేలు 1:1;

## వచనము 8

అతని తరువాత బేత్లెహేమువాడైన ఇబ్సాను ఇశ్రాయేలీయులకు అధిపతియాయెను.

మత్తయి 26:73; మార్కు 14:70; కీర్తనలు 69:2; కీర్తనలు 69:15; యెషయా 27:12; యోబు 24:24; నిర్గమకాండము 6:6; సామెతలు 17:14; సామెతలు 18:19; ప్రసంగి 10:12; మత్తయి 12:25; గలతీయులకు 5:15; సంఖ్యాకాండము 26:37; న్యాయాధిపతులు 18:3; యెషయా 29:21;

## వచనము 9

అతనికి ముప్పదిమంది కుమారులును ముప్పదిమంది కుమార్తెలును ఉండిరి. అతడు ఆ కుమార్తెలను తన వంశమున చేరనివారికిచ్చి, తన వంశమునకు చేరని ముప్పదిమంది కన్యలను తన కుమారులకు పెండ్లిచేసెను. అతడు ఏడేండ్లు ఇశ్రాయేలీయులకు అధిపతిగా నుండెను.

న్యాయాధిపతులు 10:18; హెబ్రీయులకు 11:32;

## వచనము 10

ఇబ్సాను చనిపోయి బేత్లెహేములో పాతిపెట్టబడెను.

ఆదికాండము 15:19; 1 సమూయేలు 16:1; మీకా 5:2; మత్తయి 2:1; రూతు 1:1; రూతు 2:1;

## వచనము 11

అతని తరువాత జెబూలూనీయుడైన ఏలోను ఇశ్రాయేలీయులకు అధిపతియాయెను; అతడు పదియేండ్లు ఇశ్రాయేలీయులకు అధిపతిగానుండెను.

న్యాయాధిపతులు 12:14; న్యాయాధిపతులు 10:4; న్యాయాధిపతులు 8:30; సామెతలు 5:16; యిర్మీయా 29:6;

## వచనము 12

జెబూలూనీయుడైన ఏలోను చనిపోయి జెబూలూను దేశమందలి అయ్యాలోనులో పాతిపెట్టబడెను.

ఈ వచనమునకు రిఫరెన్స్ లు లేవు

వచనము 13

అతని తరువాత పిరాతోనీయుడైన హిల్లేలు కుమారుడగు అబ్దోను ఇశ్రాయేలీయులకు అధిపతియాయెను.

ఈ వచనమునకు రిఫరెన్స్ లు లేవు

వచనము 14

అతనికి నలువదిమంది కుమారులును ముప్పదిమంది మనుమలును ఉండిరి. వారు డెబ్బది గాడిదపిల్లల నెక్కి తిరుగువారు. అతడు ఎనిమిదేండ్లు ఇశ్రాయేలీయులకు అధిపతిగా నుండెను.

యెహోషువ 19:42; 1 దినవృత్తాంతములు 6:69; 1 దినవృత్తాంతములు 8:13; యెహోషువ 10:12; న్యాయాధిపతులు 1:35;

వచనము 15

పిరాతోనీయుడైన హిల్లేలు కుమారుడగు అబ్దోను చనిపోయి ఎఫ్రాయిము దేశమందలి అమాలేకీయుల మన్యములోనున్న పిరాతోనులో పాతిపెట్టబడెను.

ఈ వచనమునకు రిఫరెన్స్ లు లేవు


BIBLE Nestam

Disciples of JESUS

# న్యాయాధిపతులు

# అధ్యాయము 13

# తెలుగు రిఫరెన్స్ బైబిలు



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

## వచనము 1

ఇశ్రాయేలీయులు మరల యెహోవా దృష్టికి దోషులు కాగా యెహోవా నలువది సంవత్సరములు వారిని ఫిలిష్తీయులచేతికి అప్పగించెను.

న్యాయాధిపతులు 5:10; న్యాయాధిపతులు 10:4; న్యాయాధిపతులు 8:30; న్యాయాధిపతులు 12:9; 1 సమూయేలు 7:16; 1 సమూయేలు 8:1; 2 రాజులు 10:1; మత్తయి 21:5; యోహాను 12:15; 1 తిమోతి 5:4;

## వచనము 2

ఆ కాలమున దాను వంశస్థుడును జొర్యాపట్టణస్థుడు నైన మానోహ అను నొకడుండెను. అతని భార్య గొడ్రాలై కానుపు లేకయుండెను.

2 సమూయేలు 23:30; న్యాయాధిపతులు 3:13; న్యాయాధిపతులు 3:27; న్యాయాధిపతులు 5:14; ఆదికాండము 14:7; నిర్గమకాండము 17:8; 1 సమూయేలు 15:7; ద్వితీయోపదేశకాండము 11:29;

## వచనము 3

యెహోవా దూత ఆస్త్రీకి ప్రత్యక్షమై ఇదిగో నీవు గొడ్రాలవు, నీకు కానుపు లేకపోయెను; అయితే నీవు గర్భవతివై కుమారుని కందువు.

న్యాయాధిపతులు 2:11; న్యాయాధిపతులు 3:7; న్యాయాధిపతులు 4:1; న్యాయాధిపతులు 6:1; న్యాయాధిపతులు 10:6; రోమీయులకు 2:6; యిర్మీయా 13:23; 1 సమూయేలు 12:9; ఆదికాండము 21:32; ద్వితీయోపదేశకాండము 28:29; యెహోషువ 23:15; న్యాయాధిపతులు 14:4; న్యాయాధిపతులు 15:11; న్యాయాధిపతులు 15:20; న్యాయాధిపతులు 18:30; 1 సమూయేలు 4:9; 1 సమూయేలు 7:13; 1 సమూయేలు 8:8; 1 సమూయేలు 12:11; హెబ్రీయులకు 11:32;

## వచనము 4

కాబట్టి నీవు జాగ్రత్తగా ఉండి, ద్రాక్షారసమునేగాని మద్యమునేగాని త్రాగకుండుము, అపవిత్రమైన దేనినైనను తినకుండుము.

యెహోషువ 15:33; యెహోషువ 19:41; ఆదికాండము 16:1; ఆదికాండము 25:21; 1 సమూయేలు 1:2-6; లూకా 1:7; ఆదికాండము 11:30; ఆదికాండము 29:31; ఆదికాండము 49:16; ద్వితీయోపదేశకాండము 33:22; న్యాయాధిపతులు 16:31; న్యాయాధిపతులు 18:2; న్యాయాధిపతులు 18:8; 2 రాజులు 4:14; 1 దినవృత్తాంతములు 2:53;

## వచనము 5

నీవు గర్భవతివై కుమారుని కందువు. అతని తలమీద మంగలకత్తి వేయకూడదు; ఆ బిడ్డ గర్భమున పుట్టినది మొదలుకొని దేవునికి నాజీరు చేయబడినవాడై ఫిలిష్తీయుల చేతిలోనుండి ఇశ్రాయేలీయులను రక్షింప మొదలుపెట్టునని ఆమెతో అనగా

న్యాయాధిపతులు 2:1; న్యాయాధిపతులు 6:11; న్యాయాధిపతులు 6:12; ఆదికాండము 16:7-13; లూకా 1:11; లూకా 1:28-38; ఆదికాండము 17:16; ఆదికాండము 18:10; 1 సమూయేలు 1:20; 2 రాజులు 4:16; లూకా 1:13; లూకా 1:31; ఆదికాండము 18:2; ఆదికాండము 29:31; న్యాయాధిపతులు 5:23; 1 రాజులు 13:18; మత్తయి 1:20; మత్తయి 1:21; లూకా 1:7;

## వచనము 6

ఆ స్త్రీ తన పెనిమిటియొద్దకు వచ్చి దైవజనుడొకడు నాయొద్దకు వచ్చెను; అతని రూపము దేవదూత రూపమును పోలినదై మిక్కిలి భీకరముగా ఉండెను. అతడు ఎక్కడనుండి వచ్చెనో నేనడుగలేదు, అతడు తనపేరు నాతోచెప్పలేదు

న్యాయాధిపతులు 13:14; సంఖ్యాకాండము 6:2; సంఖ్యాకాండము 6:3; లూకా 1:15; లేవీయకాండము 11:27; లేవీయకాండము 11:47; అపోస్తలుల కార్యములు 10:14; ఆమోసు 2:11;

## వచనము 7

గాని ఆలకించుము, నీవు గర్భవతివై కుమారుని కందువు. కాబట్టి నీవు ద్రాక్షారసమునేగాని మద్యమునేగాని త్రాగకుండుము, అపవిత్రమైన దేనినైనను తినకుండుము, ఆ బిడ్డ గర్భమున పుట్టినది మొదలుకొని చనిపోవువరకు దేవునికి నాజీరు చేయబడినవాడై యుండునని నాతో చెప్పెననెను.

సంఖ్యాకాండము 6:2; సంఖ్యాకాండము 6:3; సంఖ్యాకాండము 6:5; 1 సమూయేలు 1:11; 1 సమూయేలు 7:13; 2 సమూయేలు 8:1; 1 దినవృత్తాంతములు 18:1; న్యాయాధిపతులు 15:20; న్యాయాధిపతులు 16:17; విలాపవాక్యములు 4:7; మత్తయి 2:23; అపోస్తలుల కార్యములు 21:24;

## వచనము 8

అందుకు మానోహ నా ప్రభువా, నీవు పంపిన దైవజనుడు మరల మాయొద్దకువచ్చి, పుట్టబోవు ఆ బిడ్డకు మేము ఏమేమి చేయవలెనో దానిని మాకు నేర్పునట్లు దయచేయుమని యెహోవాను వేడుకొనగా

ద్వితీయోపదేశకాండము 33:1; యెహోషువ 14:6; 1 సమూయేలు 2:27; 1 సమూయేలు 9:6; 1 రాజులు 17:18; 1 రాజులు 17:24; 2 రాజులు 4:9; 2 రాజులు 4:16; 1 తిమోతి 6:11; మత్తయి 28:3; లూకా 9:29; అపోస్తలుల కార్యములు 6:15; న్యాయాధిపతులు 13:22; ఆదికాండము 28:16; ఆదికాండము 28:17; నిర్గమకాండము 3:2; నిర్గమకాండము 3:6; దానియేలు 8:17; దానియేలు 10:5; దానియేలు 10:11; మత్తయి 28:4; ప్రకటన 1:17; న్యాయాధిపతులు 13:17; న్యాయాధిపతులు 13:18; ఆదికాండము 32:29; లూకా 1:19; నిర్గమకాండము 3:13; పరమగీతము 5:15; యోహాను 19:9; ప్రకటన 7:13;

## వచనము 9

దేవుడు మానోహ ప్రార్థన నాలకించెను గనుక, ఆ స్త్రీ పొలములో కూర్చుండగా దేవునిదూత ఆమెను దర్శించెను.

యిర్మీయా 35:6; విలాపవాక్యములు 4:7; మత్తయి 19:14;

## వచనము 10

ఆ సమయమున ఆమె పెనిమిటియైన మానోహ ఆమెయొద్ద యుండలేదు గనుక ఆ స్త్రీ త్వరగా పరుగెత్తి ఆనాడు నాయొద్దకు వచ్చిన పురుషుడు నాకు కనబడెనని అతనితో చెప్పెను.

యోబు 34:32; సామెతలు 3:5; సామెతలు 3:6; అపోస్తలుల కార్యములు 9:6; నిర్గమకాండము 2:9; యెహోషువ 5:13; దానియేలు 10:16; మత్తయి 1:20; లూకా 1:34;

వచనము 11

అప్పుడు మానోహ లేచి తన భార్య వెంబడి వెళ్లి ఆ మనుష్యునియొద్దకు వచ్చిఈ స్త్రీతో మాటలాడినవాడవు నీవేనా అని అతని నడుగగా అతడు నేనే అనెను.

కీర్తనలు 65:2; మత్తయి 7:7-11; ఆదికాండము 18:2; యెహోషువ 5:13; మత్తయి 1:20; లూకా 1:11;

వచనము 12

అందుకు మానోహ కావున నీ మాట నెరవేరునప్పుడు ఆ బిడ్డ ఎట్టివాడగునో అతడు చేయవలసిన కార్యమేమిటో తెలుపుమని మనవిచేయగా

యోహాను 1:41; యోహాను 1:42; యోహాను 4:28; యోహాను 4:29;

వచనము 13

యెహోవా దూత నేను ఆ స్త్రీతో చెప్పినదంతయు ఆమె చేకొనవలెను; ఆమె ద్రాక్షావల్లినుండి పుట్టినదేదియు తినకూడదు,

యెహోషువ 5:13;

వచనము 14

ఆమె ద్రాక్షారసమునైనను మద్యమునైనను త్రాగకూడదు, అపవిత్రమైన దేనినైనను తినకూడదు, నేను ఆమె కాజ్ఞాపించినదంతయు ఆమె చేకొనవలెనని మానోహతో చెప్పెను.

ఆదికాండము 18:19; సామెతలు 4:4; సామెతలు 22:6; ఎఫెసీయులకు 6:4;

వచనము 15

అప్పుడు మానోహ మేము ఒక మేకపిల్లను సిద్ధపరచి నీ సన్నిధిని ఉంచువరకు నీవు ఆగుమని మనవిచేసికొనుచున్నామని యెహోవా దూతతో చెప్పగా

ఈ వచనమునకు రిఫరెన్స్ లు లేవు

## వచనము 16

యెహోవా దూత నీవు నన్ను నిలిపినను నీ భోజనము నేను తినను; నీవు దహనబలి అర్పించ నుద్దేశించినయెడల యెహోవాకు దాని నర్పింపవలెనని మానోహతో చెప్పెను. అతడు యెహోవా దూత అని మానోహకు తెలియలేదు.

న్యాయాధిపతులు 13:4; ద్వితీయోపదేశకాండము 12:32; మత్తయి 28:20; యోహాను 2:5; యోహాను 15:14; 2 దెస్సలోనీకయులకు 3:4; సంఖ్యాకాండము 6:3; యిర్మీయా 35:6;

## వచనము 17

మానోహ నీ మాటలు నెరవేరిన తరువాత మేము నిన్ను సన్మానించునట్లు నీ పేరేమని యెహోవా దూతను అడుగగా

న్యాయాధిపతులు 6:18; న్యాయాధిపతులు 6:19; ఆదికాండము 18:3-5; ఆదికాండము 18:5; ఆదికాండము 18:7; ఆదికాండము 18:8; ఆదికాండము 27:9; 1 సమూయేలు 9:7; 1 రాజులు 13:7; హెబ్రీయులకు 13:2;

## వచనము 18

యెహోవా దూత నీ వేల నాపేరు అడుగుచున్నావు? అది చెప్పశక్యము కానిదనెను.

న్యాయాధిపతులు 13:23; న్యాయాధిపతులు 6:26; ఆదికాండము 16:10; ఆదికాండము 18:7; ఆదికాండము 32:29; యోనా 1:16;

## వచనము 19

అంతట మానోహ నైవేద్యముగా నొక మేకపిల్లను తీసికొని యొక రాతిమీద యెహోవాకు అర్పించెను. మానోహయు అతని భార్యయు చూచుచుండగా ఆ దూత యొక ఆశ్చర్యకార్యము చేసెను.

నిర్గమకాండము 3:13; న్యాయాధిపతులు 13:6;

## వచనము 20

ఎట్లనగా, జ్వాలలు బలిపీఠము మీదనుండి ఆకాశమునకు లేచుచుండగా యెహోవా దూత బలిపీఠముమీదనున్న ఆ జ్వాలలలో పరమునకు ఆరోహణమాయెను. మానోహయు అతని భార్యయు దానిని చూచి నేలకు సాగిలపడిరి.

న్యాయాధిపతులు 13:6; ఆదికాండము 32:29; యెషయా 9:6; న్యాయాధిపతులు 6:11; సామెతలు 30:4; దానియేలు 8:13; ప్రకటన 19:12;

## వచనము 21

ఆ తరువాత యెహోవా దూత మరల మానోహకును అతని భార్యకును ఇక ప్రత్యక్షము కాలేదు.

న్యాయాధిపతులు 6:19; న్యాయాధిపతులు 6:20; 1 రాజులు 18:30-38; న్యాయాధిపతులు 6:21; 1 రాజులు 18:38; లేవీయకాండము 9:24; న్యాయాధిపతులు 2:5;

## వచనము 22

ఆయన యెహోవా దూత అని మానోహ తెలిసికొని మనము దేవుని చూచితిమి గనుక మనము నిశ్చయముగా చనిపోదుమని తన భార్యతో అనగా

2 రాజులు 2:11; కీర్తనలు 47:5; హెబ్రీయులకు 1:3; ఆదికాండము 17:3; లేవీయకాండము 9:24; 1 దినవృత్తాంతములు 21:16; 1 దినవృత్తాంతములు 21:26; యెహెజ్కేలు 1:26; యెహెజ్కేలు 1:28; దానియేలు 10:9; మత్తయి 17:6; ఆదికాండము 15:17; ఆదికాండము 17:17; ఆదికాండము 17:22; ఆదికాండము 35:13; న్యాయాధిపతులు 6:21; 1 రాజులు 18:39; యోహాను 1:18;

## వచనము 23

అతని భార్య యెహోవా మనలను చంపగోరినయెడల ఆయన దహనబలిని నైవేద్యమును మనచేత అంగీకరింపడు, ఈ సంగతులన్నిటిని మనకు చూపింపడు, ఈ కాలమున ఇట్టి సంగతులను మనకు వినిపింపడని అతనితో చెప్పెను.

న్యాయాధిపతులు 6:22; హోషేయ 12:4; హోషేయ 12:5; ఆదికాండము 32:30; ఆదికాండము 48:16; నిర్గమకాండము 24:10; దానియేలు 10:17;

## వచనము 24

తరువాత ఆ స్త్రీ కుమారుని కని అతనికి సమ్సోను అను పేరు పెట్టెను. ఆ బాలుడు ఎదిగినప్పుడు యెహోవా అతని నాశీర్వదించెను.

ఆదికాండము 32:30; నిర్గమకాండము 33:20; ద్వితీయోపదేశకాండము 4:38; ద్వితీయోపదేశకాండము 5:26; యెషయా 6:5; యోహాను 1:18; యోహాను 5:37; ఆదికాండము 28:17; ఆదికాండము 43:18; ఆదికాండము 48:16; నిర్గమకాండము 3:6; నిర్గమకాండము 24:10; నిర్గమకాండము 24:11; ద్వితీయోపదేశకాండము 5:24; యెహోషువ 5:13; న్యాయాధిపతులు 6:22; న్యాయాధిపతులు 13:6; మత్తయి 17:6; లూకా 1:12; లూకా 5:8; లూకా 9:34;

## వచనము 25

మరియు యెహోవా ఆత్మ జొర్యాకును ఎష్తాయోలుకును మధ్యనున్న మహనెదానులో అతని రేపుటకు మొదలుపెట్టెను.


ప్రసంగి 4:9; ప్రసంగి 4:10; 1 కొరింథీయులకు 12:21; ఆదికాండము 4:4; ఆదికాండము 4:5; కీర్తనలు 86:17; కీర్తనలు 25:14; కీర్తనలు 27:13; సామెతలు 3:32; యోహాను 14:20; యోహాను 14:23; యోహాను 15:15; లేవీయకాండము 9:24; న్యాయాధిపతులు 6:22; న్యాయాధిపతులు 13:16; సామెతలు 31:26;

BIBLE Nestam
*Disciples of JESUS*

# న్యాయాధిపతులు

# అధ్యాయము 14

# తెలుగు రిఫరెన్స్ బైబిలు




**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

## వచనము 1

సమ్సోను తిమ్నాతునకు వెళ్లి తిమ్నాతులో ఫిలిష్తీయుల కుమార్తెలలో ఒకతెను చూచెను.

హెబ్రీయులకు 11:32; 1 సమూయేలు 3:19; లూకా 1:80; లూకా 2:52; ఆదికాండము 21:20; ఆదికాండము 49:16; ద్వితీయోపదేశకాండము 33:22; 1 సమూయేలు 2:21; లూకా 1:66; లూకా 2:40;

## వచనము 2

అతడు తిరిగివచ్చి తిమ్నాతులో ఫిలిష్తీయుల కుమార్తెలలో ఒకతెను చూచితిని, మీరు ఆమెను నాకిచ్చి పెండ్లి చేయవలెనని తన తలిదండ్రులతో అనగా

న్యాయాధిపతులు 3:10; న్యాయాధిపతులు 6:34; న్యాయాధిపతులు 11:29; 1 సమూయేలు 11:6; మత్తయి 4:1; యోహాను 3:34; న్యాయాధిపతులు 18:12; న్యాయాధిపతులు 18:11; యెహోషువ 15:33; ఆదికాండము 21:20; ఆదికాండము 49:16; ద్వితీయోపదేశకాండము 33:22; యెహోషువ 19:41; న్యాయాధిపతులు 14:6; న్యాయాధిపతులు 14:19; న్యాయాధిపతులు 16:31; న్యాయాధిపతులు 18:2; 1 సమూయేలు 16:13; 1 దినవృత్తాంతములు 2:53; 1 దినవృత్తాంతములు 4:2; 1 దినవృత్తాంతములు 12:18; నెహెమ్యా 11:29; కీర్తనలు 51:11; యెహెజ్కేలు 2:2; లూకా 1:66; లూకా 1:80;

## వచనము 3

వారు నీ స్వజనుల కుమార్తెలలోనేగాని నా జనులలోనేగాని స్త్రీ లేదనుకొని, సున్నతిపొందని ఫిలిష్తీయులలోనుండి కన్యను తెచ్చుకొనుటకు వెళ్లుచున్నావా? అని అతని నడిగిరి. అందుకు సమ్సోను ఆమె నాకిష్టమైనది గనుక ఆమెను నాకొరకు తెప్పించుమని తన తండ్రితో చెప్పెను.

ఆదికాండము 38:12; ఆదికాండము 38:13; యెహోషువ 15:10; యెహోషువ 19:43; ఆదికాండము 6:2; ఆదికాండము 34:1; ఆదికాండము 34:2; 2 సమూయేలు 11:2; యోబు 31:1; కీర్తనలు 119:37; 1 యోహాను 2:16; ఆదికాండము 49:17; 2 దినవృత్తాంతములు 28:18; యెహెజ్కేలు 25:15;

## వచనము 4

అయితే ఫిలిష్తీయులకేమైన చేయుటకై యెహోవాచేత అతడు రేపబడెనన్న మాట అతని తలిదండ్రులు తెలిసికొనలేదు. ఆ కాలమున ఫిలిష్తీయులు ఇశ్రాయేలీయులను ఏలుచుండిరి.

ఆదికాండము 21:21; ఆదికాండము 24:2; ఆదికాండము 24:3; ఆదికాండము 34:4; ఆదికాండము 38:6; 2 రాజులు 14:9; ఆదికాండము 38:2; ద్వితీయోపదేశకాండము 21:11; యెహోషువ 19:43; ప్రసంగి 2:10; యిర్మీయా 29:6;

## వచనము 5

అప్పుడు సమ్సోను తన తలిదండ్రులతోకూడ తిమ్నాతునకు పోయి, తిమ్నాతు ద్రాక్షతోటలవరకు వచ్చినప్పుడు, కొదమసింహము అతని యెదుటికి బొబ్బరించుచు వచ్చెను.

ఆదికాండము 13:8; ఆదికాండము 21:3; ఆదికాండము 21:4; ఆదికాండము 21:27; న్యాయాధిపతులు 15:18; ఆదికాండము 34:14; నిర్గమకాండము 34:12-16; ద్వితీయోపదేశకాండము 7:2; ద్వితీయోపదేశకాండము 7:3; 1 సమూయేలు 14:6; 1 సమూయేలు 17:26; 1 సమూయేలు 17:36; 1 సమూయేలు 31:4; 2 సమూయేలు 1:20; నిర్గమకాండము 21:8; ద్వితీయోపదేశకాండము 21:11; 1 రాజులు 9:12;

## వచనము 6

యెహోవా ఆత్మ అతనిని ప్రేరేపింపగా అతనిచేతిలో ఏమియు లేకపోయినను, ఒకడు మేకపిల్లను చీల్చునట్లు అతడు దానిని చీల్చెను. అతడు తాను చేసినది తన తండ్రితోనైనను తల్లితోనైనను చెప్పలేదు.

యెహోషువ 11:20; 1 రాజులు 12:15; 2 రాజులు 6:33; 2 దినవృత్తాంతములు 10:15; 2 దినవృత్తాంతములు 22:7; 2 దినవృత్తాంతములు 25:20; కీర్తనలు 115:3; న్యాయాధిపతులు 13:1; న్యాయాధిపతులు 15:11; ద్వితీయోపదేశకాండము 28:48; ఆదికాండము 43:18; ద్వితీయోపదేశకాండము 28:43; న్యాయాధిపతులు 3:3; న్యాయాధిపతులు 15:7; దానియేలు 6:4;

## వచనము 7

అతడు అక్కడికి వెళ్లి ఆ స్త్రీతో మాటలాడినప్పుడు ఆమెయందు సమ్సోనుకు ఇష్టము కలిగెను.

యెహోషువ 15:10; 1 సమూయేలు 17:35; 2 సమూయేలు 23:20; 1 దినవృత్తాంతములు 11:22; కీర్తనలు 91:13; యిర్మీయా 2:15; హెబ్రీయులకు 11:33; 1 పేతురు 5:8;

## వచనము 8

కొంతకాలమైన తరువాత అతడు ఆమెను తీసికొని వచ్చుటకు తిరిగి వెళ్లుచుండగా, ఆ సింహపు కళేబరమును చూచుటకై ఆవైపు తిరిగినప్పుడు, సింహపు కళేబరములో తేనెటీగల గుంపును తేనెయు కనబడగా

న్యాయాధిపతులు 3:10; న్యాయాధిపతులు 11:29; న్యాయాధిపతులు 13:25; 1 సమూయేలు 11:6; న్యాయాధిపతులు 15:8; న్యాయాధిపతులు 15:15; న్యాయాధిపతులు 16:30; 1 సమూయేలు 17:34-37; 1 సమూయేలు 17:46; జెకర్యా 4:6; 1 యోహాను 3:8; యెషయా 42:2; మత్తయి 11:29; ద్వితీయోపదేశకాండము 33:22; న్యాయాధిపతులు 14:19; న్యాయాధిపతులు 15:14; 1 సమూయేలు 10:16; 1 సమూయేలు 14:1; 1 సమూయేలు 16:13; 1 సమూయేలు 17:35; 2 సమూయేలు 23:20; 1 దినవృత్తాంతములు 11:22; కీర్తనలు 91:13; హెబ్రీయులకు 11:33;

## వచనము 9

అతడు ఆ తేనె చేతనుంచుకొని తినుచు వెళ్లుచు తన తలిదండ్రులయొద్దకు వచ్చి వారికి కొంత నియ్యగా వారును తినిరి. అయితే తాను సింహపు కళేబరములోనుండి ఆ తేనెను తీసిన సంగతి వారికి తెలియజేయలేదు.

ఈ వచనమునకు రిఫరెన్స్ లు లేవు

## వచనము 10

అంతట అతని తండ్రి ఆ స్త్రీని చూడబోయినప్పుడు సమ్సోను విందుచేసెను. అచ్చటి పెండ్లికుమారులు అట్లు చేయుట మర్యాద.

ఆదికాండము 29:21; మత్తయి 1:20; ఆదికాండము 24:55; కీర్తనలు 81:16; సామెతలు 25:16;

## వచనము 11

వారు అతని చూచినప్పుడు అతనియొద్ద నుండుటకు ముప్పదిమంది స్నేహితులను తోడుకొనివచ్చిరి.

1 సమూయేలు 14:25-30; సామెతలు 25:15; కీర్తనలు 81:16; సామెతలు 25:16;

## వచనము 12

అప్పుడు సమ్సోను మీకిష్టమైనయెడల నేను మీ యెదుట ఒక విప్పుడు కథను వేసెదను; మీరు ఈ విందు జరుగు ఏడు దినములలోగా దాని భావమును నాకు తెలిపినయెడల నేను ముప్పది సన్నపు నారబట్టలను ముప్పది దుస్తులను మీకిచ్చెదను.

ఆదికాండము 29:22; ఎస్తేరు 1:7-22; ప్రసంగి 10:19; మత్తయి 22:2-4; యోహాను 2:9; ప్రకటన 19:9; ఆదికాండము 21:8; ఆదికాండము 29:27; ఎస్తేరు 2:18; మార్కు 2:19; లూకా 5:34; యోహాను 3:29;

## వచనము 13

మీరు దాని నాకు తెలుపలేక పోయినయెడల మీరు ముప్పది సన్నపు నారబట్టలను ముప్పది దుస్తులను నాకియ్యవలెనని వారితో చెప్పగా వారు మేము ఒప్పుకొందుము, నీ విప్పుడు కథను వేయుమని అతనితో చెప్పిరి.

1 సమూయేలు 10:23; 1 సమూయేలు 16:6; మత్తయి 9:15; యోహాను 3:29; యోబు 41:6; పరమగీతము 8:13; మార్కు 2:19; లూకా 5:34;

## వచనము 14

కాగా అతడు బలమైనదానిలోనుండి తీపి వచ్చెను, తిను దానిలోనుండి తిండి వచ్చెను అనెను. మూడు దినములలోగా వారు ఆ విప్పుడు కథ భావమును చెప్పలేకపోయిరి.

1 రాజులు 10:1; కీర్తనలు 49:4; సామెతలు 1:6; యెహెజ్కేలు 17:2; యెహెజ్కేలు 20:49; మత్తయి 13:13; మత్తయి 13:34; లూకా 14:7; యోహాను 16:29; 1 కొరింథీయులకు 13:12; ఆదికాండము 29:27; ఆదికాండము 29:28; 2 దినవృత్తాంతములు 7:8; మత్తయి 27:28;

మార్కు 14:51; మార్కు 14:52; ఆదికాండము 45:22; 2 రాజులు 5:5; 2 రాజులు 5:22; మత్తయి 6:19; యాకోబు 5:2; ఆదికాండము 21:8; మత్తయి 13:24;

## వచనము 15

ఏడవ దినమున వారు సమ్సోను భార్యతో ఇట్లనిరి నీ పెనిమిటి ఆ విప్పుడు కథ భావమును మాకు తెలుపునట్లు అతని లాలనచేయుము, లేనియెడల మేము అగ్నివేసి నిన్ను నీ తండ్రి యింటివారిని కాల్చివేసెదము; మా ఆస్తిని స్వాధీనపరచుకొనుటకే మమ్మును పిలిచితిరా? అనిరి.

మత్తయి 13:24;

## వచనము 16

కాబట్టి సమ్సోను భార్య అతని పాదములయొద్ద పడి యేడ్చుచు నీవు నన్ను ద్వేషించితివి గాని ప్రేమింపలేదు. నీవు నా జనులకు ఒక విప్పుడు కథను వేసితివి, దాని నాకు తెలుపవైతివి అనగా అతడు నేను నా తలిదండ్రులకైనను దాని తెలుపలేదు, నీకు తెలుపుదునా? అనినప్పుడు ఆమె వారి విందు దినములు ఏడింటను అతనియొద్ద ఏడ్చుచువచ్చెను.

ఆదికాండము 3:15; ద్వితీయోపదేశకాండము 8:15; ద్వితీయోపదేశకాండము 8:16; 1 రాజులు 17:6; 2 దినవృత్తాంతములు 20:2; 2 దినవృత్తాంతములు 20:25; యెషయా 53:10-12; రోమీయులకు 5:3-5; రోమీయులకు 8:37; 2 కొరింథీయులకు 4:17; 2 కొరింథీయులకు 12:9; 2 కొరింథీయులకు 12:10; ఫిలిప్పీయులకు 1:12-20; హెబ్రీయులకు 2:14; హెబ్రీయులకు 2:15; హెబ్రీయులకు 12:10; హెబ్రీయులకు 12:11; యాకోబు 1:2-4; 1 పేతురు 2:24; సామెతలు 24:7; మత్తయి 13:11; అపోస్తలుల కార్యములు 8:31;

## వచనము 17

ఏడవ దినమున ఆమె అతని తొందరపెట్టినందున అతడు ఆమెకు దాని తెలియజేయగా ఆమె తన జనులకు ఆ విప్పుడు కథను తెలిపెను.

న్యాయాధిపతులు 14:17; న్యాయాధిపతులు 16:5; ఆదికాండము 3:1-6; సామెతలు 1:11; సామెతలు 5:3; సామెతలు 6:26; మీకా 7:5; న్యాయాధిపతులు 12:1; న్యాయాధిపతులు 15:6; న్యాయాధిపతులు 15:3; ఎస్తేరు 4:14; ప్రసంగి 10:13; 1 కొరిందీయులకు 2:4;

## వచనము 18

ఏడవ దినమున సూర్యుడు అస్తమింపక మునుపు ఆ ఊరివారు తేనెకంటె తీపియైనదేది? సింహముకంటె బలమైనదేది? అని అతనితో అనగా అతడు నా దూడతో దున్నకపోయినయెడల నా విప్పుడు కథను విప్పలేకయుందురని వారితో చెప్పెను.

న్యాయాధిపతులు 16:15; ఆదికాండము 2:24; న్యాయాధిపతులు 15:2;

## వచనము 19

యెహోవా ఆత్మ అతనిమీదికి మరల రాగా అతడు అష్కెలోనుకు పోయి వారిలో ముప్పదిమందిని చంపి వారి సొమ్మును దోచుకొని తన విప్పుడు కథ భావమును చెప్పినవారికి బట్టలనిచ్చెను.

న్యాయాధిపతులు 16:6; న్యాయాధిపతులు 16:13; న్యాయాధిపతులు 16:16; ఆదికాండము 3:6; యోబు 2:9; సామెతలు 7:21; లూకా 11:8; లూకా 18:4; లూకా 18:5; సామెతలు 2:16; సామెతలు 2:17; న్యాయాధిపతులు 14:15;

## వచనము 20

అతడు కోపించి తన తండ్రి యింటికి వెళ్లగా అతని భార్య అతడు స్నేహితునిగా భావించుకొనిన అతని చెలికాని కియ్యబడెను.


2 సమూయేలు 1:23; కీర్తనలు 81:16; సామెతలు 30:30; యెహెజ్కేలు 1:10;

BIBLE Nestam
*Disciples of JESUS*

# న్యాయాధిపతులు

# అధ్యాయము 15

# తెలుగు రిఫరెన్స్ బైబిలు




**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

వచనము 1

కొన్నిదినములైన తరువాత గోధుమల కోతకాలమున సమ్సోను మేకపిల్ల ఒకటి తీసికొని తన భార్యను చూడవచ్చి అంతఃపురములోనున్న నా భార్యయొద్దకు నేను పోదుననుకొనగా

న్యాయాధిపతులు 14:6; న్యాయాధిపతులు 3:10; న్యాయాధిపతులు 13:25; న్యాయాధిపతులు 15:14; 1 సమూయేలు 11:6; ఆదికాండము 45:22; ద్వితీయోపదేశకాండము 33:22; న్యాయాధిపతులు 6:34; న్యాయాధిపతులు 15:7; న్యాయాధిపతులు 16:30; 1 సమూయేలు 18:27; 2 సమూయేలు 1:20; 2 సమూయేలు 2:21; 2 దినవృత్తాంతములు 14:14;

వచనము 2

ఆమె తండ్రి లోపలికి అతని వెళ్లనియ్యక నిశ్చయముగా నీవు ఆమెను ద్వేషించితివనుకొని నీ స్నేహితునికి ఆమెను ఇచ్చితిని; ఆమె చెల్లెలు ఆమెకంటె చక్కనిదికాదా? ఆమెకు ప్రతిగా ఈమె నీకుండవచ్చును చిత్తగించుమనెను.

న్యాయాధిపతులు 15:2; కీర్తనలు 55:12; కీర్తనలు 55:13; యిర్మీయా 9:5; మీకా 7:5; మత్తయి 26:49; మత్తయి 26:50; యోహాను 3:29; యోహాను 13:18; ఆదికాండము 38:20; 1 సమూయేలు 18:19; 2 సమూయేలు 13:3;

వచనము 3

అప్పుడు సమ్సోను నేను ఫిలిష్తీయులకు హాని చేసినయెడల వారి విషయములో నేనిప్పుడు నిరపరాధినై యుందునని వారితో చెప్పి

ఆదికాండము 38:17; లూకా 15:29; ఆదికాండము 6:4; ఆదికాండము 29:21; ద్వితీయోపదేశకాండము 22:13; న్యాయాధిపతులు 19:3;

వచనము 4

పోయి మూడు వందల నక్కలను పట్టుకొని దివిటీలను తెప్పించి తోక తట్టు తోకను త్రిప్పి రెండేసి తోకలమధ్యను ఒక్కొక్క దివిటీ కట్టి

న్యాయాధిపతులు 14:16; న్యాయాధిపతులు 14:20; అపోస్తలుల కార్యములు 26:9; న్యాయాధిపతులు 14:20; ఆదికాండము 38:14; ద్వితీయోపదేశకాండము 22:13;

వచనము 5

ఆ దివిటీలో అగ్ని మండచేసి ఫిలిష్తీయుల గోధుమ చేలలోనికి వాటిని పోనిచ్చి పనల కుప్పలను పైరును ద్రాక్షతోటలను ఒలీవతోటలను తగులబెట్టెను.

న్యాయాధిపతులు 14:15; ఆదికాండము 34:13;

వచనము 6

ఫిలిష్తీయులు ఇది ఎవడు చేసినదని చెప్పుకొనుచు, తిమ్నాయుని అల్లుడైన సమ్సోను భార్యను ఆమె తండ్రి తీసికొని అతని స్నేహితునికిచ్చెను గనుక అతడే చేసియుండెనని చెప్పిరి. కాబట్టి ఫిలిష్తీయులు ఆమెను ఆమె తండ్రిని అగ్నితో కాల్చిరి.

1 రాజులు 20:10; యెషయా 40:12; యెహెజ్కేలు 13:9; రూతు 2:15-16; కీర్తనలు 63:10; పరమగీతము 2:15; విలాపవాక్యములు 5:18; నిర్గమకాండము 22:6; 2 సమూయేలు 14:30;

వచనము 7

అప్పుడు సమ్సోను మీరు ఈలాగున చేసినయెడల నేను మీమీద పగతీర్చుకొనిన తరువాతనే చాలించెదనని చెప్పి

నిర్గమకాండము 22:6; 2 సమూయేలు 14:30;

వచనము 8

తొడలతో తుంట్లను విరుగగొట్టి వారిని బహుగా హతము చేసెను. అటుపిమ్మట వెళ్లి ఏతాము బండసందులో నివసించెను.

న్యాయాధిపతులు 12:1; న్యాయాధిపతులు 14:15; సామెతలు 22:8; 1 దెస్సలోనీకయులకు 4:6; ఎస్తేరు 4:14;

వచనము 9

అప్పుడు ఫిలిష్తీయులు బయలుదేరి యూదాదేశములో దిగి చెదరి, లేహీలో దోపిడికొరకై దండు కూర్చిరి.

న్యాయాధిపతులు 14:4; న్యాయాధిపతులు 14:19; రోమీయులకు 12:19; ఎస్తేరు 7:10; జెకర్యా 6:8;

## వచనము 10

యూదావారు మీరేల మా మీదికి వచ్చితిరని అడుగగా ఫిలిష్తీయులు సమ్సోను మాకు చేసినట్లు మేము అతనికి చేయవలెనని అతని కట్టుటకే వచ్చితిమనిరి.

యెషయా 25:10; యెషయా 63:3; యెషయా 63:6; ద్వితీయోపదేశకాండము 33:22; న్యాయాధిపతులు 14:6; న్యాయాధిపతులు 16:24; న్యాయాధిపతులు 16:30; 1 సమూయేలు 23:25; 2 దినవృత్తాంతములు 11:6; యోబు 16:14; కీర్తనలు 108:13;

## వచనము 11

అందుకు యూదా జనులలో మూడువేలమంది ఏతాములోని బండయొద్దకు పోయి సమ్సోనును చూచి ఫిలిష్తీయులు మనకు ఏలికలని నీకు తెలియదా? నీవు మాకేమి చేసితివని చెప్పగా అతడు వారు నాకెట్లు చేసిరో అట్లే నేను వారికి చేసితిననెను.

న్యాయాధిపతులు 15:17; న్యాయాధిపతులు 15:19;

## వచనము 12

అందుకు వారు మేము ఫిలిష్తీయులచేతికి అప్పగించుటకు నిన్ను కట్టవచ్చితిమని అతనితో అనగా సమ్సోను మీరు నామీద పడకుండునట్లు నాతో ప్రమాణము చేయుడనెను.

ఈ వచనమునకు రిఫరెన్స్ లు లేవు

## వచనము 13

అందుకు వారు ఆలాగు కాదు, నిశ్చయముగా మేము నిన్ను చంపముగాని నిన్ను గట్టిగా కట్టి వారిచేతికి మేము అప్పగించెదమని చెప్పి రెండు క్రొత్త తాళ్లచేత అతని కట్టి ఆ బండయొద్దనుండి అతని తీసికొనివచ్చిరి.

1 దినవృత్తాంతములు 4:32; న్యాయాధిపతులు 13:1; న్యాయాధిపతులు 14:4; ద్వితీయోపదేశకాండము 28:13; ద్వితీయోపదేశకాండము 28:47; ద్వితీయోపదేశకాండము 28:48; కీర్తనలు 106:41; ద్వితీయోపదేశకాండము 28:43; 1 రాజులు 20:4; సామెతలు 24:29; ప్రకటన 8:10;

## వచనము 14

అతడు లేహీకి వచ్చువరకు ఫిలిష్తీయులు అతనిని ఎదుర్కొని కేకలు వేయగా, యెహోవా ఆత్మ అతనిమీదికి బలముగా వచ్చినందున అతని చేతులకు కట్టబడిన తాళ్లు అగ్నిచేత కాల్చబడిన జనుపనారవలె నాయెను; సంకెళ్లును అతని చేతులమీదనుండి విడిపోయెను.

మత్తయి 27:2; అపోస్తలుల కార్యములు 7:25; న్యాయాధిపతులు 8:21; 1 రాజులు 2:25; 1 రాజులు 2:34; ద్వితీయోపదేశకాండము 28:43;

## వచనము 15

అతడు గాడిదయొక్క పచ్చి దవడ యెముకను కనుగొని చెయ్యి చాచి పట్టుకొని దానిచేత వెయ్యిమంది మనుష్యులను చంపెను.

అపోస్తలుల కార్యములు 21:33;

## వచనము 16

అప్పుడు సమ్సోను గాడిద దవడ యెముకతో ఒక కుప్పను రెండు కుప్పలను నేను చంపియున్నాను గాడిద దవడ యెముకతో వెయ్యిమంది నరులను చంపియున్నాను అనెను.

న్యాయాధిపతులు 5:30; న్యాయాధిపతులు 16:24; నిర్గమకాండము 14:3; నిర్గమకాండము 14:5; 1 సమూయేలు 4:5; యోబు 20:5; మీకా 7:8; న్యాయాధిపతులు 3:10; న్యాయాధిపతులు 14:6; న్యాయాధిపతులు 14:19; జెకర్యా 4:6; న్యాయాధిపతులు 16:9; న్యాయాధిపతులు 16:12; 1 సమూయేలు 17:35; కీర్తనలు 18:34; కీర్తనలు 118:11; ఫిలిప్పీయులకు 4:3; నిర్గమకాండము 32:17; న్యాయాధిపతులు 6:34; 2 సమూయేలు 23:10; కీర్తనలు 51:11; యెషయా 1:31; 2 కొరింథీయులకు 10:4; హెబ్రీయులకు 11:34;

## వచనము 17

అతడు చెప్పుట చాలించిన తరువాత ఆ దవడ యెముకను చేతినుండి పారవేసి ఆ చోటికి రామత్లెహీ అను పేరు పెట్టెను.

న్యాయాధిపతులు 3:31; న్యాయాధిపతులు 4:21; న్యాయాధిపతులు 7:16; లేవీయకాండము 26:8; యెహోషువ 23:10; 1 సమూయేలు 14:6; 1 సమూయేలు 14:14; 1 సమూయేలు 17:49; 1 సమూయేలు 17:50; 1 కొరింఁదీయులకు 1:27; 1 కొరింఁదీయులకు 1:28; ద్వితీయోపదేశకాండము 33:22; న్యాయాధిపతులు 14:6; న్యాయాధిపతులు 16:30; 1 సమూయేలు 17:40; 1 కొరింఁదీయులకు 1:25;

## వచనము 18

అప్పుడతడు మిక్కిలి దప్పిగొనినందున యెహోవాకు మొఱ్ఱపెట్టి నీవు నీ సేవకుని చేతివలన ఈ గొప్ప రక్షణను దయచేసిన తరువాత నేనిప్పుడు దప్పిచేతను చచ్చి, సున్నతి పొందనివారి చేతిలోనికి పడవలెనా? అని వేడుకొనగా

న్యాయాధిపతులు 16:24; 1 సమూయేలు 17:40; 1 కొరింఁదీయులకు 1:25;

## వచనము 19

దేవుడు లేహీలోనున్న ఒక గోతిని చీల్చెను, దానినుండి నీళ్లు బయలుదేరెను. అతడు త్రాగిన తరువాత ప్రాణము తెప్పరిల్లి బ్రదికెను. కాబట్టి దానిపేరు నేటివరకు ఏన్హక్కోరె అనబడెను; అది లేహీలో నున్నది.

న్యాయాధిపతులు 15:9;

## వచనము 20

అతడు ఫిలిష్తీయుల దినములలో ఇరువదియేండ్లు ఇశ్రాయేలీయులకు న్యాయాధిపతియై యుండెను.

న్యాయాధిపతులు 8:4; కీర్తనలు 22:14; కీర్తనలు 22:15; యోహాను 19:28; 2 కొరింఁదీయులకు 4:8; 2 కొరింఁదీయులకు 4:9; కీర్తనలు 3:7; కీర్తనలు 3:8; కీర్తనలు 18:31-40; ఆదికాండము 32:31; 2 కొరింఁదీయులకు 12:7; 2 కొరింఁదీయులకు 12:8; ఆదికాండము 12:12; ఆదికాండము 12:13; ఆదికాండము 20:11; 1 సమూయేలు 27:1; 2 కొరింఁదీయులకు 1:8; 2 కొరింఁదీయులకు


1:9; హెబ్రీయులకు 11:32; 1 సమూయేలు 17:26; 1 సమూయేలు 17:36; 2 సమూయేలు 1:20; ఆదికాండము 45:7; న్యాయాధిపతులు 14:3; న్యాయాధిపతులు 16:2; 1 సమూయేలు 14:6; 2 సమూయేలు 23:10; 1 రాజులు 17:6; 1 దినవృత్తాంతములు 10:4; కీర్తనలు 107:5; సామెతలు 25:25; యెషయా 41:17; యిర్మీయా 48:18; హోషేయ 2:3;

BIBLE Nestam
*Disciples of JESUS*

# న్యాయాధిపతులు

# అధ్యాయము 16

# తెలుగు రిఫరెన్స్ బైబిలు



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

## వచనము 1

తరువాత సమ్సోను గాజాకు వెళ్లి వేశ్య నొకతెను చూచి ఆమెయొద్ద చేరెను.

యెషయా 44:3; ఆదికాండము 45:27; 1 సమూయేలు 30:12; యెషయా 40:26; యెషయా 41:17; యెషయా 41:18; ఆదికాండము 16:13; ఆదికాండము 22:14; ఆదికాండము 28:19; ఆదికాండము 30:30; నిర్గమకాండము 17:15; కీర్తనలు 34:6; కీర్తనలు 120:1; న్యాయాధిపతులు 15:9; 1 రాజులు 17:6; కీర్తనలు 107:5; సామెతలు 25:25;

## వచనము 2

సమ్సోను అక్కడికి వచ్చెనని గాజావారికి తెలిసినప్పుడు వారు మాటు పెట్టి రేపు తెల్లవారిన తరువాత అతని చంపుదమనుకొని పట్టణపు ద్వారమునొద్ద ఆ రాత్రి అంతయు పొంచియుండిరి.

న్యాయాధిపతులు 13:1; న్యాయాధిపతులు 13:5; న్యాయాధిపతులు 16:31; ఆదికాండము 49:16; ఆదికాండము 49:17;

## వచనము 3

సమ్సోను మధ్యరాత్రివరకు పండుకొని మధ్యరాత్రి లేచి పట్టణపు తలుపులను వాటి రెండు ద్వారబంధములను పట్టుకొని వాటి అడ్డకఱ్ఱతోటి వాటిని ఊడబెరికి తన భుజములమీద పెట్టుకొని హెబ్రోనుకు ఎదురుగానున్న కొండకొనకు వాటిని తీసికొనిపోయెను.

ఆదికాండము 10:19; యెహోషువ 15:47; ఆదికాండము 38:16-18; ఎజ్రా 9:1; ఎజ్రా 9:2; ఆదికాండము 3:6; ఆదికాండము 38:2; యెహోషువ 10:41; న్యాయాధిపతులు 1:18; 1 సమూయేలు 6:17; 1 రాజులు 4:24; సామెతలు 7:8; 1 కొరింథీయులకు 6:16;

## వచనము 4

పిమ్మట అతడు శోరేకు లోయలోనున్న దెలీలా అను స్త్రీని మోహింపగా

1 సమూయేలు 19:11; 1 సమూయేలు 23:26; కీర్తనలు 118:10-12; అపోస్తలుల కార్యములు 9:24; 2 కొరింథీయులకు 11:32; 2 కొరింథీయులకు 11:33; న్యాయాధిపతులు 15:18; మత్తయి 21:38; మత్తయి 27:1; అపోస్తలుల కార్యములు 23:15; ఆదికాండము 3:6; నిర్గమకాండము

14:3; న్యాయాధిపతులు 1:18; 1 సమూయేలు 23:7; 1 రాజులు 22:3; 2 రాజులు 8:7; కీర్తనలు 59:1;

### వచనము 5

ఫిలిష్తీయుల సర్దారులు ఆమెయొద్దకు వచ్చి ఆమెతో నీవు అతని లాలనచేసి అతని గొప్ప బలము దేనిలోనున్నదో, మేమేలాగు అతని గెలువవచ్చునో తెలిసికొనుము; మేము అతని బంధించి అతని గర్వము అణుపుదుము, అప్పుడు మాలో ప్రతివాడును వెయ్యిన్ని నూరు వెండి నాణములను నీకిచ్చెదమని చెప్పిరి.

కీర్తనలు 107:16; యెషయా 63:1-5; మీకా 2:13; అపోస్తలుల కార్యములు 2:24; న్యాయాధిపతులు 16:20; 1 సమూయేలు 23:7; కీర్తనలు 59:1; అపోస్తలుల కార్యములు 9:24;

### వచనము 6

కాబట్టి దెలీలా నీ మహాబలము దేనిలోనున్నదో నిన్ను దేనిచేత కట్టి బాధింపవచ్చునో నాకు దయచేసి తెలుపుమని సమ్సోనుతో ననగా

1 రాజులు 11:1; నెహెమ్యా 13:26; సామెతలు 22:14; సామెతలు 23:27; సామెతలు 26:11; సామెతలు 27:22; 1 కొరింథీయులకు 10:6; సంఖ్యాకాండము 13:23; 1 రాజులు 11:2; సామెతలు 5:4; సామెతలు 23:28; యెషయా 5:2;

### వచనము 7

సమ్సోను ఏడు నిరవంజి చువ్వలతో నన్ను బంధించినయెడల నేను బలహీనుడనై సామాన్య మనుష్యులలో ఒకనివలె అవుదునని ఆమెతో చెప్పెను.

న్యాయాధిపతులు 3:3; యెహోషువ 13:3; 1 సమూయేలు 29:6; న్యాయాధిపతులు 14:15; సామెతలు 2:16-19; సామెతలు 5:3-11; సామెతలు 6:24-26; సామెతలు 7:21-27; 1 కొరింథీయులకు 6:15-18; న్యాయాధిపతులు 17:2; ఆదికాండము 33:16; సంఖ్యాకాండము 22:17; సంఖ్యాకాండము 22:18; మీకా 7:3; మత్తయి 26:15; 1 తిమోతి 6:9; 1 తిమోతి 6:10;

న్యాయాధిపతులు 16:18; 1 సమూయేలు 6:16; యోబు 31:9; మీకా 7:5; 1 కొరింథీయులకు 2:4;

## వచనము 8

ఫిలిష్తీయుల సర్దారులు ఏడు నిరవంజి చువ్వలను ఆమెయొద్దకు తీసికొనిరాగా ఆమె వాటితో అతని బంధించెను.

కీర్తనలు 12:2; సామెతలు 6:26; సామెతలు 7:21; సామెతలు 22:14; సామెతలు 26:28; యిర్మీయా 9:2-5; మీకా 7:2; మీకా 7:5; న్యాయాధిపతులు 14:17; నెహెమ్యా 6:4;

## వచనము 9

మాటుననుండువారు ఆమెతో అంతఃపురములో దిగియుండిరి గనుక ఆమె సమ్సోనూ, ఫిలిష్తీయులు నీమీద పడుచున్నారని అతనితో అనగా, అతడు అగ్ని తగిలిన నూలు రీతిగా ఆ తడపలను తెంపెను గనుక అతని బలము తెలియబడలేదు.

న్యాయాధిపతులు 16:10; 1 సమూయేలు 19:17; 1 సమూయేలు 21:2; 1 సమూయేలు 21:3; 1 సమూయేలు 27:10; సామెతలు 12:19; సామెతలు 17:7; రోమీయులకు 3:8; గలతీయులకు 6:7; కొలొస్సయులకు 3:9;

## వచనము 10

అప్పుడు దెలీలా ఇదిగో నీవు నన్ను ఎగతాళిచేసి నాతో అబద్ధమాడితివి, నిన్ను దేనిచేత బంధింపవచ్చునో దయచేసి నాకు తెలుపుమని సమ్సోనుతో చెప్పగా

ప్రసంగి 7:26; అపోస్తలుల కార్యములు 21:33;

## వచనము 11

అతడు పేనిన తరువాత పనికిపెట్టని క్రొత్తతాళ్లతో నన్ను బాగుగా బంధించినయెడల నేను బలహీనుడనై సామాన్య మనుష్యులలో ఒకనివలె అవుదునని ఆమెతో చెప్పెను

కీర్తనలు 58:9; న్యాయాధిపతులు 15:14; న్యాయాధిపతులు 16:20;

## వచనము 12

అంతట దెలీలా పేనబడిన క్రొత్త తాళ్లను తీసికొని వాటితో అతని బంధించి సమ్సోనూ, షిలిష్తీయులు నీమీద పడుచున్నారని అతనితో అనెను. అప్పుడు మాటున నుండువారు అంతఃపురములో నుండిరి. అతడు తన చేతులమీదనుండి నూలుపోగునువలె ఆ తాళ్లు తెంపెను.

న్యాయాధిపతులు 16:7; న్యాయాధిపతులు 16:13; న్యాయాధిపతులు 16:15-17; సామెతలు 23:7; సామెతలు 23:8; సామెతలు 24:28; యెహెజ్కేలు 33:31; లూకా 22:48; నెహెమ్యా 6:4; మత్తయి 2:16;

## వచనము 13

అప్పుడు దెలీలా ఇదివరకు నీవు నన్ను ఎగతాళిచేసి నాతో అబద్ధములాడితివి, నిన్ను దేనివలన బంధింపవచ్చునో నాకు తెలుపుమని సమ్సోనుతో చెప్పగా అతడు నీవు నా తల జడలు ఏడును అల్లిక అల్లినయెడల సరి అని ఆమెతో చెప్పెను.

సామెతలు 13:3; సామెతలు 13:5; సామెతలు 29:25; ఎఫెసీయులకు 4:25;

## వచనము 14

అంతట ఆమె మేకుతో దాని దిగగొట్టి సమ్సోనూ, ఫిలిష్తీయులు నీ మీద పడుచున్నారని అతనితో చెప్పినప్పుడు అతడు నిద్ర మేలుకొని మగ్గపు మేకును నేతను ఊడదీసికొనిపోయెను.

న్యాయాధిపతులు 15:14; అపోస్తలుల కార్యములు 21:33;

## వచనము 15

అప్పుడు ఆమె నాయందు నీకిష్టము లేనప్పుడు నేను నిన్ను ప్రేమించుచున్నానని నీవెందుకు చెప్పుచున్నావు? ఇదివరకు నీవు ముమ్మారు నన్ను ఎగతాళిచేసి నీ గొప్పబలము దేనిలోనున్నదో నాకు తెలుపకపోతివని అతనితో అనెను.

న్యాయాధిపతులు 14:17; న్యాయాధిపతులు 16:10;

## వచనము 16

ఆమె అనుదినమును మాటలచేత అత ని బాధించి తొందరపెట్టుచున్నందున అతడు ప్రాణము విసికి చావగోరెను.

ఎజ్రా 9:13; ఎజ్రా 9:14; కీర్తనలు 106:43; న్యాయాధిపతులు 16:20;

## వచనము 17

అప్పుడతడు తన అభిప్రాయమంతయు ఆమెకు తెలియజేసి నేను నా తల్లిగర్భమునుండి పుట్టినది మొలుకొని దేవునికి నాజీరు చేయబడినవాడనై యున్నాను, నా తలమీదికి మంగలకత్తి రాలేదు, నాకు క్షౌరము చేసినయెడల నా బలము నాలోనుండి తొలగిపోయి యితర మనుష్యులవలె అవుదునని ఆమెతో అనెను.

న్యాయాధిపతులు 14:16; సామెతలు 2:16; సామెతలు 5:3-14; ఆదికాండము 29:20; ద్వితీయోపదేశకాండము 6:5; 1 సమూయేలు 15:13; 1 సమూయేలు 15:14; 2 సమూయేలు 16:17; సామెతలు 23:26; పరమగీతము 8:6; పరమగీతము 8:7; యోహాను 14:15; యోహాను 14:21-24; యోహాను 15:10; 2 కొరింథీయులకు 5:14; 2 కొరింథీయులకు 5:15; 1 యోహాను 2:15; 1 యోహాను 2:16; 1 యోహాను 5:3; న్యాయాధిపతులు 16:10; నెహెమ్యా 6:4; సామెతలు 5:4; సామెతలు 7:21; సామెతలు 23:7; యెహెజ్కేలు 16:30; 2 కొరింథీయులకు 6:6; ఎఫెసీయులకు 4:15; యాకోబు 3:6;

## వచనము 18

అతడు తన అభిప్రాయమును తనకు తెలిపెనని దెలీలా యెరిగి, ఆమె వర్తమానము పంపి ఫిలిష్తీయుల సర్దారులను పిలిపించి యీసారికి రండి; ఇతడు తన అభిప్రాయమంతయు నాకు తెలిపెననెను. ఫిలిష్తీయుల సర్దారులు రూపాయిలనుచేత పట్టుకొని ఆమెయొద్దకు రాగా

సామెతలు 7:21-23; సామెతలు 7:26; సామెతలు 7:27; లూకా 11:8; లూకా 18:5; యోబు 21:4; యోనా 4:9; మార్కు 14:24; న్యాయాధిపతులు 14:17; యోబు 19:2; సామెతలు 1:10; యెహెజ్కేలు 16:30;

## వచనము 19

ఆమె తన తొడమీద అతని నిద్రబుచ్చి, ఒక మనుష్యుని పిలిపించి వానిచేత అతని తలమీది యేడు జడలను క్షౌరము చేయించి అతని బాధించుటకు మొదలుపెట్టెను. అప్పుడు అతనిలోనుండి బలము తొలగిపోయెను.

సామెతలు 12:23; సామెతలు 29:12; మీకా 7:5; న్యాయాధిపతులు 13:5; సంఖ్యాకాండము 6:5; అపోస్తలుల కార్యములు 18:18; సామెతలు 29:11; విలాపవాక్యములు 4:7; అపోస్తలుల కార్యములు 21:24;

## వచనము 20

ఆమె సమ్సోనూ, ఫిలిష్తీయులు నీమీద పడుచున్నారనగా అతడు నిద్రమేలుకొని యెప్పటియట్లు నేను బయలుదేరి విడజిమ్ముకొందుననుకొనెను. అయితే యెహోవా తనను ఎడబాసెనని అతనికి తెలియలేదు.

కీర్తనలు 62:9; సామెతలు 18:8; యిర్మీయా 9:4-6; న్యాయాధిపతులు 16:5; సంఖ్యాకాండము 22:7; 1 రాజులు 21:20; మత్తయి 26:15; ఎఫెసీయులకు 5:5; 1 తిమోతి 6:10; ప్రసంగి 7:26;

## వచనము 21

అప్పుడు ఫిలిష్తీయులు అతని పట్టుకొని అతని కన్నులను ఊడదీసి గాజాకు అతని తీసికొనివచ్చి యిత్తడి సంకెళ్లచేత అతని బంధించిరి.

సామెతలు 7:21-23; సామెతలు 7:26; సామెతలు 7:27; సామెతలు 23:33; సామెతలు 23:34; ప్రసంగి 7:26; సంఖ్యాకాండము 6:5; సామెతలు 5:9; సామెతలు 6:33; యోనా 1:5; హెబ్రీయులకు 11:34;

## వచనము 22

అతడు బందీగృహములో తిరగలి విసరువాడాయెను. అయితే అతడు క్షౌరము చేయబడిన తరువాత అతని తలవెండ్రుకలు తిరిగి మొలుచుటకు మొదలుపెట్టెను.

న్యాయాధిపతులు 16:3; న్యాయాధిపతులు 16:9; న్యాయాధిపతులు 16:14; ద్వితీయోపదేశకాండము 32:30; యెషయా 42:24; హోషేయ 7:9; సంఖ్యాకాండము 14:9; సంఖ్యాకాండము 14:42; సంఖ్యాకాండము 14:43; యెహోషువ 7:12; 1 సమూయేలు 16:14; 1 సమూయేలు 18:12; 1 సమూయేలు 28:14-16; 2 దినవృత్తాంతములు 15:2; యెషయా 59:1; యెషయా 59:2; యిర్మీయా 9:23; యిర్మీయా 9:24; మత్తయి 17:16; మత్తయి 17:20; 2 కొరింధీయులకు 3:5; నిర్గమకాండము 34:29; 1 సమూయేలు 20:25; 1 సమూయేలు 28:15; 2 దినవృత్తాంతములు 32:31; కీర్తనలు 51:11; సామెతలు 22:14; యిర్మీయా 51:38;

## వచనము 23

ఫిలిష్తీయుల సర్దారులు మన దేవత మన శత్రువైన సమ్సోనును మనచేతికి అప్పగించియున్నదని చెప్పుకొని, తమ దేవతయైన దాగోనుకు మహాబలి అర్పించుటకును పండుగ ఆచరించుటకును కూడుకొనిరి.

సామెతలు 5:22; సామెతలు 14:14; సామెతలు 2:19; 2 రాజులు 25:7; 2 దినవృత్తాంతములు 33:11; కీర్తనలు 107:10-12; కీర్తనలు 149:8; నిర్గమకాండము 11:5; యెషయా 47:2; మత్తయి 24:41; యెహోషువ 10:41; న్యాయాధిపతులు 1:18; 1 సమూయేలు 6:17; 1 సమూయేలు 11:2; 2 సమూయేలు 3:34; 1 దినవృత్తాంతములు 10:4; యోబు 20:5; కీర్తనలు 107:12; సామెతలు 7:26; సామెతలు 22:14; యిర్మీయా 39:7; విలాపవాక్యములు 5:13; మార్కు 14:46; లూకా 17:35; లూకా 22:53; లూకా 22:64; యోహాను 18:12; అపోస్తలుల కార్యములు 21:33;

## వచనము 24

జనులు సమ్సోనును చూచినప్పుడు మన దేశమును పాడుచేసినవాడును మనలో అనేకులను చంపినవాడునైన మన శత్రువుని మన దేవత మనచేతి కప్పగించియున్నదని చెప్పుకొనుచు తమ దేవతను స్తుతించిరి.

లేవీయకాండము 26:44; ద్వితీయోపదేశకాండము 32:36; కీర్తనలు 106:44; కీర్తనలు 106:45; కీర్తనలు 107:13; కీర్తనలు 107:14; ఆదికాండము 49:17; 1 దినవృత్తాంతములు 19:5;

## వచనము 25

వారి హృదయములు సంతోషముతో నిండియుండగా వారు మనము పరిహాసము చేయుటకు సమ్సోనును పిలిపించుదము రండని సమ్సోనును బందీగృహమునుండి పిలువనంపిరి. వారు అతని చూచి గుడి స్తంభముల మధ్యను అతని నిలువబెట్టి పరిహాసము చేయగా

1 సమూయేలు 5:2-5; యిర్మియా 2:11; మీకా 4:5; రోమీయులకు 1:23-25; 1 కొరింథీయులకు 8:4; 1 కొరింథీయులకు 8:5; 1 కొరింథీయులకు 10:20; యోబు 30:9; యోబు 30:10; కీర్తనలు 35:15; కీర్తనలు 35:16; సామెతలు 24:17; నిర్గమకాండము 32:6; న్యాయాధిపతులు 9:27; న్యాయాధిపతులు 10:6; 1 సమూయేలు 6:16; 1 సమూయేలు 30:16; 1 సమూయేలు 31:9; 2 సమూయేలు 1:20; 1 దినవృత్తాంతములు 10:4; 1 దినవృత్తాంతములు 10:9; యెషయా 44:11; యెషయా 45:11; యెహెజ్కేలు 31:11; దానియేలు 1:2; దానియేలు 3:2; దానియేలు 5:4; దానియేలు 5:23; హోషేయ 2:5; ఆమోసు 6:13; యాకోబు 5:13; ప్రకటన 11:10;

## వచనము 26

సమ్సోను తనచేతిని పట్టుకొనిన బంటుతో ఇట్లనెను ఈ గుడికి ఆధారముగానున్న స్తంభములను నన్ను తడవనిచ్చి విడువుము, నేను వాటిమీద ఆనుకొందును.

ద్వితీయోపదేశకాండము 32:27; యెషయా 37:20; యెహెజ్కేలు 20:14; దానియేలు 5:4; దానియేలు 5:23; హబక్కూకు 1:16; ప్రకటన 11:10; న్యాయాధిపతులు 15:8; న్యాయాధిపతులు 15:16; సంఖ్యాకాండము 31:2; న్యాయాధిపతులు 15:14; 1 సమూయేలు 31:9; 2 సమూయేలు 1:20; 1 దినవృత్తాంతములు 10:9; దానియేలు 1:2;

## వచనము 27

ఆ గుడి స్త్రీ పురుషులతో నిండియుండెను, ఫిలిష్తీయుల సర్దారులందరు అక్కడనుండిరి, వారు సమ్సోనును ఎగతాళి చేయగా గుడి కప్పుమీద స్త్రీ పురుషులు రమారమి మూడు వేలమంది చూచుచుండిరి.

న్యాయాధిపతులు 9:27; న్యాయాధిపతులు 18:20; న్యాయాధిపతులు 19:6; న్యాయాధిపతులు 19:9; 2 సమూయేలు 13:28; 1 రాజులు 20:12; ఎస్తేరు 3:15; యెషయా 22:13; దానియేలు 5:2; దానియేలు 5:3; మత్తయి 14:6; మత్తయి 14:7; యోబు 30:9; యోబు 30:10; కీర్తనలు 35:15; కీర్తనలు 35:16; కీర్తనలు 69:12; కీర్తనలు 69:26; సామెతలు 24:17; సామెతలు 24:18; మీకా 7:8-10; మత్తయి 26:67; మత్తయి 26:68; మత్తయి 27:29; మత్తయి 27:39-44; హెబ్రీయులకు 11:36; న్యాయాధిపతులు 19:22; రూతు 3:7; ఎస్తేరు 1:10; యోబు 41:5; కీర్తనలు 80:6; యెషయా 57:4; యిర్మియా 38:19; లూకా 22:64;

## వచనము 28

అప్పుడు సమ్సోను యెహోవా ప్రభువా, దయచేసి నన్ను జ్ఞాపకము చేసికొనుము, దేవా దయచేసి యీసారి మాత్రమే నన్ను బలపరచుము, నా రెండు కన్నుల నిమిత్తము ఫిలిష్తీయులను ఒక్కమారే దండించి పగతీర్చుకొననిమ్మని యెహోవాకు మొఱ్ఱపెట్టి

ఈ వచనమునకు రిఫరెన్స్ లు లేవు

## వచనము 29

ఆ గుడికి ఆధారముగానున్న రెండు మధ్య స్తంభములలో ఒకదానిని కుడిచేతను ఒకదానిని ఎడమచేతను పట్టుకొని

న్యాయాధిపతులు 9:51; ద్వితీయోపదేశకాండము 22:8; యెహోషువ 2:8; 2 సమూయేలు 11:2; 2 రాజులు 10:21;

## వచనము 30

నేనును ఫిలిష్తీయులును చనిపోదుము గాక అని చెప్పి బలముతో వంగినప్పుడు గుడి ఆ సర్దారుల మీదను దానిలోనున్న జనులందరి మీదను పడెను. మరణకాలమున అతడు చంపినవారి శవముల లెక్క జీవితకాలమందు అతడు చంపినవారి లెక్కకంటె ఎక్కువాయెను.

2 దినవృత్తాంతములు 20:12; కీర్తనలు 50:15; కీర్తనలు 91:15; కీర్తనలు 116:4; విలాపవాక్యములు 3:31; విలాపవాక్యములు 3:32; హెబ్రీయులకు 11:32; కీర్తనలు 74:18-23; యోనా 2:1; యోనా 2:2; యోనా 2:7; యిర్మీయా 15:15; న్యాయాధిపతులు 5:31; కీర్తనలు 58:10; కీర్తనలు 58:11; కీర్తనలు 143:12; 2 తిమోతి 4:14; ప్రకటన 6:10; సంఖ్యాకాండము 31:2; యెహోషువ 10:13; న్యాయాధిపతులు 11:36; ఎస్తేరు 8:13; యెషయా 40:31;

## వచనము 31

అప్పుడు అతని స్వదేశజనులును అతని తండ్రి యింటివారందరును కూడి అతనిని మోసికొనివచ్చి జొర్యాకును ఎష్తాయోలుకును మధ్యనున్న అతని తండ్రియైన మానోహ సమాధిలో అతని పాతిపెట్టిరి. అతడు ఇరువది సంవత్సరములు ఇశ్రాయేలీయులకు అధిపతిగానుండెను.

1 సమూయేలు 16:14;


BIBLE Nestam

*Disciples of JESUS*

# న్యాయాధిపతులు

# అధ్యాయము 17

# తెలుగు రిఫరెన్స్ బైబిలు



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

## వచనము 1

మీకా అను నొకడు ఎఫ్రాయిమీయుల మన్యదేశములో నుండెను.

మత్తయి 16:25; అపోస్తలుల కార్యములు 20:24; అపోస్తలుల కార్యములు 21:13; ఫిలిప్పీయులకు 2:17; ఫిలిప్పీయులకు 2:30; హెబ్రీయులకు 12:1-4; యోబు 20:5; యోబు 31:3; కీర్తనలు 62:3; ప్రసంగి 9:12; మత్తయి 24:38; మత్తయి 24:39; 1 దెస్సలోనీకయులకు 5:2; న్యాయాధిపతులు 14:19; న్యాయాధిపతులు 15:8; న్యాయాధిపతులు 15:15; ఆదికాండము 3:15; ఫిలిప్పీయులకు 2:8; కొలొస్సయులకు 2:15; హెబ్రీయులకు 2:14; హెబ్రీయులకు 2:15; ద్వితీయోపదేశకాండము 33:22; న్యాయాధిపతులు 14:6; యోబు 1:19; కీర్తనలు 107:12;

## వచనము 2

అతడు తన తల్లిని చూచి నీయొద్ద నుండి తీసికొనిన రూకలు, అనగా నీవు ప్రమాణముచేసి నా వినికిడిలో మాటలాడిన ఆ వెయ్యిన్ని నూరు వెండిరూకలు నాయొద్దనున్నవి. ఇదిగో నేను వాటిని తీసికొంటినని ఆమెతో చెప్పగా అతని తల్లి నా కుమారుడు యెహోవా చేత ఆశీర్వదింపబడును గాక అనెను.

యోహాను 19:39-42; న్యాయాధిపతులు 13:2; న్యాయాధిపతులు 13:25; యెహోషువ 19:41; న్యాయాధిపతులు 15:20; యెహోషువ 15:33; న్యాయాధిపతులు 18:2; న్యాయాధిపతులు 18:8; 1 సమూయేలు 12:11; 1 దినవృత్తాంతములు 2:53; యెహెజ్కేలు 25:15; హెబ్రీయులకు 11:32;

## వచనము 3

అతడు ఆ వెయ్యిన్నినూరు రూకలను తన తల్లికి మరల నియ్యగా ఆమె పోతవిగ్రహము చేయించుటకై నా కుమారునిచేత తీసికొనిన యీ రూకలను నేను యెహోవాకు ప్రతిష్ఠించుచున్నాను, నీకు మరల అది యిచ్చెదననెను.

న్యాయాధిపతులు 17:6; న్యాయాధిపతులు 10:1; యెహోషువ 15:9; యెహోషువ 17:14-18; న్యాయాధిపతులు 3:27; న్యాయాధిపతులు 18:2; న్యాయాధిపతులు 18:13; న్యాయాధిపతులు 19:1; 1 సమూయేలు 1:1; 1 సమూయేలు 9:4; 1 రాజులు 4:8; హోషేయ 2:8;

## వచనము 4

అతడు ఆ రూకలను తన తల్లికియ్యగా ఆమె వాటిలో రెండువందలు పట్టుకొని కంసాలి కప్పగించెను. అతడు వాటితో చెక్క బడిన ప్రతిమాస్వరూపమైన పోతవిగ్రహమును చేయగా అది మీకా యింట ఉంచబడెను.

న్యాయాధిపతులు 5:23; ద్వితీయోపదేశకాండము 27:16; 1 సమూయేలు 14:24; 1 సమూయేలు 14:28; 1 సమూయేలు 26:19; నెహెమ్యా 13:25; యిర్మీయా 48:10; మత్తయి 26:74; రోమీయులకు 9:3; 1 కొరింధీయులకు 16:22; సామెతలు 28:24; ఆదికాండము 14:19; ఆదికాండము 24:30; ఆదికాండము 24:31; నిర్గమకాండము 20:7; రూతు 3:10; 1 సమూయేలు 23:21; నెహెమ్యా 13:25; కీర్తనలు 10:3; 2 యోహాను 1:11; లేవీయకాండము 5:1; న్యాయాధిపతులు 16:5; 1 సమూయేలు 15:13; 1 సమూయేలు 24:19; సామెతలు 29:24;

## వచనము 5

మీకా అను ఆ మనుష్యునికి దేవమందిరమొకటి యుండెను. మరియు అతడు ఏఫోదును గృహదేవతలను చేయించి తన కుమారులలో ఒకని ప్రతిష్ఠింపగా ఇతడు అతనికి యాజకుడాయెను.

న్యాయాధిపతులు 17:13; న్యాయాధిపతులు 18:5; యెషయా 66:3; నిర్గమకాండము 20:4; నిర్గమకాండము 20:23; లేవీయకాండము 19:4; ద్వితీయోపదేశకాండము 12:3; కీర్తనలు 115:4-8; యెషయా 40:18-25; యెషయా 44:9-20; యిర్మీయా 10:3-5; యిర్మీయా 10:8; హబక్కూకు 2:18; హబక్కూకు 2:19; యోహాను 16:2; నిర్గమకాండము 32:3; నిర్గమకాండము 32:4; యెషయా 30:22; యెషయా 46:6;

## వచనము 6

ఆ దినములలో ఇశ్రాయేలీయులకు రాజులేడు; ప్రతివాడును తన తన ఇష్టానుసారముగా ప్రవర్తించుచు వచ్చెను.

యెషయా 46:6; యెషయా 46:7; యిర్మీయా 10:9; యిర్మీయా 10:10; ఆదికాండము 31:19; నిర్గమకాండము 32:3; నిర్గమకాండము 32:4; న్యాయాధిపతులు 18:17; 2 దినవృత్తాంతములు 22:3; యెషయా 30:22; యెషయా 40:19; యెషయా 44:13;

## వచనము 7

యూదా బేత్లెహేములోనుండి వచ్చిన యూదా వంశస్థుడైన ఒక యౌవనుడుండెను. అతడు లేవీయుడు, అతడు అక్కడ నివసించెను.

న్యాయాధిపతులు 18:24; ఆదికాండము 31:30; ఎజ్రా 1:7; హోషేయ 8:14; న్యాయాధిపతులు 8:27; న్యాయాధిపతులు 18:14; నిర్గమకాండము 28:4; నిర్గమకాండము 28:15; 1 సమూయేలు 23:6; ఆదికాండము 31:19; ఆదికాండము 31:30; హోషేయ 3:4; నిర్గమకాండము 29:9; 1 రాజులు 12:31; 1 రాజులు 13:33; 1 రాజులు 13:34; హెబ్రీయులకు 5:4; నిర్గమకాండము 24:5; న్యాయాధిపతులు 17:12; న్యాయాధిపతులు 18:5; న్యాయాధిపతులు 18:17; 1 సమూయేలు 19:13; 2 రాజులు 23:24; 2 దినవృత్తాంతములు 22:3; సామెతలు 30:12; యెషయా 5:18; యెషయా 44:13; యెహెజ్కేలు 21:21;

## వచనము 8

ఆ మనుష్యుడు తనకు స్థలము దొరికినచోట నివసింపవలెనని యూదా బేత్లెహేమునుండి బయలుదేరి ప్రయాణము చేయుచు ఎఫ్రాయిమీయుల మన్యదేశముననున్న మీకా యింటికి వచ్చెను.

న్యాయాధిపతులు 18:1; న్యాయాధిపతులు 19:1; న్యాయాధిపతులు 21:3; న్యాయాధిపతులు 21:25; ఆదికాండము 36:31; ద్వితీయోపదేశకాండము 33:5; ద్వితీయోపదేశకాండము 12:8; కీర్తనలు 12:4; సామెతలు 12:15; సామెతలు 14:12; సామెతలు 16:2; ప్రసంగి 11:9; యిర్మీయా 44:16; యిర్మీయా 44:17; న్యాయాధిపతులు 17:1;

## వచనము 9

మీకా నీవు ఎక్కడనుండి వచ్చితివని అతని నడుగగా అతడు నేను యూదా బేత్లెహేమునుండి వచ్చిన లేవీయుడను, నాకు దొరుకగల చోట నివసించుటకు పోవుచున్నానని అతనితో అనెను.

న్యాయాధిపతులు 19:1; న్యాయాధిపతులు 19:2; ఆదికాండము 35:19; యెహోషువ 19:15; రూతు 1:1; రూతు 1:2; మీకా 5:2; మత్తయి 2:1; మత్తయి 2:5; మత్తయి 2:6; 2 దినవృత్తాంతములు 11:6;

## వచనము 10

మీకా నాయొద్ద నివసించి నాకు తండ్రివిగాను యాజకుడవుగాను ఉండుము; నేను సంవత్సరమునకు నీకు పది వెండిరూకలును ఒక దుస్తు బట్టలును ఆహారమును ఇచ్చెదనని చెప్పగా ఆ లేవీయుడు ఒప్పుకొని

న్యాయాధిపతులు 17:11; నెహెమ్యా 13:10; నెహెమ్యా 13:11; న్యాయాధిపతులు 19:1; రూతు 1:1;

## వచనము 11

ఆ మనుష్యునియొద్ద నివసించుటకు సమ్మతించెను. ఆ యౌవనుడు అతని కుమారులలో ఒకనివలె నుండెను.

ఈ వచనమునకు రిఫరెన్స్ లు లేవు

## వచనము 12

మీకా ఆ లేవీయుని ప్రతిష్ఠింపగా అతడు మీకాకు యాజకుడై అతని యింటనుండెను.

న్యాయాధిపతులు 17:11; న్యాయాధిపతులు 18:19; ఆదికాండము 45:8; 2 రాజులు 6:21; 2 రాజులు 8:8; 2 రాజులు 8:9; 2 రాజులు 13:14; యోబు 29:16; యెషయా 22:21; న్యాయాధిపతులు 18:20; 1 సమూయేలు 2:36; యెహెజ్కేలు 13:19; మత్తయి 26:15; యోహాను 12:6; 1 తిమోతి 6:10; 1 పేతురు 5:2; న్యాయాధిపతులు 18:4;

## వచనము 13

అంతట మీకా లేవీయుడు నాకు యాజకుడైనందున యెహోవా నాకు మేలుచేయునని యిప్పుడు నాకు తెలియును అనెను.

న్యాయాధిపతులు 17:8; న్యాయాధిపతులు 17:10; 1 తిమోతి 6:10;


BIBLE Nestam

*Disciples of JESUS*

# న్యాయాధిపతులు

# అధ్యాయము 18

# తెలుగు రిఫరెన్స్ బైబిలు



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

వచనము 1

ఆ దినములలో ఇశ్రాయేలీయులకు రాజు లేడు. మరియు ఇశ్రాయేలీయుల గోత్రములలో ఆ దినమువరకు దానీయులు స్వాస్థ్యము పొందియుండలేదు గనుక ఆ కాలమున తాము నివసించుటకు తమకు స్వాస్థ్యము వెదకుకొనుటకై వారు బయలుదేరియుండిరి.

న్యాయాధిపతులు 17:5; న్యాయాధిపతులు 18:30; సంఖ్యాకాండము 16:5; సంఖ్యాకాండము 16:8-10; 1 రాజులు 12:31; 1 రాజులు 13:33; 1 రాజులు 13:34;

వచనము 2

ఆ దేశసంచారము చేసి దానిని పరిశోధించుటకై దానీయులు తమ వంశస్థులందరిలోనుండి పరాక్రమవంతులైన అయిదుగురు మనుష్యులను జొర్యానుండియు ఎష్తాయోలునుండియు పంపి మీరు వెళ్లి దేశమును పరిశోధించుడని వారితోచెప్పగా

సామెతలు 14:12; యెషయా 44:20; యెషయా 66:3; యెషయా 66:4; మత్తయి 15:9; మత్తయి 15:13; యోహాను 16:2; అపోస్తలుల కార్యములు 26:9; రోమీయులకు 10:2; రోమీయులకు 10:3; న్యాయాధిపతులు 17:3; న్యాయాధిపతులు 18:5; న్యాయాధిపతులు 18:24; 2 రాజులు 17:27; సామెతలు 30:12; యెషయా 5:18; యెషయా 48:2;

వచనము 3

వారు ఎఫ్రాయిమీయుల మన్యముననున్న మీకా యింటికి వచ్చి అక్కడ దిగిరి. వారు మీకా యింటియొద్ద నున్నప్పుడు, లేవీయుడైన ఆ యౌవనుని స్వరమును పోల్చి ఆ వైపునకు తిరిగి అతనితో ఎవడు నిన్ను ఇక్కడికి రప్పించెను? ఈ చోటున నీవేమి చేయుచున్నావు? ఇక్కడ నీకేమి కలిగియున్నదని యడుగగా

ఆదికాండము 36:31; ద్వితీయోపదేశకాండము 33:5; న్యాయాధిపతులు 17:6; న్యాయాధిపతులు 19:1; న్యాయాధిపతులు 21:25; యెహోషువ 19:40-48; న్యాయాధిపతులు 1:34; ఆదికాండము 49:16; యెహోషువ 19:47; న్యాయాధిపతులు 18:28; మార్కు 14:26;

వచనము 4

అతడు మీకా తనకు చేసిన విధము చెప్పి మీకా నాకు జీతమిచ్చుచున్నాడు, నేను అతనికి యాజకుడనై యున్నానని వారితో చెప్పెను.

న్యాయాధిపతులు 18:8; న్యాయాధిపతులు 18:11; న్యాయాధిపతులు 13:2; న్యాయాధిపతులు 13:25; న్యాయాధిపతులు 16:31; ఆదికాండము 42:9; యెహోషువ 19:41; సంఖ్యాకాండము 13:17; యెహోషువ 2:1; సామెతలు 20:18; లూకా 14:31; న్యాయాధిపతులు 17:1; న్యాయాధిపతులు 19:1; న్యాయాధిపతులు 19:18; యెహోషువ 17:15-18; ఆదికాండము 49:16; న్యాయాధిపతులు 1:23; న్యాయాధిపతులు 18:13; న్యాయాధిపతులు 18:17; 1 దినవృత్తాంతములు 19:3;

## వచనము 5

అప్పుడు వారు మేము చేయబోవు పని శుభమగునో కాదో మేము తెలిసికొనునట్లు దయచేసి దేవునియొద్ద విచారించుమని అతనితో అనగా

న్యాయాధిపతులు 12:6; ఆదికాండము 27:22; మత్తయి 26:73; యెషయా 22:16; న్యాయాధిపతులు 18:13; న్యాయాధిపతులు 18:14; యెషయా 52:5;

## వచనము 6

ఆ యాజకుడు క్షేమముగా వెళ్లుడి, మీరు చేయబోవుపని యెహోవా దృష్టికి అనుకూలమని వారితో చెప్పెను.

న్యాయాధిపతులు 17:10; సామెతలు 28:21; యెషయా 56:11; యెహెజ్కేలు 13:19; హోషేయ 4:8; హోషేయ 4:9; మలాకీ 1:10; యోహాను 10:12; యోహాను 10:13; అపోస్తలుల కార్యములు 8:18-21; అపోస్తలుల కార్యములు 20:33; 1 తిమోతి 3:3; తీతుకు 1:11; 2 పేతురు 2:3; 2 పేతురు 2:14; 2 పేతురు 2:15; న్యాయాధిపతులు 18:14; 2 సమూయేలు 20:21;

## వచనము 7

కాబట్టి ఆ అయిదుగురు మనుష్యులు వెళ్లి లాయిషునకు వచ్చి, దానిలోని జనము సీదోనీయులవలె సుఖముగాను నిర్భయముగాను నివసించుటయు, అధికారబలము పొందినవాడెవడును

లేకపోవుటయు, ఏమాత్రమైనను అవమానపరచగల వాడెవడును ఆ దేశములో లేకపోవుటయు, వారు సీదోనీయులకు దూరస్థులై యే మనుష్యులతోను సాంగత్యము లేకుండుటయు చూచిరి.

1 రాజులు 22:5; 2 రాజులు 16:15; యెషయా 30:1; యెహెజ్కేలు 21:21; హోషేయ 4:12; అపోస్తలుల కార్యములు 8:10; న్యాయాధిపతులు 18:14; న్యాయాధిపతులు 17:5; న్యాయాధిపతులు 17:13; ఆదికాండము 24:14; న్యాయాధిపతులు 17:3;

## వచనము 8

వారు జొర్యాలోను ఎష్తాయోలులోను ఉండు తమ స్వజనులయొద్దకు రాగా వారు మీ తాత్పర్యమేమిటని యడిగిరి.

1 రాజులు 22:6; 1 రాజులు 22:12; 1 రాజులు 22:15; యిర్మియా 23:21; యిర్మియా 23:22; యిర్మియా 23:32; ద్వితీయోపదేశకాండము 11:12; కీర్తనలు 33:18; 1 దెస్సలోనీకయులకు 3:11; 1 సమూయేలు 1:17; అపోస్తలుల కార్యములు 16:36;

## వచనము 9

అందుకు వారు లెండి, వారిమీద పడుదము, ఆ దేశమును మేము చూచితివిు, అది బహు మంచిది, మీరు ఊరకనున్నారేమి? ఆలస్యము చేయక బయలుదేరి ప్రవేశించి ఆ దేశమును స్వాధీనపరచుకొనుడి.

యెహోషువ 19:47; న్యాయాధిపతులు 18:27; న్యాయాధిపతులు 18:28; ప్రకటన 18:7; 1 సమూయేలు 3:13; 1 రాజులు 1:6; రోమీయులకు 13:3; 1 పేతురు 2:14; న్యాయాధిపతులు 3:3; న్యాయాధిపతులు 18:10; న్యాయాధిపతులు 21:25; 1 రాజులు 16:31; 1 దినవృత్తాంతములు 4:40; యెషయా 10:30; యెషయా 47:8; యిర్మియా 49:31; యెహెజ్కేలు 30:9; యెహెజ్కేలు 38:11; యెహెజ్కేలు 39:6; ఆమోసు 6:1;

## వచనము 10

జనులు నిర్భయముగా నున్నారు గనుక మీరు పోయి వారిమీద పడవచ్చును. ఆ దేశము నలుదిక్కుల విశాలమైనది, దేవుడు మీచేతికి దాని నప్పగించును, భూమిలోనున్న పదార్థములలో ఏదియు అచ్చట కొదువలేదనిరి.

న్యాయాధిపతులు 18:2; న్యాయాధిపతులు 18:11; న్యాయాధిపతులు 13:2; న్యాయాధిపతులు 16:31; 1 దినవృత్తాంతములు 19:3;

## వచనము 11

అప్పుడు జొర్యాలోను ఎష్తాయోలులోను ఉన్న దానీయులైన ఆరువందలమంది యుద్ధాయుధములు కట్టుకొని అక్కడనుండి బయలుదేరి యూదా దేశమందలి కిర్యత్యారీములో దిగిరి.

సంఖ్యాకాండము 13:30; సంఖ్యాకాండము 14:7-9; యెహోషువ 2:23; యెహోషువ 2:24; 1 రాజులు 22:23; యెహోషువ 18:3; 1 సమూయేలు 4:9; 2 సమూయేలు 10:12; యోహాను 6:27; హెబ్రీయులకు 6:11; హెబ్రీయులకు 6:12; 2 పేతురు 1:10; 2 పేతురు 1:11; 2 సమూయేలు 19:10; 1 దినవృత్తాంతములు 22:16;

## వచనము 12

అందుచేతను నేటివరకు ఆ స్థలమునకు దానీయులదండని పేరు. అది కిర్యత్యారీమునకు పడమటనున్నది.

న్యాయాధిపతులు 18:7; న్యాయాధిపతులు 18:27; ద్వితీయోపదేశకాండము 2:29; ద్వితీయోపదేశకాండము 4:1; యెహోషువ 6:16; నిర్గమకాండము 3:8; ద్వితీయోపదేశకాండము 8:7-9; ద్వితీయోపదేశకాండము 11:11; ద్వితీయోపదేశకాండము 11:12; యెహెజ్కేలు 20:6; 1 తిమోతి 6:17; 1 దినవృత్తాంతములు 22:16; ప్రసంగి 6:2;

## వచనము 13

అక్కడనుండి వారు ఎఫ్రాయిమీయుల మన్యప్రదేశమునకు పోయి మీకా యింటికి వచ్చిరి.

న్యాయాధిపతులు 13:25; న్యాయాధిపతులు 18:2; న్యాయాధిపతులు 18:8; న్యాయాధిపతులు 18:16;

## వచనము 14

కాబట్టి లాయిషుదేశమును సంచరించుటకు పోయిన ఆ అయిదుగురు మనుష్యులు తమ సహోదరులను చూచి ఈ యిండ్లలో ఏఫోదును గృహదేవతలును చెక్కబడిన ప్రతిమయు పోతవిగ్రహమును ఉన్నవని మీరెరుగుదురా? మీరేమి చేయవలెనో దాని యోచన చేయుడనగా

యెహోషువ 15:60; 1 సమూయేలు 7:1; 1 దినవృత్తాంతములు 13:5; 1 దినవృత్తాంతములు 13:6; 2 దినవృత్తాంతములు 1:4; న్యాయాధిపతులు 13:25; యెహోషువ 15:9; 1 సమూయేలు 6:21; నెహెమ్యా 7:29;

## వచనము 15

వారు ఆతట్టు తిరిగి లేవీయుడైన ఆ యౌవనుడున్న మీకా యింటికి వచ్చి అతని కుశలప్రశ్నలడిగిరి.

న్యాయాధిపతులు 18:2; న్యాయాధిపతులు 18:3; న్యాయాధిపతులు 17:1; న్యాయాధిపతులు 19:1; యెహోషువ 24:30; యెహోషువ 24:33;

## వచనము 16

దానీయులైన ఆ ఆరువందలమంది తమ యుద్ధాయుధములను కట్టుకొని

1 సమూయేలు 14:28; న్యాయాధిపతులు 18:3; న్యాయాధిపతులు 18:4; న్యాయాధిపతులు 17:5; సామెతలు 19:27; యెషయా 8:19; యెషయా 8:20; ఆదికాండము 31:19; యెహోషువ 2:1; న్యాయాధిపతులు 8:27; న్యాయాధిపతులు 18:5; న్యాయాధిపతులు 18:17; 1 సమూయేలు 19:13; యోబు 3:2; యెహెజ్కేలు 21:21; జెకర్యా 10:2;

## వచనము 17

గవినివాకిట నిలుచుండగా, దేశమును సంచరించుటకు పోయిన ఆ అయిదుగురు మనుష్యులు లోపలచొచ్చి ఆ ప్రతిమను ఏఫోదును గృహదేవతలను పోతవిగ్రహమును పట్టుకొనిరి. అప్పుడు ఆ యాజకుడు యుద్ధాయుధములు కట్టుకొనిన ఆ ఆరువందలమంది మనుష్యులతోకూడ గవిని యెదుట వాకిట నిలిచియుండెను.

ఆదికాండము 37:14; ఆదికాండము 43:27; 1 సమూయేలు 17:22; 2 రాజులు 4:26; మత్తయి 10:12; మత్తయి 10:13; లూకా 10:4-6; యోహాను 14:27; 1 సమూయేలు 10:4; యిర్మియా 15:5;

## వచనము 18

వీరు మీకా యింటికిపోయి చెక్కబడిన ప్రతిమను ఏఫోదును గృహదేవతలను పోతవిగ్రహమును పట్టుకొనినప్పుడు ఆ యాజకుడు మీరేమి చేయుచున్నారని వారినడుగగా

న్యాయాధిపతులు 18:11;

## వచనము 19

వారు నీవు ఊరకుండుము, నీ చెయ్యి నీ నోటి మీద ఉంచుకొని మాతోకూడ వచ్చి మాకు తండ్రివిగాను యాజకుడవుగాను ఉండుము, ఒకని యింటివారికే యాజకుడవై యుండుట నీకు మంచిదా, ఇశ్రాయేలీయులలో ఒక గోత్రమునకును కుటుంబమునకును యాజకుడవై యుండుట మంచిదా? అని యడిగిరి.

న్యాయాధిపతులు 18:2; న్యాయాధిపతులు 18:14; న్యాయాధిపతులు 6:31; న్యాయాధిపతులు 17:4; న్యాయాధిపతులు 17:5; నిర్గమకాండము 32:20; 1 సమూయేలు 4:11; 1 సమూయేలు 6:2-9; 2 రాజులు 19:18; 2 రాజులు 19:19; యెషయా 46:1; యెషయా 46:2; యెషయా 46:7; యెహోషువ 2:1; న్యాయాధిపతులు 8:27; 1 సమూయేలు 19:13; 2 రాజులు 23:24; యెషయా 41:7; హోషేయ 3:4;

## వచనము 20

అప్పుడు ఆ యాజకుడు హృదయమున సంతోషించి ఆ ఏఫోదును గృహదేవతలను చెక్కబడిన ప్రతిమను పట్టుకొని ఆ జనుల మధ్య చేరెను.

2 రాజులు 23:24; యెషయా 41:7; యెషయా 46:2; యెహెజ్కేలు 21:21;

## వచనము 21

అట్లు వారు తిరిగి చిన్నపిల్లలను పశువులను సామగ్రిని తమకు ముందుగా నడిపించుకొనిపోయిరి.

యోబు 21:5; యోబు 29:9; యోబు 40:4; యోబు 40:5; సామెతలు 30:32; మీకా 7:16; న్యాయాధిపతులు 17:10; 2 రాజులు 6:21; 2 రాజులు 8:8; 2 రాజులు 8:9; 2 రాజులు 13:14; మత్తయి 23:9; మత్తయి 26:15; 1 తిమోతి 6:10;

## వచనము 22

వారు మీకా యింటికి దూరమైనప్పుడు, మీకా పొరుగిండ్లవారు పోగై దానీయులను వెంటాడి కలిసికొని వారిని పిలువగా

న్యాయాధిపతులు 17:10; సామెతలు 30:15; యెషయా 56:11; యెహెజ్కేలు 13:19; హోషేయ 4:3; అపోస్తలుల కార్యములు 20:33; ఫిలిప్పీయులకు 3:19; 2 పేతురు 2:3; 2 పేతురు 2:15; 2 పేతురు 2:16; న్యాయాధిపతులు 16:25; యెహెజ్కేలు 21:21; మత్తయి 26:15; 1 తిమోతి 6:10;

## వచనము 23

వారు తమ ముఖములను త్రిప్పుకొని నీకేమి కావలెను? ఇట్లు గుంపుకూడనేల? అని మీకాను అడిగిరి.

యెహోషువ 21:31;

## వచనము 24

అందుకతడు నేను చేయించిన నా దేవతలను నేను ప్రతిష్ఠించిన యాజకుని మీరు పట్టుకొని పోవుచున్నారే, యిక నాయొద్ద ఏమియున్నది? నీకేమి కావలెననుచున్నారే, అదేమన్నమాట అనగా

ఆదికాండము 49:17;

## వచనము 25

దానీయులు నీ స్వరము మాలో నెవనికిని వినబడనీయకుము, వారు ఆగ్రహపడి నీమీద పడుదురేమో, అప్పుడు నీవు నీ ప్రాణమును నీ యింటివారి ప్రాణమును పోగొట్టుకొందువని అతనితో చెప్పి

ఆదికాండము 21:17; 1 సమూయేలు 11:5; 2 సమూయేలు 14:5; 2 రాజులు 6:28; కీర్తనలు 114:5; యెషయా 22:1; మత్తయి 19:22; లూకా 18:23; ప్రకటన 18:15;

## వచనము 26

తమ త్రోవను వెళ్లిరి. వారు తనకంటె బలవంతులని మీకా గ్రహించినవాడై తిరిగి తన యింటికి వెళ్లిపోయెను.

న్యాయాధిపతులు 17:13; కీర్తనలు 115:8; యెషయా 44:18-20; యిర్మియా 50:38; యిర్మియా 51:17; యెహెజ్కేలు 23:5; హబక్కూకు 2:18; హబక్కూకు 2:19; అపోస్తలుల కార్యములు 19:26; ప్రకటన 17:2; ఆదికాండము 31:30; ఆదికాండము 40:7; న్యాయాధిపతులు 17:5; యెషయా 41:7; యెషయా 44:13; యెషయా 46:2; యెహెజ్కేలు 21:21; దానియేలు 11:8; హోషేయ 10:5; మత్తయి 19:22; లూకా 18:23; ప్రకటన 18:15;

## వచనము 27

మీకా చేసికొనినదానిని, అతనియొద్దనున్న యాజకునిని వారు పట్టుకొని, సుఖముగాను నిర్భయముగాను ఉన్న లాయిషు వారిమీదికి వచ్చి కత్తివాత వారిని హతముచేసి అగ్నిచేత ఆ పట్టణమును కాల్చివేసిరి.

1 సమూయేలు 30:6; 2 సమూయేలు 17:8; యోబు 3:5; యోబు 27:2; 1 సమూయేలు 2:16; 1 సమూయేలు 22:2;

## వచనము 28

అది సీదోనుకు దూరమైనందునను, వారికి అన్యులతో సాంగత్యమేమియు లేనందునను వారిలో ఎవడును తప్పించుకొనలేదు. అది బేత్రెహోబునకు సమీపమైన లోయలోనున్నది.

యెహెజ్కేలు 48:1;

## వచనము 29

వారొక పట్టణమును కట్టుకొని అక్కడ నివసించిరి. ఇశ్రాయేలుకు పుట్టిన తమ తండ్రియైన దానునుబట్టి ఆ పట్టణమునకు దాను అను పేరు పెట్టిరి. పూర్వము ఆ పట్టణమునకు లాయిషు అను పేరు.

న్యాయాధిపతులు 18:7; న్యాయాధిపతులు 18:10; ద్వితీయోపదేశకాండము 33:22; యెహోషువ 19:47; యెహోషువ 11:11; న్యాయాధిపతులు 8:11; యెషయా 47:8; యిర్మియా 49:31; యెహెజ్కేలు 38:11; 1 దెస్సలోనీకయులకు 5:3;

## వచనము 30

దానీయులు చెక్కబడిన ఆ ప్రతిమను నిలుపుకొనిరి. మోషే మనుమడును గెర్షోను కుమారుడునైన యోనాతానను వాడును వాని కుమారులును ఆ దేశము చెరపట్టబడువరకు దానీయుల గోత్రమునకు యాజకులై యుండిరి.

2 సమూయేలు 14:6; కీర్తనలు 7:2; కీర్తనలు 50:22; దానియేలు 3:15-17; న్యాయాధిపతులు 18:1; న్యాయాధిపతులు 18:7; యెహోషువ 11:8; యెషయా 23:4; యెషయా 23:12; సంఖ్యాకాండము 13:21; 2 సమూయేలు 10:6; 2 సమూయేలు 24:6; 2 దినవృత్తాంతములు 16:4; యిర్మీయా 49:31; 1 దెస్సలోనీకయులకు 5:3;

## వచనము 31

దేవుని మందిరము షిలోహులోనున్న దినములన్నిటను వారు మీకా చేయించిన ప్రతిమను నిలుపుకొనియుండిరి.


న్యాయాధిపతులు 20:1; ఆదికాండము 14:14; యెహోషువ 19:47; 2 సమూయేలు 17:11; 1 రాజులు 12:29; 1 రాజులు 12:30; 1 రాజులు 15:20; ఆదికాండము 30:6; ఆదికాండము 32:28; ద్వితీయోపదేశకాండము 34:1; 2 సమూయేలు 24:6; 2 దినవృత్తాంతములు 16:4; యెషయా 10:30; యిర్మీయా 4:15; యిర్మీయా 8:16; యెహెజ్కేలు 27:19; 1 తిమోతి 6:10;

BIBLE Nestam
*Disciples of JESUS*

# న్యాయాధిపతులు

# అధ్యాయము 19

# తెలుగు రిఫరెన్స్ బైబిలు




**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

## వచనము 1

ఇశ్రాయేలీయులకు రాజులేని దినములలో లేవీయుడైన యొకడు ఎఫ్రాయిమీయుల మన్యపు ఉత్తరభాగమున పరదేశిగా నివసించుచుండెను. అతడు యూదా బేత్లెహేములోనుండి ఒక స్త్రీని తనకు ఉపపత్నిగా తెచ్చుకొనగా

నిర్గమకాండము 20:4; లేవీయకాండము 26:1; ద్వితీయోపదేశకాండము 17:2-7; ద్వితీయోపదేశకాండము 27:15; ద్వితీయోపదేశకాండము 31:16; ద్వితీయోపదేశకాండము 31:29; యెహోషువ 19:40-48; కీర్తనలు 78:58-61; కీర్తనలు 105:44; కీర్తనలు 105:45; న్యాయాధిపతులు 13:1; 1 సమూయేలు 4:2-3; 1 సమూయేలు 4:10-11; కీర్తనలు 78:60-62; న్యాయాధిపతులు 17:12; కీర్తనలు 78:61;

## వచనము 2

అతని ఉపపత్ని అతనిని విడిచి ఒకనితో వ్యభిచరించి యూదా బేత్లెహేములోని తన తండ్రి యింటికి పోయి అక్కడ నాలుగు నెలలుండెను.

న్యాయాధిపతులు 19:18; న్యాయాధిపతులు 21:21; యెహోషువ 18:1; 1 సమూయేలు 1:3; 1 సమూయేలు 4:4; యిర్మియా 7:12; ఆదికాండము 31:19; న్యాయాధిపతులు 20:18; అపోస్తలుల కార్యములు 7:45;

## వచనము 3

ఆమెతో ప్రియముగా మాటలాడి ఆమెను తిరిగి తెచ్చుకొనుటకై ఆమె పెనిమిటి లేచి తన దాసునిని రెండు గాడిదలను తీసికొని ఆమెయొద్దకు వెళ్లగా ఆమె తన తండ్రి యింట అతని చేర్చెను. ఆ చిన్నదాని తండ్రి అతని చూచినప్పుడు అతని కలిసికొని సంతోషించెను.

న్యాయాధిపతులు 17:6; న్యాయాధిపతులు 18:1; న్యాయాధిపతులు 21:25; న్యాయాధిపతులు 17:1; న్యాయాధిపతులు 17:8; యెహోషువ 24:30; యెహోషువ 24:33; ఆదికాండము 22:24; ఆదికాండము 25:6; 2 సమూయేలు 3:7; 2 సమూయేలు 5:13; 2 సమూయేలు 16:22; 2 సమూయేలు 19:5; 2 సమూయేలు 20:3; 1 రాజులు 11:3; 2 దినవృత్తాంతములు 11:21;

ఎస్తేరు 2:14; పరమగీతము 6:8; పరమగీతము 6:9; దానియేలు 5:3; మలాకీ 2:15; న్యాయాధిపతులు 17:8; ఆదికాండము 35:19; మత్తయి 2:6; ఆదికాండము 16:3; న్యాయాధిపతులు 3:27; న్యాయాధిపతులు 17:7; న్యాయాధిపతులు 18:2; న్యాయాధిపతులు 18:13; రూతు 1:1; 1 సమూయేలు 1:1; 1 సమూయేలు 9:4; 1 రాజులు 4:8; 2 దినవృత్తాంతములు 19:4;

## వచనము 4

ఆ చిన్నదాని తండ్రియగు అతని మామ వెళ్లనియ్యనందున అతడు మూడు దినములు అతనియొద్ద నుండెను గనుక వారు అన్నపానములు పుచ్చుకొనుచు అక్కడ నిలిచిరి.

లేవీయకాండము 21:9; ద్వితీయోపదేశకాండము 22:21; యెహెజ్కేలు 16:28; ఆదికాండము 25:6; ఆదికాండము 38:24; న్యాయాధిపతులు 17:7; రూతు 1:1; యిర్మీయా 3:1; 1 కొరింధీయులకు 7:11;

## వచనము 5

నాలుగవనాడు వారు వేకువను వెళ్లుటకు నిద్రమేలుకొనగా అతడు లేవసాగెను. అయితే ఆ చిన్నదాని తండ్రి నీవు కొంచెము ఆహారము పుచ్చుకొని తెప్పరిల్లిన తరువాత నీ త్రోవను వెళ్లవచ్చునని

న్యాయాధిపతులు 15:1; ఆదికాండము 50:21; లేవీయకాండము 19:17; లేవీయకాండము 20:10; హోషేయ 2:14; మత్తయి 1:19; యోహాను 8:4; యోహాను 8:5; యోహాను 8:11; గలతీయులకు 6:1; ఆదికాండము 34:3; యిర్మీయా 3:1; సంఖ్యాకాండము 22:22; న్యాయాధిపతులు 19:26; రూతు 2:13; 1 కొరింధీయులకు 7:11;

## వచనము 6

తన అల్లునితో అనగా, వారిద్దరు కూర్చుండి అన్నపానములు పుచ్చుకొనిరి. తరువాత ఆ చిన్నదాని తండ్రి దయచేసి యీ రాత్రి అంతయు ఉండి సంతోషపడుము, నీ హృదయమును సంతోషపరచుకొనుము అని ఆ మనుష్యునితో చెప్పి

ఆదికాండము 25:6;

## వచనము 7

అతడు వెళ్లుటకు లేచినప్పుడు అతని మామ బలవంతము చేయగా అతడు ఆ రాత్రి అక్కడ నుండెను.

న్యాయాధిపతులు 19:8; ఆదికాండము 18:5; 1 సమూయేలు 14:27-29; 1 సమూయేలు 30:12; 1 రాజులు 13:7; కీర్తనలు 104:15; యోహాను 4:34; అపోస్తలుల కార్యములు 9:19; న్యాయాధిపతులు 19:22; న్యాయాధిపతులు 19:18;

## వచనము 8

అయిదవ దినమున అతడు వెళ్లవలెనని ఉదయమున లేచినప్పుడు ఆ చిన్నదాని తండ్రి నీవు నీ ప్రాణము బలపరచుకొనుమని చెప్పినందున వారు ప్రొద్దు వ్రాలువరకు తడవుచేసి యిద్దరు కూడి భోజనము చేసిరి.

న్యాయాధిపతులు 19:9; న్యాయాధిపతులు 19:21; న్యాయాధిపతులు 9:27; న్యాయాధిపతులు 16:25; రూతు 3:7; 1 సమూయేలు 25:36; ఎస్తేరు 1:10; కీర్తనలు 104:15; లూకా 12:19; 1 దెస్సలోనీకయులకు 5:3; ప్రకటన 11:10; ప్రకటన 11:13; న్యాయాధిపతులు 19:22; 2 సమూయేలు 13:28; 2 రాజులు 6:3;

## వచనము 9

ఆ మనుష్యుడు తానును అతని ఉపపత్నియు అతని దాసుడును వెళ్ల లేచినప్పుడు ఆ చిన్నదాని తండ్రియగు అతని మామ ఇదిగో ప్రొద్దు గ్రుంకుటకు సమీపమాయెను, నీవు దయచేసి యీ రాత్రి యిక్కడ ఉండుము, ఇదిగో ప్రొద్దు గ్రుంకుచున్నది, సంతోషించి యిక్కడ రాత్రి గడుపుము, రేపు నీ గుడారమునకు వెళ్లుటకు నీవు వేకువనే లేచి నీ త్రోవను పోవచ్చునని అతనితో చెప్పినను

న్యాయాధిపతులు 19:22; 2 సమూయేలు 13:25;

## వచనము 10

అతడు అక్కడ ఆ రాత్రి గడపనొల్లక లేచి వెళ్లి, యెబూసను యెరూషలేము ఎదుటికి వచ్చెను. అప్పుడు జీను కట్టబడిన రెండు గాడిదలును

న్యాయాధిపతులు 19:5;

## వచనము 11

అతని ఉపపత్నియు అతనితోకూడ ఉండెను. వారు యెబూసునకు సమీపించినప్పుడు ప్రొద్దు చాలా వ్రాలెను గనుక అతని దాసుడు మనము యెబూసీయులదైన యీ పట్టణము ప్రవేశించి దానిలో ఈ రాత్రి బసచేయుదము రండని తన యజమానునితో చెప్పగా

లూకా 24:29; యిర్మియా 6:4; సామెతలు 27:1; యాకోబు 4:13; యాకోబు 4:14; నిర్గమకాండము 18:27; న్యాయాధిపతులు 16:25; న్యాయాధిపతులు 19:6; రూతు 3:7; 2 సమూయేలు 13:28;

## వచనము 12

అతని యజమానుడు ఇశ్రాయేలీయులు కాని అన్యుని పట్టణము ప్రవేశింపము. గిబియావరకు ప్రయాణము చేయుదమనెను.

న్యాయాధిపతులు 1:8; యెహోషువ 15:8; యెహోషువ 15:63; యెహోషువ 18:28; 2 సమూయేలు 5:6; యెహోషువ 18:16; న్యాయాధిపతులు 1:21; న్యాయాధిపతులు 19:11; 1 దినవృత్తాంతములు 11:4;

## వచనము 13

మరియు అతడు నీవు రమ్ము, ఈ స్థలములలో ఏదో ఒక ఊరికి సమీపించి గిబియాలోనే గాని రామాలోనే గాని యీ రాత్రి బసచేసెదమనెను.

న్యాయాధిపతులు 19:10; న్యాయాధిపతులు 1:21; ఆదికాండము 10:16; యెహోషువ 15:63; 2 సమూయేలు 5:6; 2 సమూయేలు 24:16; 1 దినవృత్తాంతములు 1:14;

## వచనము 14

అప్పుడు వారు సాగి వెళ్లుచుండగా బెన్యామీనీయుల గిబియా దగ్గర నున్నప్పుడు ప్రొద్దు గ్రుంకెను.

యెహోషువ 18:28; 1 సమూయేలు 10:26; 1 సమూయేలు 13:2; యెషయా 10:29; హోషేయ 5:8;

## వచనము 15

కావున వారు గిబియాలో ఆ రాత్రి గడపుటకు అక్కడికి చేరసాగిరి; అతడు చేరి ఆ ఊరి సంతవీధిలో నుండెను, బసచేయుటకెవడును వారిని తన యింటికి పిలువలేదు.

యెహోషువ 18:25; యెహోషువ 18:26; యెహోషువ 18:28; 1 సమూయేలు 10:26; యెషయా 10:29; హోషేయ 5:8; న్యాయాధిపతులు 20:31;

## వచనము 16

ఆ చోటి మనుష్యులు బెన్యామీనీయులు. సాయంకాలమున ఒక ముసలివాడు పొలములోని తన పనినుండి వచ్చెను. అతడు ఎఫ్రాయిమీయుల మన్యప్రదేశము నుండి వచ్చి గిబియాలో నివసించువాడు.

న్యాయాధిపతులు 20:31; 2 దినవృత్తాంతములు 13:2;

## వచనము 17

అతడు కన్నులెత్తి ఊరి సంతవీధిలో ప్రయాణస్థుడైన ఆ మనుష్యుని చూచి నీవెక్కడికి వెళ్లుచున్నావు? నీవెక్కడనుండి వచ్చితివి? అని అడిగెను.

న్యాయాధిపతులు 19:18; ఆదికాండము 18:2-8; ఆదికాండము 19:2; ఆదికాండము 19:3; మత్తయి 25:35; మత్తయి 25:43; హెబ్రీయులకు 13:2; న్యాయాధిపతులు 20:4; యోబు 31:32;

## వచనము 18

అందుకతడు మేము యూదా బేత్లెహేమునుండి ఎఫ్రాయిమీయుల మన్యము అవతలకు వెళ్లుచున్నాము. నేను అక్కడివాడను; నేను యూదా బేత్లెహేమునకు పోయియుంటిని, ఇప్పుడు యెహోవా మందిరమునకు వెళ్లుచున్నాను, ఎవడును తన యింట నన్ను చేర్చుకొనలేదు.

ఆదికాండము 3:19; కీర్తనలు 104:23; కీర్తనలు 128:2; సామెతలు 13:11; సామెతలు 14:23; సామెతలు 24:27; ప్రసంగి 1:13; ప్రసంగి 5:12; ఎఫెసీయులకు 4:28; 1 దెస్సలోనీకయులకు 4:11; 1 దెస్సలోనీకయులకు 4:12; 2 దెస్సలోనీకయులకు 3:10; 2 దినవృత్తాంతములు 13:2; మత్తయి 10:11;

## వచనము 19

అయితే మా గాడిదలకు గడ్డి మొదలైన మేతయు నాకును నా పనికత్తెకును నీ దాసులతోకూడ నున్న నా నౌకరులకును ఆహారమును ద్రాక్షారసమును ఉన్నవి, ఏదియు తక్కువలేదని అతనితో చెప్పగా

ఆదికాండము 16:8; ఆదికాండము 32:17; ఆదికాండము 19:2; యిర్మియా 14:8;

## వచనము 20

ఆ ముసలివాడు నీకు క్షేమమగును గాక, నీకేవైన తక్కువైనయెడల వాటిభారము నామీద ఉంచుము.

న్యాయాధిపతులు 19:29; న్యాయాధిపతులు 18:31; న్యాయాధిపతులు 20:18; యెహోషువ 18:1; 1 సమూయేలు 1:3; 1 సమూయేలు 1:7; న్యాయాధిపతులు 19:5; కీర్తనలు 26:9; యోహాను 15:6; న్యాయాధిపతులు 18:2; న్యాయాధిపతులు 19:15; సామెతలు 25:17;

## వచనము 21

మెట్టుకు వీధిలో రాత్రి గడపకూడదని చెప్పి, తన యింట అతని చేర్చుకొని వారి గాడిదలకొరకు మేత సిద్ధపరచెను. అప్పుడు వారు కాళ్లు కడుగుకొని అన్నపానములు పుచ్చుకొనిరి.

ఆదికాండము 24:32; ఆదికాండము 24:25; నిర్గమకాండము 5:7; అపోస్తలుల కార్యములు 10:23; అపోస్తలుల కార్యములు 16:15;

## వచనము 22

వారు సంతోషించుచుండగా ఆ ఊరివారిలో కొందరు పోకిరులు ఆ యిల్లు చుట్టుకొని తలుపుకొట్టి నీ యింటికి వచ్చిన మనుష్యుని మేము ఎరుగునట్లు అతని బయటికి తెమ్మని యింటి యజమానుడైన ఆ ముసలివానితో అనగా

న్యాయాధిపతులు 6:23; ఆదికాండము 43:23; ఆదికాండము 43:24; 1 సమూయేలు 25:6; 1 దినవృత్తాంతములు 12:18; లూకా 10:5; లూకా 10:6; యోహాను 14:27; 1 కొరింథీయులకు 1:3; రోమీయులకు 12:13; గలతీయులకు 6:6; హెబ్రీయులకు 13:2; యాకోబు 2:15; యాకోబు 2:16; 1 పేతురు 4:9; 1 యోహాను 3:18; ఆదికాండము 19:2; ఆదికాండము 19:3; ఆదికాండము 24:31-33; 2 రాజులు 4:8; యోబు 31:32; యెషయా 58:7; అపోస్తలుల కార్యములు 16:15;

## వచనము 23

యింటి యజమానుడైన ఆ మనుష్యుడు వారియొద్దకు బయలువెళ్లి నా సహోదరులారా, అది కూడదు, అట్టి దుష్కార్యము చేయకూడదు, ఈ మనుష్యుడు నా యింటికి వచ్చెను గనుక మీరు ఈ వెట్టిపని చేయకుడి.

ఆదికాండము 24:32; ఆదికాండము 43:24; ఆదికాండము 18:4; 1 సమూయేలు 25:41; 2 సమూయేలు 11:8; లూకా 7:44; యోహాను 13:4; యోహాను 13:5; యోహాను 13:14; యోహాను 13:15; 1 తిమోతి 5:10; న్యాయాధిపతులు 19:6; 1 రాజులు 13:7; యోబు 31:32; యెషయా 58:7; అపోస్తలుల కార్యములు 16:15;

## వచనము 24

ఇదిగో కన్యకయైన నా కుమార్తెయును ఆ మనుష్యుని ఉపపత్నియు నున్నారు. నేను వారిని బయటికి తీసికొనివచ్చెదను, మీరు వారిని నీచపరచి మీ యిష్టప్రకారముగా వారియెడల జరిగింపవచ్చును గాని యీ మనుష్యునియెడల ఈ వెట్టిపని చేయకుడని వారితో చెప్పెనుగాని

న్యాయాధిపతులు 19:6; న్యాయాధిపతులు 19:7; న్యాయాధిపతులు 16:25; న్యాయాధిపతులు 20:5; ఆదికాండము 19:4; హోషేయ 9:9; హోషేయ 10:9; ద్వితీయోపదేశకాండము 13:13; 1 సమూయేలు 1:16; 1 సమూయేలు 2:12; 1 సమూయేలు 10:27; 1 సమూయేలు 25:25; 2 సమూయేలు 23:6; 2 సమూయేలు 23:7; 2 కొరింధీయులకు 6:15; ఆదికాండము 19:5; రోమీయులకు 1:26; రోమీయులకు 1:27; 1 కొరింధీయులకు 6:9; యూదా 1:7; ఆదికాండము 34:7; లేవీయకాండము 18:22; లేవీయకాండము 20:13; ద్వితీయోపదేశకాండము 23:17; న్యాయాధిపతులు 19:5; న్యాయాధిపతులు 20:3; న్యాయాధిపతులు 20:13; రూతు 3:7; 1 సమూయేలు 25:17; 1 సమూయేలు 30:22; 2 సమూయేలు 13:28; 2 సమూయేలు 20:1; 1 రాజులు 14:24; 1 రాజులు 21:10; 1 రాజులు 22:46;

## వచనము 25

అతని మాట వినుటకు వారికి మనస్సు లేకపోయెను గనుక ఆ మనుష్యుడు బయటనున్న వారియొద్దకు తన ఉపపత్నిని తీసికొనిపోగా వారు ఆమెను కూడి ఉదయమువరకు ఆ రాత్రి అంతయు ఆమెను చెరుపుచుండిరి. తెల్లవారగా వారు ఆమెను విడిచి వెళ్లిరి.

ఆదికాండము 19:6; ఆదికాండము 19:7; న్యాయాధిపతులు 20:6; ఆదికాండము 34:7; యెహోషువ 7:15; 2 సమూయేలు 13:12; 1 సమూయేలు 30:23;

## వచనము 26

ప్రాతఃకాలమున ఆ స్త్రీ వచ్చి వెలుగు వచ్చువరకు తన యజమానుడున్న ఆ మనుష్యుని యింటి ద్వారమున పడియుండెను.

ఆదికాండము 19:8; రోమీయులకు 3:8; ఆదికాండము 34:2; ద్వితీయోపదేశకాండము 21:14; 2 సమూయేలు 13:13;

## వచనము 27

ఉదయమున ఆమె యజమానుడు లేచి యింటి తలుపులను తీసి తన త్రోవను వెళ్లుటకు బయలుదేరగా అతని ఉపపత్నియైన ఆ స్త్రీ యింటిద్వారమునొద్ద పడి చేతులు గడపమీద చాపియుండెను.

ఆదికాండము 4:1; యిర్మీయా 5:7; యిర్మీయా 5:8; హోషేయ 7:4-7; హోషేయ 9:9; హోషేయ 10:9; ఎఫెసీయులకు 4:19; ఆదికాండము 34:2; న్యాయాధిపతులు 20:5;

## వచనము 28

అతడు లెమ్ము వెళ్లుదమనగా ఆమె ప్రత్యుత్తరమియ్యకుండెను గనుక అతడు గాడిదమీద ఆమెను ఉంచి లేచి తనచోటికి ప్రయాణము చేయసాగెను.

న్యాయాధిపతులు 19:3; న్యాయాధిపతులు 19:27; ఆదికాండము 18:12; 1 పేతురు 3:6; న్యాయాధిపతులు 20:5;

## వచనము 29

అతడు తన యింటికి వచ్చినప్పుడు కత్తి పట్టుకొని తన ఉపపత్నిని తీసికొని, ఆమెను ఆమె కీళ్ల ప్రకారము పండ్రెండు ముక్కలుగా కోసి, ఇశ్రాయేలీయుల దిక్కులన్నిటికి ఆ ముక్కలను పంపెను.

న్యాయాధిపతులు 19:26;

## వచనము 30

అప్పుడు దాని చూచినవారందరు, ఇశ్రాయేలీయులు ఐగుప్తుదేశములో నుండి వచ్చిన దినము మొదలుకొని నేటివరకు ఈలాటిపని జరుగుటయైనను వినబడుటయైనను లేదు; మీరు ఇది మనస్సుకు తెచ్చుకొని దీనినిబట్టి ఆలోచనచేసి దీనినిగూర్చి మాటలాడుడని ఒకరితో నొకరు చెప్పుకొనిరి.


న్యాయాధిపతులు 20:5; 1 రాజులు 18:29; న్యాయాధిపతులు 4:14; 1 సమూయేలు 9:26;

BIBLE Nestam
*Disciples of JESUS*

# న్యాయాధిపతులు

# అధ్యాయము 20

# తెలుగు రిఫరెన్స్ బైబిలు



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

## వచనము 1

అంతట ఇశ్రాయేలీయులందరు బయలుదేరి దాను మొదలుకొని బెయేర్షెబావరకును గిలాదుదేశము వరకును వారి సమాజము ఏకమనస్సు కలిగి మిస్పాలో యెహోవా సన్నిధిని కూడెను.

1 సమూయేలు 11:7; న్యాయాధిపతులు 20:6; న్యాయాధిపతులు 20:7; రోమీయులకు 10:2; ద్వితీయోపదేశకాండము 21:22; ద్వితీయోపదేశకాండము 21:23; న్యాయాధిపతులు 19:18; సామెతలు 6:34;

## వచనము 2

దేవుని జన సమాజమునకు చేరినవారు ఇశ్రాయేలీయుల గోత్రములన్నిటికి పెద్దలుగా నున్నవారై కత్తిదూయు నాలుగు లక్షల కాలుబలము కూడుకొనిరి.

న్యాయాధిపతులు 20:7; సామెతలు 11:14; సామెతలు 13:10; సామెతలు 15:22; సామెతలు 20:18; సామెతలు 24:6; యోబు 34:4; సామెతలు 6:34; యిర్మీయా 2:10;

## వచనము 3

ఇశ్రాయేలీయులు మిస్పాకు వచ్చియున్నారని బెన్యామీనీయులు వినిరి. ఇశ్రాయేలీయులు ఈ చెడుతనము ఎట్లు చేయబడెనో అది చెప్పుడని యడుగగా

న్యాయాధిపతులు 20:2; న్యాయాధిపతులు 20:8; న్యాయాధిపతులు 20:11; న్యాయాధిపతులు 21:5; ద్వితీయోపదేశకాండము 13:12-18; యెహోషువ 22:12; 1 సమూయేలు 11:7; 1 సమూయేలు 11:8; 2 సమూయేలు 19:14; ఎజ్రా 3:1; నెహెమ్యా 8:1; న్యాయాధిపతులు 18:29; 1 సమూయేలు 3:20; 2 సమూయేలు 3:10; 2 సమూయేలు 24:2; 1 దినవృత్తాంతములు 21:2; 2 దినవృత్తాంతములు 30:5; సంఖ్యాకాండము 32:1; సంఖ్యాకాండము 32:40; యెహోషువ 17:1; 2 సమూయేలు 2:9; న్యాయాధిపతులు 20:18; న్యాయాధిపతులు 20:26; న్యాయాధిపతులు 11:11; న్యాయాధిపతులు 10:17; న్యాయాధిపతులు 11:11; యెహోషువ 15:38; యెహోషువ 18:26; 1 సమూయేలు 7:5; 1 సమూయేలు 7:6; 1 సమూయేలు 10:17; 2 రాజులు 25:23; ఆదికాండము 14:14; ఆదికాండము 21:31; ఆదికాండము 22:19; ఆదికాండము 26:23;

యెహోషువ 11:3; న్యాయాధిపతులు 21:1; 2 సమూయేలు 17:11; 1 రాజులు 4:25; 1 రాజులు 12:29; 2 రాజులు 23:8; 2 దినవృత్తాంతములు 16:4; 2 దినవృత్తాంతములు 19:4; నెహెమ్యా 3:15; నెహెమ్యా 11:27; యిర్మియా 4:15; యిర్మియా 8:16; యిర్మియా 40:6; హోషేయ 9:9;

## వచనము 4

చంపబడిన స్త్రీ పెనిమిటియైన లేవీయుడు ఉత్తరమిచ్చినదేమనగా బెన్యామీనీయుల గిబియాలో రాత్రి బసచేయుటకై నేనును నా ఉపపత్నియు వచ్చియుండగా

న్యాయాధిపతులు 20:15; న్యాయాధిపతులు 20:17; న్యాయాధిపతులు 8:10; 2 సమూయేలు 24:9; 2 రాజులు 3:26; 1 సమూయేలు 14:38; 2 సమూయేలు 14:13;

## వచనము 5

గిబియావారు నా మీదికి లేచి రాత్రి నేనున్న యిల్లు చుట్టుకొని నన్ను చంపతలచి

సామెతలు 22:3; మత్తయి 5:25; లూకా 12:58; లూకా 12:59; లూకా 14:31; లూకా 14:32; న్యాయాధిపతులు 19:22-27; నెహెమ్యా 3:15;

## వచనము 6

నా ఉపపత్నిని బలవంతముచేయగా ఆమె చనిపోయెను. వారు ఇశ్రాయేలీయులలో దుష్కార్యమును వెట్టిపనిని చేసిరని నేను తెలిసికొని, నా ఉపపత్నిని పట్టుకొని ఆమెను ముక్కలుగా కోసి ఇశ్రాయేలీయుల స్వాస్థ్యమైన దేశమంతటికి ఆ ముక్కలను పంపితిని.

న్యాయాధిపతులు 19:15-28; యెహోషువ 18:28; హోషేయ 5:8;

## వచనము 7

ఇదిగో ఇశ్రాయేలీయులారా, యిక్కడనే మీరందరు కూడియున్నారు, ఈ సంగతినిగూర్చి ఆలోచన చేసి చెప్పుడనెను.

న్యాయాధిపతులు 19:22; ఆదికాండము 19:4-8; న్యాయాధిపతులు 19:25; న్యాయాధిపతులు 19:26; ద్వితీయోపదేశకాండము 22:24; యెహెజ్కేలు 22:10; యెహెజ్కేలు 22:11; యెహోషువ 18:28; న్యాయాధిపతులు 19:28; 2 సమూయేలు 13:14; హోషేయ 10:9;

## వచనము 8

అప్పుడు జనులందరు ఏకీభవించి లేచి మనలో ఎవడును తన గుడారమునకు వెళ్లడు, ఎవడును ఇంటికి వెళ్లడు,

న్యాయాధిపతులు 19:29; న్యాయాధిపతులు 20:10; న్యాయాధిపతులు 19:23; ఆదికాండము 34:7; యెహోషువ 7:15; 2 సమూయేలు 13:12; 2 సమూయేలు 13:13; ద్వితీయోపదేశకాండము 22:21; యెహెజ్కేలు 22:9;

## వచనము 9

మనము గిబియాయెడల జరిగింపవలసిన దానిని నెరవేర్చుటకై చీట్లువేసి దానిమీదికి పోదుము. జనులు బెన్యామీనీయుల గిబియాకు వచ్చి

నిర్గమకాండము 19:5; నిర్గమకాండము 19:6; ద్వితీయోపదేశకాండము 4:6; ద్వితీయోపదేశకాండము 14:1; ద్వితీయోపదేశకాండము 14:2; 1 కొరింథీయులకు 5:1; 1 కొరింథీయులకు 5:6; 1 కొరింథీయులకు 5:10-12; న్యాయాధిపతులు 19:30; యెహోషువ 9:14; సామెతలు 20:18; సామెతలు 24:6; యాకోబు 1:5; న్యాయాధిపతులు 19:29; న్యాయాధిపతులు 20:18; యోబు 34:4;

## వచనము 10

ఇశ్రాయేలీయులలో జరిగిన వెఱ్ఱితనము విషయమై పగతీర్చుకొనుటకు వెళ్లువారికొరకు ఆహారము తెచ్చుటకై మనము ఇశ్రాయేలీయుల గోత్రములన్నిటిలో నూటికి పదిమంది మనుష్యులను, వెయ్యింటికి నూరుమందిని, పదివేలకు వెయ్యిమందిని ఏర్పరచుకొందము రండని చెప్పుకొనిరి.

న్యాయాధిపతులు 20:1; న్యాయాధిపతులు 20:11; న్యాయాధిపతులు 21:1; న్యాయాధిపతులు 21:5; సామెతలు 21:3; ప్రసంగి 9:10; 2 రాజులు 3:11; నెహెమ్యా 8:1;

## వచనము 11

కాబట్టి ఇశ్రాయేలీయులందరు ఒక్క మనుష్యుడైనట్టుగా ఏకీభవించి ఆ ఊరివారితో యుద్ధము చేయుటకు కూడిరి.

యెహోషువ 14:2; 1 సమూయేలు 14:41; 1 సమూయేలు 14:42; 1 దినవృత్తాంతములు 24:5; నెహెమ్యా 11:1; సామెతలు 16:33; యోనా 1:7; అపోస్తలుల కార్యములు 1:26;

## వచనము 12

ఇశ్రాయేలీయులు బెన్యామీనీయులందరియొద్దకు మనుష్యులను పంపి--మీలో జరిగిన యీ చెడుతనమేమిటి?

ఆదికాండము 24:60; ద్వితీయోపదేశకాండము 22:21; న్యాయాధిపతులు 20:6; న్యాయాధిపతులు 21:1; నెహెమ్యా 11:1; యోనా 1:7;

## వచనము 13

గిబియాలోనున్న ఆ దుష్టులను అప్పగించుడి; వారిని చంపి ఇశ్రాయేలీయులలోనుండి దోషమును పరిహరింప చేయుదమని పలికింపగా, బెన్యామీనీయులు తమ సహోదరులగు ఇశ్రాయేలీయుల మాట విననొల్లక

న్యాయాధిపతులు 20:1; న్యాయాధిపతులు 20:8; 1 సమూయేలు 18:1;

## వచనము 14

యుద్ధమునకు బయలుదేరవలెనని తమ పట్టణములలోనుండి వచ్చి గిబియాలో కూడుకొనిరి.

ద్వితీయోపదేశకాండము 13:14; ద్వితీయోపదేశకాండము 20:10; యెహోషువ 22:13-16; మత్తయి 18:15-18; రోమీయులకు 12:18;

## వచనము 15

ఆ దినమున బెన్యామీనీయులు తమ జనసంఖ్యను మొత్తముచేయగా ఏడువందల మందియైన గిబియా నివాసులుగాక కత్తిదూయ సమర్థులై పట్టణమునుండి వచ్చినవారు ఇరువదియారు వేలమందియైరి.

2 సమూయేలు 20:21; 2 సమూయేలు 20:22; న్యాయాధిపతులు 19:22; ద్వితీయోపదేశకాండము 13:13; 1 సమూయేలు 30:22; 2 సమూయేలు 20:1; 2 సమూయేలు 23:6; 1 రాజులు 21:13; 2 దినవృత్తాంతములు 13:7; ద్వితీయోపదేశకాండము 17:7; ద్వితీయోపదేశకాండము 17:12; ద్వితీయోపదేశకాండము 19:19; ద్వితీయోపదేశకాండము

21:21; ద్వితీయోపదేశకాండము 22:21; ద్వితీయోపదేశకాండము 22:24; ద్వితీయోపదేశకాండము 24:7; ప్రసంగి 11:10; 1 సమూయేలు 2:25; 2 దినవృత్తాంతములు 25:16; 2 దినవృత్తాంతములు 25:20; సామెతలు 29:1; హోషేయ 9:9; హోషేయ 10:9; రోమీయులకు 1:32; ప్రకటన 18:4; ప్రకటన 18:5;

## వచనము 16

ఆ సమస్త జనములో నేర్పరచబడిన ఏడువందలమంది యెడమచేతి వాటము గలవారు. వీరిలో ప్రతివాడును గురిగా నుంచబడిన తలవెంట్రుక మీదికి వడిసెలరాయి తప్పక విసరగలవాడు.

సంఖ్యాకాండము 20:20; సంఖ్యాకాండము 21:23; 2 దినవృత్తాంతములు 13:13; యోబు 15:25; యోబు 15:26; 1 సమూయేలు 10:26; హోషేయ 10:9;

## వచనము 17

బెన్యామీనీయులు గాక ఇశ్రాయేలీయులలో ఖడ్గము దూయు నాలుగులక్షలమంది లెక్కింపబడిరి; వీరందరు యోధులు.

న్యాయాధిపతులు 20:25; న్యాయాధిపతులు 20:35; న్యాయాధిపతులు 20:46; న్యాయాధిపతులు 20:47; సంఖ్యాకాండము 26:41; న్యాయాధిపతులు 8:10; న్యాయాధిపతులు 20:22;

## వచనము 18

వీరు లేచి బేతేలుకు పోయి ఇశ్రాయేలీయులు బెన్యామీనీయులతో చేయవలసిన యుద్ధమునకు మాలో ఎవరు ముందుగా వెళ్లవలెనని దేవునియొద్ద మనవి చేసినప్పుడు యెహోవా యూదా వంశస్థులు ముందుగా వెళ్లవలెనని సెలవిచ్చెను.

న్యాయాధిపతులు 3:15; 1 దినవృత్తాంతములు 12:2; 1 సమూయేలు 17:40; 1 సమూయేలు 17:49; 1 సమూయేలు 17:50; 1 సమూయేలు 25:29; 2 దినవృత్తాంతములు 26:14;

## వచనము 19

కాబట్టి ఇశ్రాయేలీయులు ఉదయముననే లేచి గిబియాకు ఎదురుగా దిగిరి.

న్యాయాధిపతులు 20:2; సంఖ్యాకాండము 1:46; సంఖ్యాకాండము 26:51; 1 సమూయేలు 11:8; 1 సమూయేలు 15:4; 1 దినవృత్తాంతములు 21:5; 2 దినవృత్తాంతములు 17:14-18; న్యాయాధిపతులు 8:10; న్యాయాధిపతులు 20:22; హోషేయ 10:9;

## వచనము 20

ఇశ్రాయేలీయులు బెన్యామీనీయులతో యుద్ధముచేయ బయలుదేరినప్పుడు ఇశ్రాయేలీయులు గిబియామీద పడుటకు యుద్ధపంక్తులు తీర్చగా

న్యాయాధిపతులు 18:31; న్యాయాధిపతులు 19:18; యెహోషువ 18:1; యోవేలు 1:14; న్యాయాధిపతులు 20:7; న్యాయాధిపతులు 20:23; న్యాయాధిపతులు 20:26; న్యాయాధిపతులు 20:27; న్యాయాధిపతులు 1:1; సంఖ్యాకాండము 27:5; సంఖ్యాకాండము 27:21; యెహోషువ 9:14; న్యాయాధిపతులు 1:1; న్యాయాధిపతులు 1:2; ఆదికాండము 49:8-10; నిర్గమకాండము 28:30; న్యాయాధిపతులు 20:1; న్యాయాధిపతులు 21:2; న్యాయాధిపతులు 21:12; 1 సమూయేలు 10:22; 1 సమూయేలు 14:18; 1 సమూయేలు 14:37; 1 సమూయేలు 30:8; 1 రాజులు 22:5; 2 రాజులు 3:11; సామెతలు 20:18;

## వచనము 21

బెన్యామీనీయులు గిబియాలోనుండి బయటికివచ్చి ఆ దినమున ఇశ్రాయేలీయులలో ఇరువదిరెండు వేలమందిని నేలగూల్చిరి.

యెహోషువ 3:1; యెహోషువ 6:12; యెహోషువ 7:16;

## వచనము 22

అయితే ఇశ్రాయేలీయులు ధైర్యము తెచ్చుకొని, తాము మొదట ఎక్కడ యుద్ధపంక్తి తీర్చిరో ఆ చోటనే మరల యుద్ధము జరుగవలెనని తమ్మును తాము యుద్ధపంక్తులుగా తీర్చుకొనిరి.

ఈ వచనమునకు రిఫరెన్స్ లు లేవు

## వచనము 23

మరియు ఇశ్రాయేలీయులు పోయి సాయంకాలమువరకు యెహోవా ఎదుట ఏడ్చుచు మా సహోదరులైన బెన్యామీనీయులతో యుద్ధము చేయుటకు తిరిగిపోదుమా? అని యెహోవాయొద్ద విచారణచేయగా యెహోవా వారితో యుద్ధము చేయ బోవుడని సెలవిచ్చెను.

ఆదికాండము 49:27; హోషేయ 10:9; ద్వితీయోపదేశకాండము 23:9; 2 దినవృత్తాంతములు 28:10; కీర్తనలు 33:16; కీర్తనలు 73:18; కీర్తనలు 73:19; కీర్తనలు 77:19; ప్రసంగి 9:1-3; యిర్మియా 12:1; న్యాయాధిపతులు 20:25;

## వచనము 24

కాబట్టి ఇశ్రాయేలీయులు రెండవ దినమున బెన్యామీనీయులతో యుద్ధము చేయరాగా, ఆ రెండవ దినమున బెన్యామీనీయులు వారిని ఎదుర్కొనుటకు

న్యాయాధిపతులు 20:15; న్యాయాధిపతులు 20:17; 1 సమూయేలు 30:6; 2 సమూయేలు 11:25; కీర్తనలు 64:5;

## వచనము 25

గిబియాలోనుండి బయలుదేరి వచ్చి ఇశ్రాయేలీయులలో పదునెనిమిది వేలమందిని నేలగూల్చి సంహరించిరి.

న్యాయాధిపతులు 20:26; న్యాయాధిపతులు 20:27; కీర్తనలు 78:34-36; హోషేయ 5:15; న్యాయాధిపతులు 20:18; ఆదికాండము 33:9; నిర్గమకాండము 28:30; సంఖ్యాకాండము 27:21; యెహోషువ 7:6; న్యాయాధిపతులు 21:2; న్యాయాధిపతులు 21:6; న్యాయాధిపతులు 21:12; 1 సమూయేలు 10:22; 1 సమూయేలు 14:18; 1 సమూయేలు 30:8; 1 రాజులు 22:5; 2 రాజులు 3:11; సామెతలు 20:18;

## వచనము 26

వీరందరు కత్తి దూయువారు. అప్పుడు ఇశ్రాయేలీయులందరును జనులందరును పోయి, బేతేలును ప్రవేశించి యేడ్చుచు సాయంకాలమువరకు అక్కడ యెహోవా సన్నిధిని కూర్చుండుచు ఉపవాసముండి దహనబలులను సమాధానబలులను యెహోవా సన్నిధిని అర్పించిరి.

ఈ వచనమునకు రిఫరెన్స్ లు లేవు

## వచనము 27

ఆ దినములలో యెహోవా నిబంధన మందసము అక్కడనే యుండెను.

న్యాయాధిపతులు 20:21; ఆదికాండము 18:25; యోబు 9:12; యోబు 9:13; కీర్తనలు 97:2; రోమీయులకు 2:5; రోమీయులకు 3:5; రోమీయులకు 11:33; ఆదికాండము 49:27; న్యాయాధిపతులు 8:10; న్యాయాధిపతులు 20:15;

## వచనము 28

అహరోను మనుమడును ఎలియాజరు కుమారుడునైన ఫీనెహాసు ఆ దినములలో దానియెదుట నిలుచువాడు. ఇశ్రాయేలీయులు మరలమా సహోదరులైన బెన్యామీనీయులతో యుద్ధమునకు పోదుమా, మానుదుమా? అని యెహోవా యొద్ద విచారణచేయగా యెహోవా వెళ్లుడి రేపు నీచేతికి వారిని అప్పగించెదనని సెలవిచ్చెను.

న్యాయాధిపతులు 20:18; న్యాయాధిపతులు 20:23; 1 సమూయేలు 7:6; 2 దినవృత్తాంతములు 20:3; ఎజ్రా 8:21; ఎజ్రా 9:4; ఎజ్రా 9:5; యోవేలు 1:14; యోవేలు 2:12-18; యోనా 3:5-10; లేవీయకాండము 3:1; సంఖ్యాకాండము 27:21; ద్వితీయోపదేశకాండము 23:9; యెహోషువ 7:6; న్యాయాధిపతులు 21:2; 2 సమూయేలు 3:35; 2 రాజులు 3:11; 2 రాజులు 22:19; నెహెమ్యా 9:1; సామెతలు 20:18;

## వచనము 29

అప్పుడు ఇశ్రాయేలీయులు గిబియా చుట్టు మాటుగాండ్రను పెట్టిరి.

న్యాయాధిపతులు 20:18; న్యాయాధిపతులు 20:23; సంఖ్యాకాండము 27:21; యెహోషువ 18:1; 1 సమూయేలు 4:3; 1 సమూయేలు 4:4; కీర్తనలు 78:60; కీర్తనలు 78:61; యిర్మీయా 7:12; యెషయా 59:1; నిర్గమకాండము 25:22; నిర్గమకాండము 28:30; సంఖ్యాకాండము 10:33; ద్వితీయోపదేశకాండము 20:2; 1 సమూయేలు 14:18; 1 దినవృత్తాంతములు 15:29; యిర్మీయా 21:2; యోహాను 11:51;

## వచనము 30

మూడవ దినమున ఇశ్రాయేలీయులు బెన్యామీనీయులతో యుద్ధమునకు పోయి మునుపటివలె గిబియా వారితో యుద్ధము చేయుటకు సిద్ధపడగా

సంఖ్యాకాండము 25:7-13; యెహోషువ 22:13; యెహోషువ 22:30-32; యెహోషువ 24:33; ద్వితీయోపదేశకాండము 10:8; ద్వితీయోపదేశకాండము 18:5; యెహోషువ 7:7; 1 సమూయేలు 14:37; 1 సమూయేలు 23:4-12; 1 సమూయేలు 30:8; 2 సమూయేలు 5:19-24; 2 సమూయేలు 6:3; 2 సమూయేలు 6:7-12; సామెతలు 3:5; సామెతలు 3:6; యిర్మియా 10:23; న్యాయాధిపతులు 1:2; న్యాయాధిపతులు 7:9; 2 దినవృత్తాంతములు 20:17; నిర్గమకాండము 6:25; నిర్గమకాండము 28:30; ద్వితీయోపదేశకాండము 20:2; యెహోషువ 9:14; యెహోషువ 11:6; న్యాయాధిపతులు 1:1; 1 సమూయేలు 10:22; 1 సమూయేలు 14:18; 1 దినవృత్తాంతములు 6:4; ఎజ్రా 7:5; యోహాను 11:51;

## వచనము 31

బెన్యామీనీయులు వారిని ఎదుర్కొనుటకు బయలుదేరి పట్టణములోనుండి తొలగివచ్చి మునుపటివలె ఇశ్రాయేలీయులలో గాయపరచబడినవారిని ఇంచుమించు ముప్పదిమంది మనుష్యులను రాజమార్గములలో చంపుచువచ్చిరి. ఆ మార్గములలో ఒకటి బేతేలునకును ఒకటి పొలములోనున్న గిబియాకును పోవుచున్నవి.

న్యాయాధిపతులు 20:34; యెహోషువ 8:4; 2 సమూయేలు 5:23; యెహోషువ 8:2; 1 రాజులు 22:5; నెహెమ్యా 4:11;

## వచనము 32

బెన్యామీనీయులు మునుపటివలె వారు మనయెదుట నిలువలేక కొట్టబడియున్నారని అనుకొనిరి గాని ఇశ్రాయేలీయులు మనము పారిపోయి వారిని పట్టణములోనుండి రాజమార్గములలోనికి రాజేయుదము రండని చెప్పుకొనియుండిరి.

ఈ వచనమునకు రిఫరెన్స్ లు లేవు

## వచనము 33

ఇశ్రాయేలీయులందరు తమ చోటనుండి లేచి బయల్తామారులో తమ్మును తాము యుద్ధమునకు సిద్ధపరచుకొనులోగా ఇశ్రాయేలీయుల మాటుగాండ్రును తమచోటనుండి గిబియా బట్టబయటి మార్గమునకు త్వరగా వచ్చిరి.

యెహోషువ 8:14-16; న్యాయాధిపతులు 19:13; న్యాయాధిపతులు 19:14; యెషయా 10:29; యెహోషువ 7:5; యెహోషువ 8:5; యెహోషువ 8:16; న్యాయాధిపతులు 20:39;

## వచనము 34

అప్పుడు ఇశ్రాయేలీయులందరిలోనుండి ఏర్పరచబడిన పదివేలమంది గిబియాకు ఎదురుగా వచ్చినందున కఠిన యుద్ధము జరిగెను. అయితే తమకు అపాయము తటస్థమైనదని బెన్యామీనీయులకు తెలియలేదు.

యెహోషువ 8:15; యెహోషువ 8:16; యెహోషువ 8:6; 2 సమూయేలు 17:9;

## వచనము 35

అప్పుడు యెహోవా ఇశ్రాయేలీయులచేత బెన్యామీనీయులను హతము చేయించెను. ఆ దినమున ఇశ్రాయేలీయులు బెన్యామీనీయులలో ఇరువది యయిదువేల నూరుమంది మనుష్యులను చంపిరి. వీరందరు కత్తి దూయువారు.

యెహోషువ 8:18-22; యెహోషువ 8:4; 2 సమూయేలు 17:9; 2 దినవృత్తాంతములు 13:14;

## వచనము 36

బెన్యామీనీయులు జరుగుదాని చూచి తమకు అపజయము కలిగినదని తెలిసికొనిరి. ఇశ్రాయేలీయులు తాము గిబియామీద పెట్టిన మాటుగాండ్రను నమ్మి బెన్యామీనీయులకు స్థలమిచ్చిరి.

న్యాయాధిపతులు 20:29; యెహోషువ 8:14; యోబు 21:13; సామెతలు 4:19; సామెతలు 29:6; ప్రసంగి 8:11; ప్రసంగి 8:12; ప్రసంగి 9:12; యెషయా 3:10; యెషయా 3:11; యెషయా 47:11; మత్తయి 24:44; లూకా 21:34; లూకా 21:34; 1 దెస్సలోనీకయులకు 5:3; మత్తయి 24:39;

## వచనము 37

మాటునున్నవారు త్వరపడి గిబియాలో చొరబడి కత్తివాతను ఆ పట్టణములోని వారినందరిని హతము చేసిరి.

న్యాయాధిపతులు 20:15; న్యాయాధిపతులు 20:44-46; యోబు 20:5; న్యాయాధిపతులు 8:10; న్యాయాధిపతులు 20:46; కీర్తనలు 68:27;

## వచనము 38

ఇశ్రాయేలీయులకును మాటుగాండ్రకును నిర్ణయమైన సంకేతమొకటి యుండెను; అదేదనగా వారు పట్టణములోనుండి పొగ గొప్ప మేఘమువలె లేచునట్లు చేయుటయే.

యెహోషువ 8:15-29; యెహోషువ 8:4; యెహోషువ 8:16;

## వచనము 39

ఇశ్రాయేలీయులు యుద్ధమునుండి వెనుకతీసి తిరిగినప్పుడు బెన్యామీనీయులు వీరు మొదటి యుద్ధములో అపజయమొందినట్లు మనచేత ఓడిపోవుదురుగదా అనుకొని, చంపనారంభించి, ఇశ్రాయేలీయులలో ఇంచుమించు ముప్పదిమంది మనుష్యులను హతము చేసిరి.

యెహోషువ 8:19; నిర్గమకాండము 19:13; యెహోషువ 6:5;

## వచనము 40

అయితే పట్టణమునుండి ఆకాశముతట్టు స్తంభరూపముగా పొగ పైకి లేవనారంభింపగా బెన్యామీనీయులు వెనుకతట్టు తిరిగిచూచిరి. అప్పుడు ఆ పట్టణమంతయు ధూమమయమై ఆకాశమున కెక్కుచుండెను.

ఆదికాండము 17:21; 2 రాజులు 4:16; యోవేలు 2:30;

## వచనము 41

ఇశ్రాయేలీయులు తిరిగినప్పుడు బెన్యామీనీయులు తమకు అపజయము కలిగినదని తెలిసికొని విభ్రాంతినొంది

న్యాయాధిపతులు 20:31;

## వచనము 42

యెడారి మార్గముతట్టు వెళ్లుదమని ఇశ్రాయేలీయుల యెదుట వెనుకకు తిరిగిరి గాని, యుద్ధమున తరుమబడగా పట్టణములలోనుండి వచ్చినవారు మధ్య మార్గమందే వారిని చంపిరి.

ఆదికాండము 19:28; పరమగీతము 3:6; యోవేలు 2:30; ప్రకటన 19:3; యెహోషువ 8:20; 2 రాజులు 3:24; 2 రాజులు 6:20;

## వచనము 43

ఇశ్రాయేలీయులు బెన్యామీనీయులను చుట్టుకొని తరిమి తూర్పుదిక్కున గిబియాకు ఎదురుగా వారు దిగిన స్థలమున వారిని త్రొక్కుచుండిరి.

నిర్గమకాండము 15:9; నిర్గమకాండము 15:10; యెషయా 13:8; యెషయా 13:9; యెషయా 33:14; లూకా 17:27; లూకా 17:28; లూకా 21:26; 1 దెస్సలోనీకయులకు 5:3; 2 పేతురు 2:12; ప్రకటన 6:15-17; ప్రకటన 18:8-10; 1 సమూయేలు 13:6;

## వచనము 44

అప్పుడు బెన్యామీనీయులలో పదునెనిమిది వేలమంది మనుష్యులు పడిపోయిరి. వీరందరు పరాక్రమవంతులు.

విలాపవాక్యములు 1:3; హోషేయ 9:9; హోషేయ 10:9; 2 సమూయేలు 10:9; 1 దినవృత్తాంతములు 19:10; 1 దెస్సలోనీకయులకు 5:3;

## వచనము 45

అప్పుడు మిగిలినవారు తిరిగి యెడారిలో నున్న రిమ్మోను బండకు పారిపోగా, వారు రాజమార్గములలో చెదిరియున్న అయిదువేలమంది మనుష్యులను చీలదీసి గిదోమువరకు వారిని వెంటాడి తరిమి వారిలో రెండువేలమందిని చంపిరి.

యెహోషువ 8:20-22; 2 సమూయేలు 10:9; 2 రాజులు 7:17; 1 దినవృత్తాంతములు 19:10;

## వచనము 46

ఆ దినమున బెన్యామీనీయులలో పడిపోయినవారందరు కత్తిదూయు ఇరువదియయిదు వేలమంది,
వీరందరు పరాక్రమవంతులు.

సంఖ్యాకాండము 1:37; న్యాయాధిపతులు 20:35;

## వచనము 47

ఆరువందలమంది తిరిగి యెడారి లోనున్న రిమ్మోను కొండకు పారిపోయి రిమ్మోను కొండమీద
నాలుగు నెలలు నివసించిరి.

యెహోషువ 15:32; 1 దినవృత్తాంతములు 6:77; జెకర్యా 14:10; 1 సమూయేలు 14:2;

## వచనము 48

మరియు ఇశ్రాయేలీయులు బెన్యామీనీయులమీదికి తిరిగివచ్చి పట్టణనివాసులనేమి పశువులనేమి
దొరికిన సమస్తమును కత్తివాత హతముచేసిరి. ఇదియుగాక వారు తాము పట్టుకొనిన
పట్టణములన్నిటిని అగ్నిచేత కాల్చివేసిరి.


న్యాయాధిపతులు 20:15; న్యాయాధిపతులు 20:35; న్యాయాధిపతులు 8:10; 1 సమూయేలు 9:21;

BIBLE Nestam
Disciples of JESUS

# న్యాయాధిపతులు

# అధ్యాయము 21

# తెలుగు రిఫరెన్స్ బైబిలు



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

## వచనము 1

ఇశ్రాయేలీయులు తమలో ఎవడును తన కుమార్తెను బెన్యామీనీయుని కియ్యకూడదని మిస్పాలో ప్రమాణము చేసికొనియుండిరి.

న్యాయాధిపతులు 21:13; కీర్తనలు 103:9; కీర్తనలు 103:10; యెషయా 1:9; యిర్మియా 14:7; విలాపవాక్యములు 3:32; హబక్కూకు 3:2; న్యాయాధిపతులు 20:15; న్యాయాధిపతులు 21:14; జెకర్యా 14:10;

## వచనము 2

ప్రజలు బేతేలుకు వచ్చి దేవుని సన్నిధిని సాయంకాలమువరకు కూర్చుండి

ద్వితీయోపదేశకాండము 13:15-17; 2 దినవృత్తాంతములు 25:13; 2 దినవృత్తాంతములు 28:6-9; సామెతలు 18:19; న్యాయాధిపతులు 21:23;

## వచనము 3

యెహోవా ఇశ్రాయేలీయుల దేవా, నేడు ఇశ్రాయేలీయులలో ఒక గోత్రము లేకపోయెను. ఇది ఇశ్రాయేలీయులకు సంభవింపనేల అని బహుగా ఏడ్చిరి.

న్యాయాధిపతులు 20:1; న్యాయాధిపతులు 20:8; న్యాయాధిపతులు 20:10; యిర్మియా 4:2; న్యాయాధిపతులు 21:5; న్యాయాధిపతులు 11:30; న్యాయాధిపతులు 11:31; 1 సమూయేలు 14:24; 1 సమూయేలు 14:28; 1 సమూయేలు 14:29; ప్రసంగి 5:2; మార్కు 6:23; అపోస్తలుల కార్యములు 23:12; రోమీయులకు 10:2; నిర్గమకాండము 34:12-16; ద్వితీయోపదేశకాండము 7:2; ద్వితీయోపదేశకాండము 7:3; న్యాయాధిపతులు 11:35; న్యాయాధిపతులు 21:7; న్యాయాధిపతులు 21:18; న్యాయాధిపతులు 21:22; యిర్మియా 40:6; మత్తయి 14:9;

## వచనము 4

మరునాడు జనులు వేకువనే లేచి అక్కడ బలిపీఠమును కట్టి దహనబలులను సమాధానబలులను అర్పించిరి.

న్యాయాధిపతులు 21:12; న్యాయాధిపతులు 20:18; న్యాయాధిపతులు 20:23; న్యాయాధిపతులు 20:26; యెహోషువ 18:1; న్యాయాధిపతులు 2:4; ఆదికాండము 27:38; 1 సమూయేలు 30:4; సంఖ్యాకాండము 11:18; యెహోషువ 7:6; 1 సమూయేలు 1:10; 1 సమూయేలు 11:4;

## వచనము 5

అప్పుడు ఇశ్రాయేలీయులు ఇశ్రాయేలీయుల గోత్రములన్నిటిలో మిస్పాలో యెహోవా పక్షమున రాకపోయినవారెవరని విచారించిరి. ఏలయనగా అట్టివారికి నిశ్చయముగా మరణశిక్ష విధింపవలెనని ఖండితముగా ప్రమాణము చేసియుండిరి.

ద్వితీయోపదేశకాండము 29:24; యెహోషువ 7:7-9; కీర్తనలు 74:1; కీర్తనలు 80:12; సామెతలు 19:3; యెషయా 63:17; యిర్మీయా 12:1; న్యాయాధిపతులు 17:6;

## వచనము 6

ఇశ్రాయేలీయులు తమ సహోదరులైన బెన్యామీనీయులనుగూర్చి పశ్చాత్తాపపడి నేడు ఒక గోత్రము ఇశ్రాయేలీయులలో నుండకుండ కొట్టివేయబడియున్నది;

కీర్తనలు 78:34; కీర్తనలు 78:35; హోషేయ 5:15; న్యాయాధిపతులు 6:26; నిర్గమకాండము 20:24; నిర్గమకాండము 20:25; 2 సమూయేలు 24:18; 2 సమూయేలు 24:25; 1 రాజులు 8:64; హెబ్రీయులకు 13:10; లేవీయకాండము 3:1; న్యాయాధిపతులు 6:24; 1 సమూయేలు 6:14; 1 సమూయేలు 14:35; 1 రాజులు 18:32;

## వచనము 7

మిగిలియున్నవారికి భార్యలు దొరుకునట్లు మనము మన కుమార్తెలను వారికి పెండ్లి చేయమని యెహోవా తోడని ప్రమాణము చేసితిమిగదా; వారి విషయములో ఏమి చేయగలము? అని చెప్పుకొనిరి.

న్యాయాధిపతులు 21:1; న్యాయాధిపతులు 21:18; న్యాయాధిపతులు 5:23; లేవీయకాండము 27:28; లేవీయకాండము 27:29; 1 సమూయేలు 11:7; యిర్మీయా 48:10; యెహోషువ 11:3; యెహోషువ 15:38; న్యాయాధిపతులు 20:1; న్యాయాధిపతులు 20:8; న్యాయాధిపతులు 21:10; 1 సమూయేలు 7:17; ఎజ్రా 10:8;

వచనము 8

మరియు వారు ఇశ్రాయేలీయుల గోత్రములలో యెహోవా పక్షమున మిస్పాకు రానిది ఏదని విచారింపగా

న్యాయాధిపతులు 21:15; న్యాయాధిపతులు 11:35; న్యాయాధిపతులు 20:23; 2 సమూయేలు 2:26; హోషేయ 11:8; లూకా 19:41; లూకా 19:42; కీర్తనలు 68:27;

వచనము 9

సమాజమునకు చేరిన యాబేష్గిలాదునుండి సేనలోనికి ఎవడును రాలేదని తేలెను. జనసంఖ్య చేసినప్పుడు యాబేష్గిలాదు నివాసులలో ఒకడును అక్కడ ఉండలేదు.

న్యాయాధిపతులు 21:1; న్యాయాధిపతులు 21:18; 1 సమూయేలు 14:28; 1 సమూయేలు 14:29; 1 సమూయేలు 14:45; లేవీయకాండము 5:4; న్యాయాధిపతులు 21:22; మత్తయి 14:9;

వచనము 10

కాబట్టి సమాజపువారు పరాక్రమవంతులైన పండ్రెండు వేలమంది మనుష్యులను పంపించి మీరు పోయి స్త్రీలనేమి పిల్లలనేమి యాబేష్గిలాదు నివాసులనందరిని కత్తివాతను హతము చేయుడి.

1 సమూయేలు 31:11; 1 సమూయేలు 11:1-3; 1 సమూయేలు 31:11-13; 2 సమూయేలు 2:5; 2 సమూయేలు 2:6; సంఖ్యాకాండము 21:24; యెహోషువ 11:3;

వచనము 11

మీరు చేయవలసినదేమనగా, ప్రతి పురుషుని పురుషసంయోగము నెరిగిన ప్రతి స్త్రీని నశింపజేయవలెనని చెప్పిరి.

న్యాయాధిపతులు 5:23;

వచనము 12

యాబేష్గిలాదు నివాసులలో పురుషసంయోగము నెరుగని నాలుగు వందలమంది కన్యలైన స్త్రీలు దొరుకగా కనాను దేశమందలి షిలోహులోనున్న సేనలోనికి వారిని తీసికొనివచ్చిరి.

న్యాయాధిపతులు 21:5; న్యాయాధిపతులు 21:5; న్యాయాధిపతులు 5:23; ద్వితీయోపదేశకాండము 13:15; యెహోషువ 7:24; 1 సమూయేలు 11:7; 1 సమూయేలు 15:3;

## వచనము 13

ఆ సర్వసమాజము రిమ్మోను కొండలోనున్న బెన్యామీనీయులతో మాటలాడుటకును వారిని సమాధానపరచుటకును వర్తమానము పంపగా

సంఖ్యాకాండము 31:17; సంఖ్యాకాండము 31:18; ద్వితీయోపదేశకాండము 2:34; లేవీయకాండము 27:28; సంఖ్యాకాండము 31:7; యిర్మియా 44:7;

## వచనము 14

ఆ వేళను బెన్యామీనీయులు తిరిగివచ్చిరి. అప్పుడు వారు తాము యాబేష్గిలాదు స్త్రీలలో బ్రదుకనిచ్చినవారిని వారికిచ్చి పెండ్లిచేసిరి. ఆ స్త్రీలు వారికి చాలకపోగా

న్యాయాధిపతులు 20:18; న్యాయాధిపతులు 20:23; యెహోషువ 18:1; కీర్తనలు 78:60; యిర్మియా 7:12; సంఖ్యాకాండము 31:17; న్యాయాధిపతులు 21:2; న్యాయాధిపతులు 21:14; యిర్మియా 7:5;

## వచనము 15

యెహోవా ఇశ్రాయేలీయుల గోత్రములలో లోపము కలుగజేసియుండుట జనులు చూచి బెన్యామీనీయులనుగూర్చి పశ్చాత్తాపపడిరి.

న్యాయాధిపతులు 20:47; యెహోషువ 15:32; ద్వితీయోపదేశకాండము 20:10; యెషయా 57:19; లూకా 10:5; ఎఫెసీయులకు 2:17; జెకర్యా 14:10;

## వచనము 16

సమాజప్రధానులు బెన్యామీను గోత్రములో స్త్రీలు నశించియుండుట చూచి మిగిలినవారికి భార్యలు దొరుకునట్లు మనమేమి చేయుదమని యోచించుకొని

న్యాయాధిపతులు 21:12; న్యాయాధిపతులు 20:47; 1 కొరింథీయులకు 7:2; న్యాయాధిపతులు 21:22;

## వచనము 17

ఇశ్రాయేలీయులలోనుండి ఒక గోత్రము తుడిచివేయబడకుండునట్లు బెన్యామీనీయులలో తప్పించుకొనిన వారికి స్వాస్థ్యముండవలెననిరి.

న్యాయాధిపతులు 21:6; న్యాయాధిపతులు 21:17; 1 దినవృత్తాంతములు 13:11; 1 దినవృత్తాంతములు 15:13; యెషయా 30:13; యెషయా 58:12;

## వచనము 18

ఇశ్రాయేలీయులలో ఎవడైనను తన కుమార్తెను బెన్యామీనీయునికి ఇచ్చినయెడల వాడు నిర్మూలము చేయబడునని ప్రమాణము చేసియున్నాము గనుక మనము మన కుమార్తెలను వారికి పెండ్లి చేయకూడదని చెప్పుకొనుచుండిరి.

ఈ వచనమునకు రిఫరెన్స్ లు లేవు

## వచనము 19

కాగా వారు బెన్యామీనీయులతో ఇట్లనిరి ఇదిగో బేతేలుకు ఉత్తరదిక్కున బేతేలునుండి షెకెమునకు పోవు రాజమార్గమునకు తూర్పుననున్న లెబోనాకు దక్షిణ దిక్కున యెహోవాకు పండుగ ఏటేట షిలోహులో జరుగునని చెప్పి బెన్యామీనీయులను చూచి

సంఖ్యాకాండము 26:55; సంఖ్యాకాండము 36:7; న్యాయాధిపతులు 21:15;

## వచనము 20

మీరు వెళ్లి ద్రాక్షతోటలలో మాటుననుండి షిలోహు స్త్రీలు నాట్యమాడువారితో కలిసి నాట్యమాడుటకు బయలుదేరగా

న్యాయాధిపతులు 21:1; న్యాయాధిపతులు 11:35; లేవీయకాండము 5:4; లేవీయకాండము 27:28; న్యాయాధిపతులు 21:5; న్యాయాధిపతులు 21:7; న్యాయాధిపతులు 21:22; మత్తయి 26:74;

## వచనము 21

ద్రాక్షతోటలలోనుండి బయలుదేరివచ్చి పెండ్లి చేసికొనుటకు ప్రతివాడును షిలోహు స్త్రీలలో ఒకదాని పట్టుకొని బెన్యామీనీయుల దేశమునకు పారిపోవుడి.

నిర్గమకాండము 23:14-16; లేవీయకాండము 23:2; లేవీయకాండము 23:4; లేవీయకాండము 23:6; లేవీయకాండము 23:10; లేవీయకాండము 23:34; సంఖ్యాకాండము 10:10; సంఖ్యాకాండము 28:16; సంఖ్యాకాండము 28:26; సంఖ్యాకాండము 29:12; ద్వితీయోపదేశకాండము 16:1; ద్వితీయోపదేశకాండము 16:10; ద్వితీయోపదేశకాండము 16:13; కీర్తనలు 81:3; యోహాను 5:1; యోహాను 7:2; యెహోషువ 18:1; యెహోషువ 19:51; 2 సమూయేలు 20:13;

## వచనము 22

తరువాత వారి తండ్రులైనను సహోదరులైనను వాదించుటకు మీయొద్దకు వచ్చినయెడల మేము ఆ యుద్ధమునుబట్టి వారిలో ప్రతివానికిని పెండ్లికి స్త్రీ దొరకలేదు గనుక ఈ స్త్రీలను దయచేసి మాకియ్యుడి, ఈ సమయమున వారికిచ్చినయెడల మీరు అపరాధులగుదురు గనుక మాకిచ్చినట్లుగా ఇయ్యుడని వారితో చెప్పెదమనిరి.

ఈ వచనమునకు రిఫరెన్స్ లు లేవు

## వచనము 23

కాగా బెన్యామీనీయులు అట్లు చేసి తమ లెక్కచొప్పున నాట్యమాడిన వారిలోనుండి స్త్రీలను పట్టుకొని వారిని తీసికొనిపోయి తమ స్వాస్థ్యమునకు వెళ్లి పట్టణములను కట్టి వాటిలో నివసించిరి.

న్యాయాధిపతులు 11:34; నిర్గమకాండము 15:20; 1 సమూయేలు 18:6; 2 సమూయేలు 6:14; 2 సమూయేలు 6:21; కీర్తనలు 149:3; కీర్తనలు 150:4; ప్రసంగి 3:4; యిర్మీయా 31:13; మత్తయి 10:17; లూకా 17:25; యెహోషువ 19:51; న్యాయాధిపతులు 18:31;

## వచనము 24

అటుపిమ్మట ఇశ్రాయేలీయులలో ప్రతివాడును అక్కడనుండి తమ గోత్ర స్థానములకును కుటుంబములకును పోయెను. అందరును అక్కడనుండి బయలుదేరి తమ స్వాస్థ్యములకు పోయిరి.

ఫిలేమోనుకు 1:9-12; న్యాయాధిపతులు 21:14; ఆదికాండము 1:27; ఆదికాండము 7:13; మార్కు 10:6-8; 1 కొరింధీయులకు 7:2; న్యాయాధిపతులు 21:1; న్యాయాధిపతులు 21:7; న్యాయాధిపతులు 21:18; సామెతలు 20:25;

## వచనము 25

ఆ దినములలో ఇశ్రాయేలీయులకు రాజు లేడు; ప్రతివాడును తన తన ఇష్టానుసారముగా ప్రవర్తించుచు వచ్చెను.

న్యాయాధిపతులు 20:48;